RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 361 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఏప్రిల్, 9, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# అమల్లోకి వక్ఫ్ చట్టం

## గెజిట్ విడుదల చేసిన కేంద్రం



**పార్లమెంటులో ఇటీవలే పాసైన వక్ఫ్ సవరణ బిల్లు**
**రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారిన బిల్లు**
**ఈరోజు నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్**

న్యూఢిల్లీ,ఏప్రిల్,8: వక్ఫ్ సవరణ చట్టం-2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టాన్ని నేటి నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.

## పవన్ కుమారుడికి ప్రమాదం... స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్ స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో స్కూల్ సిబ్బంది బాబును ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## చైనాకు ట్రంప్ మరో వార్నింగ్..

### 24 గంటల డెడ్ లైన్...

**అమెరికాపై 34 శాతం ప్రతీకార సుంకాలు విధించిన చైనా**
**వెంటనే వాపస్ తీసుకోవాలని హెచ్చరించిన ట్రంప్**
**లేదంటే అదనంగా 50 శాతం పన్నులు విధిస్తామని వార్నింగ్**



న్యూఢిల్లీ,ఏప్రిల్,8:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు మరోమారు వార్నింగ్ ఇచ్చారు. అమెరికాపై విధించిన 34 శాతం ప్రతీకార సుంకాలను వెంటనే రద్దు చేయాలని చెప్పారు. 24 గంటల్లో ప్రతీకార సుంకాలను రద్దు చేయకుంటే చైనాపై అదనంగా 50 శాతం టారిఫ్స్ విధిస్తామని హెచ్చరించారు. ఈ నిర్ణయం ఈ నెల 9నుంచి అమలు లోకి వస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ట్రూత్ సోషల్'లో ఓపోస్టు పెట్టారు. ప్రపంచ దేశాలన్నీ అమెరికాపై పెద్దమొత్తంలో పన్నులు విధిస్తున్నాయని ఆరోపిస్తూ ట్రంప్ ఇటీవల విదేశాలపై టారిఫ్ లు విధించారు. ఇందులో భాగంగానే చైనాపైనా 34 శాతం పన్నులు విధిస్తున్నట్లు ప్రకటించారు.

## 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లు సహా 604 కొత్త బ్రాండ్లకు దరఖాస్తులు

**– తెలంగాణ ఆబ్కారీ శాఖ**

**331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడి**
**604 బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడి**
**92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు తెలిపిన ఆబ్కారీ శాఖ**



**హైదరాబాద్,ఏప్రిల్,8,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్రంలో 331 స్వదేశీ, 273 విదేశీ మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ ఆబ్కారీ శాఖ తెలియజేసింది. రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడానికి మొత్తం604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించింది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాలకొత్త మద్యం బ్రాండ్లకు, అలాగే 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు అందాయని పేర్కొంది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని ఆశాఖ తెలిపింది. మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఫిబ్రవరి 23వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసినట్లు టీజీబీసీఎల్ తెలిపింది.

## బీజేపీ చెప్పిన అచ్చేదిన్ అంటే ఇదేనా..? ఎన్‌డీఏ ప్రభుత్వంపై కేటీఆర్ సెటైర్..!



**హైదరాబాద్,ఏప్రిల్,8,తెలంగాణ పత్రిక:** వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 50 పెంచుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్(ట్విట్టర్)వేదికగా విమర్శలు గుప్పించారు.అచ్చేదిన్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఒకేరోజులో హ్యాట్రిక్ కొట్టిందని చురకలంటించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాబీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రంఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 50 పెంపు,ఇంధనంపై అదనంగా రూ. 2ఎక్సైజ్ సుంకాన్ని విధించిందని విమర్శించారు. సెన్సెక్స్ పతనం తోఒకేరోజులో రూ. 19లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయాయని, ఇది వాగ్దానం చేసిన అచ్ఛే దిన్ కు సంకేతమా? లేక మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్ ప్రారంభమా? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.



## దేశీయ డిమాండ్‌తోనే ట్రంప్ సుంకం ప్రభావాన్ని ఎదుర్కొంటాం: ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 08:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల కారణంగా ప్రపంచ వాణిజ్యం ప్రతికూలంగా మారింది. ఈ నేపథ్యంలో సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండదని, దేశ ఆర్థికవ్యవస్థ స్థిరత్వం, దేశీయ డిమాండ్ ద్వారా వృద్ధి ఇంజిన్‌గానే కొనసాగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. యూకే పర్యటనలో ఉన్న ఆమె, మంగళవారం లండన్‌లోని హైకమిషన్ ఆఫ్ ఇండియాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా.. దేశీయ సామర్థ్యాలను, అంతర్జాతీయంగా ఉన్న పోటీని దృష్టిలో ఉంచుకుని ఈ పరిణామాలను భారత్ సద్వినియోగం చేసుకుంటుందన్నారు. భారత్ ఐదేళ్ల నుంచి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఉంది.

## పోలవరం ముంపు ప్రాంతాలపై

# జాయింట్ సర్వేకు ముందడుగు



**హైదరాబాద్,ఏప్రిల్,8,తెలంగాణ పత్రిక:** పోలవరం ముంపు ప్రాంతంపై జాయింట్ సర్వే కోసం ఎట్టకేలకు ఏపీ సర్కార్ అంగీకరించింది. దీంతో ముంపు ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల అధికారులు జాయింట్ సర్వే నిర్వహించనున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయింది. ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో ఈ సమావేశం కొనసాగింది. తెలంగాణ నుంచి ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు ఈ భేటీకి హాజరయ్యారు. పోలవరం పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు, ఇతర అంశాలపై చర్చించడంతోపాటు సర్వేపైనా కీలక నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తించే అంశం, పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం చూపే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా ప్రధానంగా చర్చించారు. పోలవరం పూర్తిస్థాయి నీటిమట్టం కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాన్ని గుర్తించడానికి, సరిహద్దులు నిర్ణయించడానికి జాయింట్ సర్వే నిర్వహించేందు కు ఇరు రాష్ట్రాల అధికారులు అంగీకరించారు. ఇదే విషయ వాన్ని జనవరి 2023లో జరిగిన 2వ సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సాంకేతిక సమావేశంలో, ఆగస్టు 2024లో నిర్వహించిన సమావేశంలోనూ చర్చకు వచ్చింది.

## ఉజ్బెకిస్థాన్ లో మేఘాలయ ఉన్నతాధికారి మృతి

*మంగళవారం ఉదయం ఫోన్ చేస్తే స్పందించలేదన్న మేఘాలయ అధికారులు*
*హొటల్ సిబ్బందికి సమాచారం అందించగా.. తలుపులు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించిన స్టాఫ్*
*గదిలో బెడ్ పై నిర్జీవంగా పడి ఉన్నారని వెల్లడించిన సిబ్బంది*

మేఘాలయ రాష్ట్రప్రిన్సిపల్ సెక్రెటరీ సయ్యద్ ఎండీ ఏ రాజి ఉజ్బెకిస్థాన్ లో మరణించారు. వ్యక్తిగత పర్యటనకు వెళ్లిన ఆయన ఈ నెల 4 నుంచి ఉజ్బెకిస్థాన్ రాజధాని బుకారా సిటీలో ఉంటున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం ఫోన్ చేయగా రాజి స్పందించలేదని మేఘాలయ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. దీంతో వెంటనే హొటల్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు వివరించారు. గది తలుపులు బద్దలు కొట్టి లోపలకు ప్రవేశించిన హొటల్ సిబ్బందికి బెడ్ పై రాజి నిర్జీవంగా పడి ఉండడం కనిపించిందని చెప్పారు. ఈ విషయం తెలియడంతో రాజి భార్య ఉజ్బెకిస్థాన్ కు బయలుదేరారు. కాగా, రాజి మరణంపై ఉజ్బెకిస్థాన్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని మేఘాలయ ప్రభుత్వం పేర్కొంది. రాజి మృతదేహాన్ని రాష్టానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు వివరించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజి ఆకస్మిక మరణంపై మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా విచారం వ్యక్తం చేశారు. విధి నిర్వహణ పట్ల ఆయనకున్న అంకితభావం వెలకట్టలేనిదని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. రాజి మరణంపై సీఎం సంగ్మా సంతాపం తెలిపారు.

# అమెరికాలో విదేశీ విద్యార్థులకు షాక్..

## వీసాలను రద్దుచేస్తున్న అధికారులు!




అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అక్రమ వలసదారులపై చర్యలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనల్లో మార్పులు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే హర్వర్డ్ , స్టాన్ ఫోర్డ్ సహా పలు ప్రధాన యూనివర్సిటీల్లోని విద్యార్థుల వీసాలను యూఎస్ ఇమ్మి గ్రేషన్ అధికారులు రద్దు చేస్తున్నారు. విదేశీ విద్యార్థుల పర్యవేక్షణను కఠినతరం చేయాలనే ట్రంప్ నిర్ణయంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు యూఎస్ అంతటా దాదాపు 150 మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు సమాచారం. వీసాను రద్దు చేసినట్లు స్టూడెంట్స్‌కు సందేశాలు వస్తున్నాయి. అయితే దీనికి గల స్పష్టమైన కారణాలు అధికారులు వెల్లడించడం లేదు. దీంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఆకస్మికంగా వీసా క్యాన్సిల్ చేస్తుండటంతో విదేశీ స్టూడెంట్స్ భవిష్యత్‌పై ఆందోళన నెలకొంది.కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం దాని అనుబంధ క్యాంపస్‌లలో డజన్ల కొద్దీ వీసాలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక ఆస్టిన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయం, మిన్నెసోటా స్టేట్ యూనివర్శిటీ–మంకాటోతో సహా అనేక ఇతర విశ్వవిద్యాలయాలు కూడా ప్రభావితమయ్యాయి. గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల వీసాలను సైతం రద్దు చేస్తున్నారు. అయితే వీసాలు రద్దు చేసిన పలువురు విద్యార్థులు పాలస్తీనా అనుకూల కారణాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనగా, మరికొందరు ట్రాఫిక్ ఉల్లంఘనల వంటి చట్టపరమైన రూల్స్ అతిక్రమించినట్లు పలు కథనాలు వెల్లడించాయి.

## ఆరేళ్ల బాలికపై సొంత మామ అఘాయిత్యం..

# ఆపై దారుణంగా హత్య

**ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో దారుణం**
**బాలికను హత్య చేసి పొరుగింటి వారి కారులో పడేసిన నిందితుడు**
**నేరాన్ని అంగీకరించిన సోమేశ్ యాదవ్**
**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న సీఎం విష్ణుదేవ్ సాయి**



దుర్గ్: ఆరేళ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడిన 24 ఏళ్ల మామ, ఆపై అత్యంత పాశవికంగా ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కారులో పడేశాడు. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో జరిగిందీ దారుణ ఘటన. నవరాత్రి పండుగలు జరుపుకొంటున్న వేళ ఈ నెల 5న బాలిక అదృశ్యమైంది. 'కన్యా భోజ్' కార్యక్రమం కోసం బాలిక తన అమ్మమ్మ ఇంటి వచ్చింది. ఆ తర్వాత ఆమె తిరిగి వెళ్లలేదు. దీంతో పాప కోసం కుటుంబ సభ్యులు తీవ్రంగా గాలించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాలిక అమ్మమ్మ, బంధువు ఆలయానికి వెళ్లగా, నిందితుడు సోమేశ్ యాదవ్, బాలిక మాత్రమే ఇంట్లో ఉన్నారు. దీనిని తనకు అవకాశంగా మార్చుకున్న సోమేశ్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆపై చిన్నారిని హత్య చేసి పొరుగింటి వారి కారులో మృతదేహాన్ని పడేశాడు. కారు ఎప్పుడూ అక్కడే పార్క్ చేస్తుండటం, ఒక డోర్‌కు లాక్ లేకపోవడం నిందితుడికి తెలుసని పోలీసులు తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు అనుమానితుల్లో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. మిగతా ఇద్దరు నిందితుల్లో ఒకరు కారు యజమాని అని పోలీసులు తెలిపారు. ప్రశ్నించిన తర్వాత అతడిని విడిచిపెట్టినట్టు పేర్కొన్నారు. కారులోంచి బాలిక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిన్నారి శరీరంపై గాయాలున్నాయని, ఆమెపై లైంగికదాడి జరిగినట్టు వైద్యులు నిర్ధారించారు.

బాలిక మామను అరెస్ట్ చేశామని, నేరాన్ని అంగీరించాడని పోలీసులు తెలిపారు. నిందితుడిపై లైంగికదాడి, హత్య, కిడ్నాప్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు.

ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత బాలిక బంధువులు, గ్రామస్థులు బాలిక మృతదేహంతో మోహన్ నగర పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని నిందితుడిపై చర్యలు తీసుకోవ డంలో అలసత్వం వహిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. క్రమంగా ఈ ఆందోళన హింసాత్మకంగా మారింది. పోలీస్ స్టేషన్‌పైకి రాళ్లు విసిరారు. పోలీసు వాహనానికి నిప్పు పెట్టారు. ఆందోళనకారులను చెదరగొట్టారు. ముఖ్యమంత్రి విష్ణు దేవ్‌సాయి ఈఘటనను 'అ మానుషం' గాఅభివర్ణించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మాత్ పల్లిలో ఇంకా

# ప్రారంభం కానీ సీసీ రోడ్డు పనులు

**- మండలంలో దాదాపుగా పూర్తి అయిన పనులు- రెండు వర్గాల కుమ్ములాటలతో అభివృద్ధి పనులు ఆగిపోనున్నాయా..!?- అధికార యంత్రాంగం జోక్యం చేసుకోక తప్పదా..!!?- కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందా.!?**

కుకునూరుపల్లి, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండలంలో ఇటీవలే ఈజీఎస్ కింద మంజూరు అయిన సీసీ రోడ్డు పనులు దాదాపుగా కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లి, లకుడారం, హనుమాన్ నగర్ గ్రామాలలో పూర్తయ్యాయి. మాత్ పల్లి గ్రామంలో మంజూరు అయిన ఐదు లక్షల సీసీ రోడ్డు పనులు ఇంకా ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. మాత్ పల్లి లో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించిన గ్రామంలో ఇరు వర్గాల వర్గాల కుమ్ములాటల వల్ల ఇంకా పనులు ప్రారంభం అవ్వడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. సాధారణంగా ఈజీఎస్ పనులు చేయాలంటే గ్రామ పంచాయతీ తీర్మానం చేయాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ తీర్మానం జరగలేదని, సీసీ రోడ్డు నిర్మాణ వ్యవహారం ప్రస్తుతం గ్రామ ప్రత్యేకాధికారి, కుకునూరుపల్లి మండల తహసీల్దార్ వద్దకు చేరిందనే గుసగుస వినిపిస్తుంది. ఈజీఎస్ కింద మంజూరైన సీసీ, డ్రైన్ పనులు ఏ పార్టీ అధికారంలో స్థానిక అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం రాష్ట్రంలో ఆనవాయితీగా వస్తుంది. అదే ఆనవాయితిని కొనసాగిస్తూ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనులు చేసేందుకు ముందుకు వచ్చారని సమాచారం. అంతా బాగానే ఉన్న గ్రామ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి మేమంటే మేము పనులు చేస్తామని హడావిడి చేయడం, ఒక వర్గం సీసీ రోడ్డుకు సంబంధించిన మెటీరియల్ కూడా అక్కడ నిల్వ చేశారు. ఒక వర్గం వారు అక్కడ నిల్వ ఉంచిన సిమెంట్ బస్తాలను చింపి వేశారని, ఇంకో వర్గం




వారు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఐదు లక్షల సీసీ రోడ్డు పనుల కోసం ఇంత రాద్ధాంతం జరగడం, గ్రామంలో గల ఆలయం వద్ద నిర్మాణం చేయాల్సిన సీసీ రోడ్డు పనుల గురించి ఇంత రాజకీయం అవసరమా!? అనే ప్రశ్న గ్రామస్థుల నుండి బలంగా వినిపిస్తుంది. పార్టీ కోసం కష్టపడి, నాటి అధికార పార్టీ కి వ్యతిరేకంగా కొట్లాడితే, నేడు అధికారం వచ్చాక తమకు గుర్తింపు దక్కడం లేదని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదనకు లోనవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. చూడాలి మరి అధికార కాంగ్రెస్ ఎలా కార్యకర్తలను బుజ్జగిస్తుందో, అధికారులు సీసీ రోడ్డు నిర్మాణంలో ఎలాంటి చర్యలు తీస్కుంటారో.

# తరిగిపోతున్న ప్రకృతి సంపద

**- మట్టిని రైల్వే కాంట్రాక్టర్ అమ్ముకుంటున్నారా!?- రైతులకు ఇవ్వాల్సిన మట్టి వెంచర్లకు అమ్మకం!?- అధికారులకు తెలియకుండానే ఇదంతా జరిగిపోతుందా..!?- సంబంధిత శాఖల అధికారులు స్పందించాలంటున్నా గ్రామస్థులు.- ఓవర్ లోడ్ తో పాడైతున్న గ్రామీణ ప్రాంత రోడ్లు- అనుమతులుంటే టిప్పర్లకు స్టిక్కర్ లు ఎందుకు లేనట్టో!?**

కుకునూరుపల్లి, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామ పరిధిలో ఉన్న రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మట్టినీ అక్రమంగా కాంట్రాక్టర్ అమ్ముకుంటున్నట్లు సమాచారం. రైతుల పొలాలకు మాత్రమే ఆ మట్టిని సరఫరా చెయ్యాలని ప్రభుత్వ అనుమతులు ఉన్న, కాంట్రాక్టర్ ప్రయివేట్ వెంచర్ల యజమానులకు అమ్ముకుంటున్నట్లు గ్రామస్థులు ఆరోపణలు చేస్తున్నారు. వెంచర్లకు మట్టిని సరఫరా చెయ్యడం ద్వారా ఒక్కో టిప్పర్ కు 2000నుండి 2500ల వరకు లాభాలు గడిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అనుమతులుంటే మట్టిని సరఫరా చేసే టిప్పర్లకు అనుమతిని సూచించే స్టిక్కర్ లు లేకపోవడం గమనార్హం. ఒక్కో టిప్పర్ మట్టిని నింపాక 45టన్నుల బరువు రావడంతో రాజీవ్ రహదారి నుండి లకుడారం గ్రామంలోకి వెళ్లే రోడ్డు ఓవర్ లోడింగ్ తో పాడైపోతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు తమ అవసరాల కోసం ఒక ట్రాక్టర్ మట్టిని తరలిస్తే కేసులు పెట్టె సంబంధిత శాఖల అధికారులు ఈ విషయంలో మాత్రం చూసి, చూడనట్లుగా



వ్యవహారిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై కుకునూరుపల్లి తహసీల్దార్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.చూడాలి మట్టిని తరలిస్తున్న విషయంలో రెవిన్యూ, టాస్పోర్ట్స్, మైనింగ్, పోలీసు పలు శాఖల అధికారులు ఏ విధంగా స్పందిస్తారో.

## 30 లక్షల రూపాయలు నిధులతో

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నార్సింగి ఏప్రిల్ 08 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివునూరు గ్రామంలో మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 20 లక్షల రూపాయలు,సిడిఎఫ్ కింద 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు ప్రారంభించి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామానికి అభివృద్ధికి 30 లక్షల రూపాయలు మంజూరు చేశారని, గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందిని అన్నారు. గెలిచిన అనతి కాలంలోనే గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కి గ్రామ నాయకులు,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎస్ఓ అధ్యక్షుడు రుక్కుద్దీన్, ఉపాధ్యక్షుడు రాందాస్,మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్,పరశురాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్ నాగరాజు,రమేష్ ,పార్టీ నాయకులు జి స్వామి ,బి.ఎల్లం,డి రాములు,బిక్షపతి, శంకర్,బాలు నాయక్, వెంకటేశం,గిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ నందికంది పాఠశాలలో ఫ్యాక్టసెట్ సాఫ్ట్వేర్ మరియు రూం టూ రీడ్ ఇండియా ప్రతినిధుల సందర్శన




సదాశివపేట, ఏప్రిల్ 8, ( తెలంగాణ పత్రిక ) ఎంపీపీఎస్ నందికంది పాఠశాలలో రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గ్రంథాలయాల పరిశీలనకు దాతలు ఫ్యాక్టసెట్ సాఫ్ట్వేర్ సంస్థ వారు పాఠశాల గ్రంథాలయాన్ని సందర్శించారు, విద్యార్థులు గ్రంథాలయాన్ని ఎలా సద్వినియోగ పర్చుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సంస్థ ప్రతినిధులు శ్రీమతి మికేల అలెగ్జాండ్రా, విద్యార్థులతో కలిసి పుస్తక పఠనం చిత్రలేఖనం చేయించారు. విద్యార్థులు గీసినటువంటి చిత్ర లేఖన చిత్రాలు వారికి అందచేశారు.పాఠశాల కాంప్లెక్స్హెచ్ఎం వినయ్ కుమార్ ,పాఠశాల ప్రధానోపాధ్యా యులు బసవయ్య గారు, రూమ్ టూ రీడ్ ఇండియా కంట్రీ ప్రతినిధులు మోహిత్ మిశ్రా, రూం టూ రీడ్ రాష్ట్ర ప్రతినిధులు శ్రీ నరసింహ చారి, యశస్విని, ప్రభు, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ

# గ్రామస్థాయిలోనే బీజేపీ పతనం కాయం

చిన్నకోడూరు, ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక):గడచిన పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైన టువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాదయాత్రకు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు సాఖి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణల ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల పరిధిలో గత ఐదు రోజులుగా ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంగళవారం గాడిచర్లపల్లి, చౌడారం, మేడిపల్లి గ్రామాలు కలియతిరిగి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ సాగిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడారం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంద శ్రీకాంత్,



కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, మందల తిరుపతిరెడ్డి, అనిల్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, కాల్వ జగన్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, మీసం రాకేష్, ఉడుత నాగరాజు, తాళ్లపల్లి రాజు, భాస్కర్, నక్క రాజు, కోలన్ గణేష్, ఎల్లారెడ్డి, హరిబాబు సలీం తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ ఆరో బెటాలియన్ కు రూ. 20 లక్షలు మంజూరు

## ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తగా ఏర్పడిన తమ బెటాలియన్ కు ప్రత్యేక నిధులు లేకపోవడం చేత అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ వికలాంగుల కాలనీలో అన్నదానం ప్రారంభించినరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక ) పాల్వంచ:- శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని,వికలాంగుల కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు,కాంగ్రెస్, సిపిఐ నాయకులు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ శ్రీరామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్



లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, సిపిఐ,నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులుహాపాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ సుజాత నగరం

# మండల అధ్యక్షుడిగా వీరన్న ఎన్నిక

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలోని. మాల పల్లి గ్రామానికి చెందిన. గూగుల్లోతి వీరన్న. ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్. కురుమేల శంకర్ ఆధ్వర్యంలో. బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బహుజనులు రాజాధికారం రావాలంటే. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు బిఎస్పి పార్టీలో చేరి. పార్టీని బలోపేతం చేయాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుగులోత్ వీరన్న మాట్లాడుతూ. నాపై నమ్మకంతో. పార్టీలో ఆహ్వానించి. నన్ను మండల అధ్యక్షుడిగా చేసినందుకు. జాతీయ నాయకురాలు. మాయావతి కి. రాష్ట్ర అధ్యక్షులు. మంద జగన్నాథం.కి బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు. తడికల శివకుమార్. ధన్యవాదాలు తెలియజేశారు. బిఎస్పి పార్టీ ముందుకు తీసుకుపోవటానికి. నా వంతు కృషి చేస్తానని. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో. ఎస్టీలను ఒక తాటిపై తీసుకురాటానికి. నా వంతుగా. పార్టీ కార్యక్రమాల్లో ముందు ఉంటానని. పార్టీ ఏ పిలుపునిచ్చిన. పార్టీకి అనుగుణంగా పని చేస్తానని.



కొత్తగూడెం నియోజకవర్గంలో. పార్టీని ముందు ఉండి నడిపియటానికి. సాయి శక్తుల పని చేస్తానని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. నియోజకవర్గ అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ. వైస్ ప్రెసిడెంట్. జక్కుల పాల్గొన్న. చుంచుపల్లి మండల అధ్యక్షులు. నర్సింగోజు. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో పడి బలి అయిన గోమాత. (ఆవు )

**- చోద్యం,చూస్తున్న ఫారెస్ట్ అధికారులు.-ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల పై ధ్వజమెత్తిన గ్రామ ప్రజలు**

పినపాక, ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని. సత్యనారాయణపురం గ్రామపంచాయతీ శివలింగాపురం పల్లె ప్రకృతి వనం ఎదురుగా ఉన్న, బీట్ లో వేటగాడు ఉచ్చులో బలైనా గోమాత ఇంతే కాదు చెట్లు కూడా బలైతున్నాయి,అయినా గాని అధికారులు మాత్రం సంబంధిత బీట్ ఆఫీసర్లపై చర్య తీసుకోకపోవడంపై పలు, అనుమానాలు అసలు బీట్ ఆఫీసర్లు ఏం చేస్తున్నారు,వాళ్ళ పనిచేస్తున్న ఏరియాలో పర్యటిస్తున్నారా లేద, నిద్రమత్తులో ఉన్నారా గత శనివారం తప్పిపోయిన గోమాత మంగళవారం ఉదయం 11 గంటలకు సమయంలో వికిత జీవిగా కనిపించింది,ఉచ్చులతో బిగుసుకొని హరిగోశపడుతూ చనిపోయిన సంఘటన వెలబడుతుంది,దాన్ని చూసి కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరును చూసి పలువురు కన్నీరు పెట్టుకుంటున్నారు,ఇలా జంతువులేనా లేక మనుషులు చనిపోయిన అధికారులు పట్టించుకోరా, గత కొన్ని రోజుల క్రితం చెట్లు మాయమైన విషయం అందరికీ తెలిసిన విషయమే అయినా గాని ఆ అధికారిపై ఎటువంటి చర్యలు తీసుకుపోవడమే ఈ సంఘటనకు దారితీసిందా,అంటే అవునని చెప్పవచ్చు లేక పై అధికారులు ఏమన్నా ముడుపుల మత్తులో ఉన్నారా , మండల ప్రజలు ఇంత జరుగుతున్న ఈ బీట్ ఆఫీసర్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై ఇంకా పెద్ద ఎత్తున అనుమానాలు మొదలయ్యాయి,అమ్మ అంటే గోమాత గోమాత అంటే అమ్మ అన్న విషయం మరిచారు,ఫారెస్ట్ అధికారులు ఆ తల్లి రోధిస్తున్న కూడా కొంత కనికరం లేకుండా చూస్తున్నారంటే అర్థమవుతుంది, ఇలా ఈ అధికారులు ఎంత ధన దా సుహానికి మక్కువ చూపుతున్నారని పై అధికారులు ఆ తల్లి రోదన, చూసి ఆ కుటుంబానికి తగు న్యాయం చేస్తారని సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు కోరుకుంటున్నారు



# సంపాదకీయం

## అమెరికా విముక్తి పేరుతో ప్రపంచంపై దాడి!

అదిరింపులు, బెదిరింపులతో దారికి తెచ్చు కోవాలని చూశాడు. వాటితో ఒరిగేదేమీ లేదు. మాకెంత నష్టమో మీకూ అంతే నష్టం తప్పదంటే పోరుకు సిద్ధమే అంటూ ఒక్క దేశమూ లొంగలేదు. చివరికి తొడగొట్టి బస్తీమే సవాల్ అంటూ 50 దేశాల మీద డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి దిగాడు. పన్ను అస్త్రాన్ని ప్రయోగించాడు. అమెరికాలో ఆర్థిక అత్యవసర పరిస్థితి చట్టానికి దుమ్ము దులిపి వినియోగంలోకి తెచ్చాడు. యాభై దేశాల మీద వివరాలు ప్రకటించినప్పటికీ కనీసం 100 దేశాలు ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. దాంతో దేశాలూ, నేతలూ%ౌ%కాస్త వెనుకా ముందూ చూసుకొని తమ శస్త్రాలను సంధిస్తారు. విముక్తి దినంగా ప్రకటించిన ఏప్రిల్ రెండవ తేదీ సుంకాలతో 30 లక్షల కోట్ల డాలర్లు లేదా నలుగురున్న కుటుంబం మీద మూడు లక్షల డాలర్ల మేర భారం పడుతుందని అమెరికా మాజీ విత్త మంత్రి, ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన లారెన్స్ హెచ్ సమర్స్ హెచ్చరించాడు. ఇది రాసిన సమయానికి ఒక్క నరేంద్ర మోడీ తప్ప అనేక దేశాల నేతలు ఇప్పటికే స్పందించారు. ఔషధాలు, మరికొన్నింటి మీద పన్నులను మినహాయించినట్లు, అందువలన మన మీద పెద్దగా ప్రభావం ఉండదనే విశ్లేషణలు వెలువడినప్పటికీ స్టాక్‌మార్కెట్ వడిదుడుకులకు లోనైంది. కొన్ని పన్నులు గురువారం నుంచి అమల్లోకి రాగా మిగిలినవి క్రమంగా వస్తాయి. వస్తుసేవల ఎగుమతుల్లో తలసరి 2,638 (2023 జనాభా) డాలర్లు ఉన్న చైనా మీద 34 శాతం, 538 డాలర్లున్న మన మీద ట్రంప్ 26 శాతం పన్ను విధించాడు. మొత్తం మీద కనీసంగా పది శాతం, దేశాల వారీ అమెరికా దిగుమతులు మీద ఎంత పన్ను విధిస్తే దానిలో సగం అమెరికా విధించింది. చైనా 67, భారత్ 52 శాతాలుగా ఉన్నందున వాటి మీద సగం విధించాడు. గరిష్టంగా కంపూచియా మీద 49 శాతం, వియత్నాంపై 46 శాతం మోపాడు. యాభై దేశాలకూ ఇదే ప్రమాణాన్ని పాటించాడు తప్ప నరేంద్ర మోడీతో ఉన్న స్నేహం కారణంగా మనకు ప్రత్యేక రాయితీ ఇచ్చిందేమీ లేదు. గ్రామాల్లో రెండు సామాజిక తరగతులు రైతుల ఇళ్లలో భోజనం చేయరుగానీ వారి నుంచి పాలు, పెరుగు, మజ్జిగల స్వీకరణకు మినహాయింపులు ఇస్తున్నట్లుగానే అమెరికాకు అవసరమైన వాటికి సుంకాల నుంచి మినహాయించారు లేదా నామమాత్రంగా విధించారు. అలా మన దేశం నుంచి ఔషధాలు, ఐటి, సెమీ కండక్టర్లు, రాగి, కలప, కొన్ని ఖనిజాలు వీటిలో ఉన్నాయి. దీని అర్థం మనకు శాశ్వత మేలు కాదు. తక్షణ ఉపశమనం మాత్రమే. తమ వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వాణిజ్య అసమతూకాన్ని సరి చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దానికోసం వాణిజ్య ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతూ ఒత్తిడి తెస్తోంది. దాన్లో మోడీ సర్కార్ లొంగిపోయి దిగుమతులకు తలుపులు బార్లా తెరిస్తే సరే లేకుంటే ఇప్పుడు మినహాయించిన వాటినీ ట్రంప్ వదలడని గ్రహించాలి. తన తొత్తు ఇజ్రాయిల్ మీదా 17 శాతం విధించిన అంశాన్ని మరచిపోరాదు. ప్రధాని మోడీ మంచివాడు, తనకు గొప్ప స్నేహితుడని అయితే భారత్ చెడ్డది, తమ పట్ల సరిగా వ్యవహరించటం లేదని డోనాల్డ్ ట్రంప్ అన్నాడు. ఇది బిస్కెట్ వేయటం తప్ప మరొకటి కాదు, అందుకే మోడీ మౌనంగా ఉన్నారా! ఏమో ఎవరికి తెలుసు? పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా ఇంతవరకు పన్ను ప్రతిపాదనలు మనకు మేలు చేసేవా హానికరమా అన్నది ఏదో ఒకటి చెప్పకుండా 140 కోట్ల జనాభాకు తాను జవాబుదారీ, తనవి సురక్షిత హస్తాలని ఎలా చెప్పుకోగలరు? కెనడా, ఇటలీ, బ్రెజిల్, జపాన్, దక్షిణ కొరియా, థారులాండ్, ఐరోపా సమాఖ్య, తదితర దేశాలు వెంటనే స్పందించాయి. ప్రస్తుతం ప్రపంచ దిగుమతుల్లో అమెరికా వాటా 16 శాతం కాగా వాటిన్నింటి మీద పన్నులు పెరుగుతాయి, ఎంత అయితే అంత దాదాపుగా అమెరికా వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఎప్పటి నుంచో అమెరికా వైపు నుంచి ఇలాంటి బెదిరింపులు వెలువడుతున్న కారణంగా అనేక దేశాలు తమ ఎగుమతులకు వేరే మార్కెట్లను చూసుకుంటున్నాయి. చైనా వద్ద భారీ మొత్తంలో వాణిజ్య మిగులు పేరుకు పోతున్న కారణంగా దాని వద్ద డాలరు నిల్వలు కూడా ఏ దేశం వద్దా లేనన్ని ఉన్నాయి. అందువలన అది ట్రంప్ దాడిని తట్టుకోగలదు, మన వంటి దేశాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ట్రంప్ ప్రయాణం నల్లేరు మీద నడక కాదు. కెనడాపై పన్నులు విధించడాన్ని వ్యతిరేకిస్తూ సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో నలుగురు అధికారపక్ష సెనెటర్లతో సహా మెజారిటీ 51 మంది ఒక తీర్మానాన్ని ఆమోదించారు. మిత్రులు, శత్రువులు అని లేకుండా అందరి మీద యుద్ధం ప్రకటించిన అమెరికా ఈ విషయంలో ఒంటరైంది. అన్ని దేశాలూ కలసి దాని మెడలు వంచుతాయా లేదా రాజకీయాలకు తెర లేపుతాయా అన్నదే ప్రపంచం ముందున్న సమస్య.అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇటీవల గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లి 56 వేల మంది జనాభా కలిగి వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ఆర్కిటిక్ దీవిని ఎలాగైనా తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ట్రంప్ పన్నాగాన్ని గురించి గట్టిగా మరోసారి నొక్కిచెప్పడం అమెరికా కండకావరాన్ని తెలియచేస్తోంది. అందుకే ఆయన పర్యటనకు గ్రీన్‌లాండ్ స్థానిక నేతలు, డెన్మార్క్ ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రీన్‌లాండ్‌పై డెన్మార్క్ ప్రభుత్వానికే సార్వభౌమాధికారం వుంది. గత కొద్ది వారాలుగా ఉద్రిక్తంగా వున్న అమెరికా–గ్రీన్‌లాండ్ సంబంధాలు దీంతో మరింతగా దిగజారాయి. పిటూఫిక్ స్పేస్ బేస్ (గతంలో తులే ఎయిర్ బేస్)ను వాన్స్ తనిఖీ చేస్తుండగా, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఎంతకైనా తెగిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ దీవిని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. 1867లో, రష్యా నుండి అలాస్కాను కొనుగోలు చేసిన తర్వాత అమెరికా, గ్రీన్‌లాండ్‌ను కొనేందుకు డెన్మార్క్‌తో చర్చలు జరిపింది. కానీ అవి ఫలించలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో, నాజీ జర్మనీ డెన్మార్క్‌ను ఆక్రమించిన తర్వాత, గ్రీన్‌లాండ్‌లో మిలిటరీ, రేడియో స్టేషన్లను అమెరికా నెలకొల్పింది. 1946లో, గ్రీన్‌లాండ్ కోసం వంద మిలియన్ల డాలర్లు ఇస్తామంటూ అమెరికా ముందుకొచ్చింది. కానీ దాన్ని డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవలే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇదే రకమైన ఆఫర్ చేశారు. దాన్ని కూడా డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌లు మళ్లీ తిరస్కరించాయి. అట్లాంటిక్ సముద్రానికి రెండు వైపులా దేశాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు రెండో పదవీకాలంలో ట్రంప్ తన ఆలోచనను మళ్లీ దూకుడుగా ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే 19వ శతాబ్దంలో లేదా 20వ శతాబ్దం మధ్యలో వున్న గ్రీన్‌లాండ్‌కు ఈనాటి గ్రీన్‌లాండ్‌కు చాలా తేడా వుంది. ఒకప్పుడు డానిష్ కాలనీగా వుండే గ్రీన్‌లాండ్ 1953లో డెన్మార్క్ రాజ్యంలోకి లాంఛనంగా చేరింది. 1979 రెఫరెండం తర్వాత, గ్రీన్‌లాండ్‌కు స్వయంప్రతిపత్తి వచ్చింది. కానీ విదేశాంగ వ్యవహారాలు, రక్షణ విభాగాలు మాత్రం డెన్మార్క్ ప్రభుత్వ అధీనంలో వుంటాయి. అప్పటి నుండి, గ్రీన్‌లాండ్‌లో జాతీయవాద భావజాలం బాగా పెరిగింది. 80 శాతం మందికి పైగా గ్రీన్‌లాండ్ జాతీయులు పూర్తి స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటున్నారు.

## అట్టహాసంగా శ్రీరామచంద్రుడి పట్టాభిషేక వేడుకలు పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### మంత్రి తుమ్మల , ఎంపీ , ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 8( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలో శ్రీరామంద్రుడి పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు మిథులా స్టేడియానికి తరలివచ్చారు. భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. నిన్న (ఆదివారం) భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు, రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టాబి. షేకంలో భాగంగా అర్చకులు రాములవారికి పాదుకలను సమర్పించారు. రాజ దండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటాన్ని ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారామాచంద్ర భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు , ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు , కోరం కనకయ్య , జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ , టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు , ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి

### 90% దళిత ప్రజల ఆత్మగౌరవ స్మారక ప్రతీక గా నిర్మాణం చేసుకుంటాము స్థలం కేటాయించాలని డిమాండ్






కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. బలరాం.ని కలిసి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

ఈ దేశంలోనే శూద్రులు, అతిసూద్రులు, స్త్రీలను అనేక అసమానతలు నుండి రక్షించి విద్యా జ్ఞానాన్ని జాతీయం చేసిన భారతదేశ ప్రధమ సామాజిక, సాంస్కృతిక తత్వవేత్త, సిద్ధాంతకర్త, పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే. అంతటి మహానుభావుడికి కొత్తగూడెంలో కనీస విగ్రహం లేకపోవడం ఆశ్చర్యం అని, ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు ఐక్యంగా కమిటీ వేసుకుని సింగరేణి పరిధిలో విగ్రహానికి కనీస స్థలం కేటాయించాలని నివేదికను సింగరేణి యాజమాన్యానికి అందజేశారు. కొత్తగూడెం సింగరేణి పరిధిలోగల అనేక స్థలాలలో వివిధ పార్టీ జెండా దిమ్మలు, పాలకవర్గ కార్మిక సంఘాల జెండా దిమ్మెలు, విగ్రహాలు ఉన్నప్పటికీ, బాధిత వర్గాల జెండా దిమ్మెలు, విగ్రహ నమూనాలు ఒక్కటి కూడా లేకపోవడం ఆలోచింపదగిన విషయం. గత వారం లో డైరెక్టర్ పా కి కూడా ఈ విషయమై నివేదిక ఇవ్వడం జరిగింది. సింగరేణిలో 98% బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు విద్యావంతులు అయి, ఉద్యోగులుగా పనిచేస్తూ తమ రక్త మాంసాలు కరిగించి సింగరేణి బ్రతికిస్తూ, రాష్ట్రానికి వెలుగులు, లాభాలు తెచ్చిపెడుతున్నప్పటికీ వారి ఆత్మగౌరవ ప్రతీక, దళితుల తరఫున పోరాడిన మహనీయుల విగ్రహాలు సింగరేణి పరిసర ప్రాంతాలలో కనిపించకపోవడం పాలకవర్గాల నియంతృత్వ శ్రమ దోపిడీకి నిదర్శనం. కాబట్టి బీసీ ఎస్సీ ఎస్టీ సమాజానికి తమ పూర్వీకుల పోరాట స్ఫూర్తి, ఆ వారసత్వ జ్ఞాన సంపదను స్మారక చిహ్నాలు అన్నిచోట్ల అవసరము. కాబట్టి తక్షణమే స్పందిస్తూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ప్రక్కన పూలే మహాత్ముని విగ్రహానికి కొద్ది స్థలం (కనీస రెండు గజాల స్థలం) కేటాయించాలని విజ్ఞప్తి చేస్తుమన్నారు. కార్యదర్శి సామ్రాట్ సంజీవన్, కురిమల శంకర్ అధ్యక్షతన, కొప్పుల రమేష్, కొండ జంపయ్య, రత్నకుమారి, మేదిని లక్ష్మి, మహేందర్ తదితర కమిటీ సభ్యులు విజ్ఞప్తి పత్రం అందజేసినారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం

మంగపేట,ఏప్రిల్ 08తెలంగాణ పత్రిక)విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు చిన్నారుల పరిస్థితి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.అమ్మ సంవత్సరం కిందే దూరం అయింది. ఇప్పుడు నాన్న చనిపోవడంతో అభం శుభం తెలియని ఆ ఇద్దరు చిన్నారులు అనాధలుగా మారారు.ఇది జగిత్యాల జిల్లా లోని ఎండపల్లి మండలం మారేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే బిటుకు వర్షిని, బిటుకు అశ్విత్ అనే ఇద్దరు పిల్లల పరిస్థితి.ఆపన్న హస్తం కోసం వాళ్లు ఎదురుచూస్తున్నారు. దయచేసి మీకు తోచిన సహాయం చేయండి అని వేడుకొంటూ ఆ అనాధ పిల్లలు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ మిత్రులు మరియు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 3500 రూపాయల ఆర్థిక సహాయం ఫోన్ పే ద్వారా వారు చదివే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం రమేష్ అకౌంట్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మహమ్మద్



కరీం, పాశికంటి శైలజ శ్రీనివాస్, నాగరాజు వెనిశెట్టి, మాధవి, చిర్రా శివకుమార్,సాయి తేజస్విని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్,పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభలు.విజయవంతం చేయండి

### బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్ ఆధ్వర్యంలో పాంప్లెట్ ఆవిష్కరణ

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 8 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో. ఈరోజు బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమల శంకర్ ఆధ్వర్యంలో. జర్నలిస్టుల హక్కుల సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని. ఈరోజు కరపత్రం రిలీజ్ చేయడమైనది. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలపై. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరు చేయాలని. లేనిపక్షంలో. రాష్ట్ర మహాసభల్లో. తీర్మానించి. ఉద్యమాలకు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని. ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేల్ల శంకర్. బీసీ సంఘం నాయకులు. జక్కులు పాల్గొన. మీడియా అకాడమీ జిల్లా అధ్యక్షులు. దాసరి



సాంబశివరావు. బీసీ సంఘం నాయకులు. ఆముదాల బాలకృష్ణ. బీసీ సంఘం నాయకులు. జక్కుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కొండపాక, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక): జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్, కొండపాక మాజీ ఎంపీపీ మంచాల కనకరాములు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, బైరు రామ క్రిష్ణ రెడ్డి, బూర్గుల సురేందర్, అంబటి రాజు గారు, పంబాల సురేందర్, మండల కార్యకర్తలు తనల్ల మల్లేశం, ఎర్ర నర్సింలు, అరె భాస్కర్, మారమైన పరశురాములు యాదవ్, సిద్ధులు, మారమైన బాలనర్సు, చుక్క యాదయ్య యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రభాస్, మాజీ ఎంపీటీసీలు ఆరుట్ల కనకయ్య, కోరమైన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సిపిఐ నాయకులు



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగు కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదల నడ్డి విరిగేలా చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కొండ కింది పోచయ్య, కానుగుల రమణాకర్, బొడ్ల సాయికుమార్, బిక్షపతి, ఎల్లం, కనకయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### - ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం..



మెదక్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 8– తెలంగాణ పత్రిక : హత్నూర మండల పరిధిలోని బోర్పట్ల గ్రామంలోని ఏపీటోరియా యూనిట్ (1)అరబిందో)పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈరోజు ఎంపీ రఘునందన్ రావుతో వారి నివాసంలో కలిసి స్థానిక సంస్థలలో స్థానికంగా ఉన్నటువంటి యువతకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీని కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగ ప్రభువు గౌడ్ జిల్లా కార్యదర్శి కమలాకర్ నాగరాజు గౌడ్ శ్రీశైలం మల్లేశం నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

సదాశివపేట, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక) సదాశిపేట పట్టణంలో 07/04/2025 అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం శ్రీ రామ కళామందిర్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది, ఉదయం నుంచి సాయంత్రం వరకు విగ్రహాలకు విశేషాలు అనంతరం వేదమంత్రలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు అనంతరం మహా మంగళహారతి భక్తులకు దివ్యదర్శనం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మరియు ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్, సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మాజీ కౌన్సిలర్ పిల్లోడు విశ్వనాథం, కాంగ్రెస్ కార్యకర్తలు చిరంజీవి, శరత్ చంద్రగుప్త, క్రాంతి కుమార్, తుకారాం, తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ అందజేశారు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08 రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్( సతీష్). దేవాలయ కమిటీ డైరెక్టర్ వీరేశం మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సతీష్ నాయకులు మహమ్మద్ రఫీక్ మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వేంసూరు, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, చిన్న మల్లెల గ్రామంలో ఖమ్మం జిల్లా గ్రామీణభివృధి సంస్థ సెర్ప్ వారి గోదావరి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా సన్న రకం వరి పంటకు క్వింటాకు 500 రూపాయిలు బోనస్ ఇవ్వడం అనేది దేశ చరిత్రలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రైతులు ప్రతి ఒక్కరూ కేంద్రాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడివో, ఏవో, ఏఈవో, ఏపిఎమ్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



కల్లూరు, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ లో కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కు చెందిన 115 మంది లబ్ధిదారులకు 29,96,500 రూపాయలు విలువగల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివ బట్టి కి, తుమ్మలకి, పొంగులేటి లకు కి ధన్యవాదాలు తెలిపారు. తహాశీల్ధార్ , ఎంపీడీఓ, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా పరామర్శలు

కల్లూరు, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణం, పుల్లయ్య బంజర్ రోడ్ లో నివసిస్తున్న మైనారిటీ నాయకులు షేక్ బాజీ కు ప్రమాదం లో చెయ్యి విరగ్గ వారిని, బొడ్డి పిచ్చయ్య లను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని తగు వైద్య సలహాలు చేసారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు పట్టణ, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.





## కల్లూరును మున్సిపాలిటీగా ప్రకటించిన

# ఎమ్మెల్యే రాగమయి దయానంద్

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

కల్లూరు, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కల్లూరును మున్సిపాలిటీగా ప్రకటించారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ భాగం నీరజాదేవి అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు గ్రామపంచాయతీగా కొన్ని ఏళ్లగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పెద్ద గ్రామ పంచాయతీగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోనే అతిపెద్ద పట్టణాలలో కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ చాలా పెద్దదని, అత్యధిక జనాభా కలిగిన కల్లూరు గ్రామపంచాయతీగా పేరొందిందని, ప్రజల మార్పు మేరకు, పట్టణంలోని ప్రజలందరీ కోరిక మేరకు, రాజకీయ ప్రముఖులు అభిప్రాయాల మేరకు కల్లూరు గ్రామ పంచాయతీని ఇక నుండి కల్లూరు మున్సిపాలిటీగా మారిందని అభివృద్ధిలో ముందడుగుగా పట్టణంలోని మారుమూల రహదారులు సైతం సీసీ రోడ్లుగా మారుస్తూ డ్రైనేజీల వ్యవస్థ మున్సిపాలిటీ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి, వ్యాపారస్తులకు అత్యధిక వ్యాపారులుగా మారే దిశ నిర్దేశ కల్లూరు మున్సిపాలిటీగా మారిందని, కల్లూరు పట్టణానికి మహర్దశను నిర్దేశించిన మన ఖమ్మం జిల్లా మంత్రి సహకారము ప్రోత్సాహంతోనే మున్సిపాలిటీకి శ్రీకారం చుట్టి శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారంతో మన మంత్రులు మండల అభివృద్ధిపై మక్కువతో మున్సిపాలిటీగా తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం కల్లూరు మండలం కు చెందిన 115 మంది లబ్ధిదారులకు -29,96,500 రూపాయలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. తెలంగాణ



రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటిలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు తహాశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, పాప బత్తిని నగేష్, ఆళ్ల నరసింహారావు, కీసర మోహన్ రెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, బీరవల్లి మాధవరావు, యాసా శ్రీకాంత్, బైర్ల కాంతారావు, రావి పాపారావు, పరిమి భరత్, బత్తుల రాము, తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి రవి, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళా, యూత్, ఎన్ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.

# నేడు రుద్రంపూర్ కు ఎమ్మెల్యే కూనంనేని

### శేషగిరిరావు, బందెల నర్సయ్య విగ్రహాలను ఆవిష్కరించనున్న సిపిఐ రాష్ట్ర నేత

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 08( తెలంగాణ పత్రిక):రుద్రంపూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఐ మాజీ నేతల విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించనున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు దేవూరి శేషగిరి రావు విగ్రహాన్ని దశాబ్దాల క్రితం రుద్రంపూర్ ఏరియాలో ఆవిష్కరించాకోగా దాని స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ మాజీ నాయకులు రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. అయన విగ్రహాన్ని రుద్రంపూర్లో ఏర్పాటు చేశారు. దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహాన్ని కూనంనేని ఆవిష్కరించనున్నారు. కూనంనేనితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా



కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు సిపిఐ, ఏఐటీయూసీ, సి హెచ్ పి ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొనసున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులను కోరారు.

# ఎర్ర శ్రీకాంత్ కు సంతాపం తెలిపి నివాళులర్పించిన సిపిఎం జిల్లా నాయకత్వం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 08( తెలంగాణ పత్రిక) సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా నాయకత్వం సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ చిన్న వయసు నుండి ఎర్రజెండాను చేతబట్టి గుమస్తాల సంఘం నుండి హమాలీ నాయకుడిగా ఖమ్మం డివిజన్లో పని చేశారని ఈ క్రమంలో కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని తెలియజేశారు. ప్రత్యేకించి ఖమ్మం డివిజన్ ఉద్యమంలో ఇబ్బందులు ఏర్పడినప్పుడు త్రీ టౌన్ ప్రాంతంలో పార్టీని కాపాడటంలో కామ్రేడ్ శ్రీకాంత్ ఎనలేని కృషి చేశారని అన్నారు.కార్యకర్తలను అంటిపెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే లక్షణం కామ్రేడ్ శ్రీకాంతులో ఉందని కొనియాడారు. ఖమ్మం నియోజకవర్గం లో ఒక మాస్ లీడర్ గా శ్రీకాంత్ ఎదిగాడని ప్రజలకు ఏ కష్టం వచ్చినా చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండే మనస్తత్వం కలిగినవాడని అన్నారు. ఖమ్మం జిల్లా కార్మికొద్యమ నిర్మాణంలో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించి కార్మిక నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. ఎర్ర శ్రీకాంత్ మృతి కార్మికు ఉద్యమానికి ఖమ్మం జిల్లా



కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడమే శ్రీకాంత్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. మృతదేహం మధురై నుండి బయలుదేరిందని అంత్యక్రియలు ఎప్పుడు నిర్వహిస్తారో నేడు ప్రకటిస్తామని తెలియజేశారు. ఎర్ర శ్రీకాంత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు లిక్కీ బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు వీర్ల రమేష్ నాయకులు జునుమాల నగేష్ కాట్రాల తిరుపతిరావు జునుమాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అర్హులకు అసైన్ మెంట్

# పట్టాలు జారీ-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

### అధికారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 8:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిరుమలగిరి సాగర్ మండలం ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా తిరుమలగిరి సాగర్ మండలం నందు గల గ్రామాలలో రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయడం జరిగినది.అట్టి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి గ్రామాల వారీగా అర్హులను గుర్తించడం జరిగినది.అట్టి అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయాలని సదుద్దేశంతో నేడు సబ్-కలెక్టర్, మిర్యాలగూడ కార్యాలయం నందు అసైన్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది.అట్టి కమిటీలో భాగంగా నేడు అసైన్ మెంట్ కమిటీ సభ్యులు నాగార్జున సాగర్ శాసనసభ్యులు శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి , కన్వీనర్ సబ్ కలెక్టర్,సభ్యులు ప్రాజెక్టు డైరెక్టర్, డిఆర్డిఏ హాజరయ్యారు.ఇట్టి అసైన్ మెంట్ కమిటీలో నేడు తిరుమలగిరి సాగర్ మండలం నందు 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కాస్తు కబ్జా కలిగి యుండి సేద్యం చేయుచూ అర్హత కలిగిన



సుమారు 4500 మందికి సుమారు 4000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు గాను ఆమోదించడం జరిగినది . త్వరలో అట్టి అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుంది. ఇట్టి ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు ధరణి లో నమోదు కానటువంటి పరేడ్ , ఉడాఫా నెంబర్లను కూడా గుర్తించి ఆన్ లైన్ కి తీసుకురావడం జరిగినది. ఈ సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల తహాశీల్దార్, పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు, డివిజన్ పరిధిలోని తాసిల్దారులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ లో శాంక్షన్ పోస్టులను మంజూరు చేయాలి

పినపాక, ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక)బీటీపీఎస్ కర్మాగారంలో శాంక్షన్ పోస్టులు మంజూరు చేయాలని టిఎస్ పీ ఈ యు( తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)-1535 నాయకులు జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా ను కోరారు. బీటీపీఎస్ సందర్శనకు మంగళవారం వచ్చిన జెన్కో సీఎండీని టిఎస్ పీ ఈ యు -1535 రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ డి. రఫీ తదితరులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. శాంక్షన్ పోస్టులను మంజూరు చేస్తే ప్రస్తుతం పనిచేస్తున్న పలువురు కార్మికులకు ప్రమోషన్లు లభిస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రమోషన్లు లేక పది,పదిహేను సంవత్సరాలుగా కార్మికులు ఒకే క్యాడర్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంలో డ్రైవర్లు, లోకో ఆపరేటర్లు, క్రేన్ ఆపరేటర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కర్మాగారం లో భూనిర్వాసితులు ఉద్యోగాలు చేరే సమయంలో కొందరి విద్యార్హత తప్పుగా నమోదయిందని.. విద్యార్హత కు అనుగుణంగా ఉండే డెసిగ్నేషన్ తో ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జార్జ్, జాన్ రెడ్డి, సురేష్, రవిచంద్ర, సాయి బాబా, ఉపేంద్ర చారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి:సిపిఐ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 08( తెలంగాణ పత్రిక) క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు ద్రుష్టి సారించాలని సూచించారు. యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థైపోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు సహాయం అందించిన జనం కోసం మనం



పినపాక, ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన బట్ట రవి చిన్న కుమారుడు దీపక్ 11 నెలల బాబు పుట్టినప్పుడు నుంచి తలలో నీరు చేరింది. ఫలితంగా బాబుకి తరచూ అనారోగ్య సమస్య వస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రిలో చూపిస్తే బాబుకి ఆపరేషన్ చేయాలని తెలిపారు. రవిది నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ చేయించే స్తోమత లేకపోవడంతో దాతలు ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ వారు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్, బండారు సురేష్, కొండేరు సతీష్ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్



మంగపేట,ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం నరసింహసాగర్,మోట్ల గూడెం,మల్లూరు, గ్రామాలలో సోమవారం కురిసిన అకాల వడగండ్ల భీకర వర్ష వల్ల నేలపాలు అయినా వరి పంట కొన్ని పదుల సంఖ్యల ఎకరాల్లాలో 80% ధాన్యం నీళ్ల పాలు అవ్వడం వల్ల నోటిదాకా వచ్చిన పంట వరితో పాటు అన్ని పంటల నష్టాన్ని, పరిశీలించిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ వీరితో పాటు తాసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో భద్ర నాయక్,ఎఓ చేరాలు, ఎంపీఓ మమతా తో కలిసి పంట నష్టాన్ని పరిశీలన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వనుండి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపుతామని రైతన్నలకు హామీ ఇస్తూ రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం రైతంగానికి పంట నష్ట పరిహారం తప్పకుండ అందిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ముత్తినేని ఆదినారాయణ అయ్యోరి యాణయ్య భగవాన్ రెడ్డి కర్రీ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి:ఎమ్మెల్యే

నర్సంపేట ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఎంపీడీఓలతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్,హరీశ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి,అజహర్,పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్,అన్ని మండలాల, ఎంపీడీవోలు,ఏఈలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

గుండాల, తెలంగాణ పత్రిక : మండల కేంద్రంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించి అనంతరం తుర్కలశాపురం గ్రామంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహనీయుల సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగ విలువలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని అన్నారు. తదనంతరం పెద్ద పడిశాల వస్తా కొండూర్ , బండ కొత్తపల్లి వెల్మజాల గ్రామాల్లో పిఎసిఎస్, ఐకెపి దాన్యం కొలుకోలు కేంద్రాల ప్రారంభం , సీసీ రోడ్డు శంకుస్థాపనలు చేశారు. బండ కొత్తపల్లి గ్రామంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని వేసవిలో నీటి ఎద్దటిని నివారించేందుకు అధికారులంతా చర్యలు చేపట్టాలని,విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా



ఉపాధ్యక్షులు ద్వాప కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రా0 రెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ , రావుల హరితా దేవి, సంగి వేణుగోపాల్, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం , సింగారం ఉప్పలయ్య దేవరబోయిన ఐలయ్య, చిందం ప్రకాష్, దారా సైదులు, కొర్న. నరేష్ ఆకుల ఆంజనేయులు, ఇమ్మడి దశరథ, పొనగాని నారాయణ,జోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పాల్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07రాజపేట మండలంలో బొందుగుల గ్రామంలో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి నీడగాని, అన్నం తినడానికి మంచినీళ్ల సౌకర్యం గాని, ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేదని అన్నారు.ఎండ తీవ్రతరంగా ఉన్నది వడదెబ్బ జరిగే పరిస్థితి ఉంటది కావున ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఆశా వర్కర్ల ద్వారా మెడికల్ కిట్టును అందే విధంగా చూడాలని,అదేవిధంగా పనులు కొలతలు లేకుండా డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని రోజుకూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని ఎంపీడీవో గాని సందర్శించి కూలల ఆపద సౌకర్యాలను మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది కావున పని ప్రదేశంలో గ్రామ పంచాయతీ నుండి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని ఇంతకుముందు పిడికి కూడా ఈ విధంగా మెమోరాండం ద్వారా ఇవ్వడం జరిగింది కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు.పని చేస్తున్న వారికి ఐదు కిలోమీటర్ల దూరం ఉంది పెద్ద కాలువ పని చేసే వారికి కూడా ఐదు కిలోమీటర్ల దూరం ఉంది



మెయింటెనెన్స్ కిరాయిలు ఇవ్వాలని,రోజువారీగా కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని ఎంపీడీవో గాని సందర్శించి ఆపద సాధువులు చూడాలని గతంలోనే సింగారం గ్రామంలో వడదెబ్బకు బొల్లారం నరసింహా గారు చనిపోవడం జరిగింది.ఆమెకు వెంటనే ఎ ఎక్స్గ్రేషియాచెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.అందుబాటులో అధికారులు ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట లక్ష్మి మానస చింతకాయల రవి నీలం మధు ఐదు మల్లయ్య కూలీలలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమమా.?.
# లేదా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా.?

### బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండరి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 8. ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యం ప్రభుత్వం అధికార యంత్రాంగం లేదా ప్రజా ప్రతినిధులు పంపిణీ చేయాలి కానీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల జిల్లా రాష్ట్ర నాయకులు ప్రారంభోత్సవాలు చేయడం ఏమిటని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేగల పాండు యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు,,దీనిపై అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు చేసుకోవాలి కానీ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు కాని వారు ప్రారంభోత్సవాలు చేయడం ఎక్కడైనా ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు, వెంటనే అధికార యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.



## జై బాపూ, జై భీం, జై సంవిధాన్
# పోగ్రాం సన్నాహక సమావేశం

పాలక వీడు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8:భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపూ జై భీం జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం ను పాలకవీడు మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం రెండు నియోజక వర్గాల సమన్వయ కర్త తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కానీ వాటిని ఎదుర్కొంటూ ఎన్నికైన కొద్ది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి వేయాలని దళిత గిరిజన బహుజన అల్పసంఖ్యాక వర్గాల హక్కులను హరించేపంతో పని చేస్తున్నదని అన్నారు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను చట్టబద్ధంగా అమలు చేయాలని బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపారని, ఎస్సి వర్గీకరణ బిల్ ను కూడా పాస్ చేసి రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తున్నారని తెలిపారు. ఇవే కాకుండా ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పొదుపు రుణాల పై వడ్డీ మాఫీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, వడ్లకు మద్దతు ధర, 500 బోనస్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, సన్నబియ్యం పంపిణీ లాంటి ఎన్నో సంక్షేమ



కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.రాజ్యాంగా పరిరక్షణ పాదయాత్ర ను గ్రామ గ్రామాన నిర్వహించి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహరావు, డీసీసీ ప్రధాన కార్యదర్శిలు బైరెడ్డి జితేందర్ రెడ్డి, సైదా నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి నాయకులు నీమా నాయక్,సందీప్,సుబ్బు గౌడ్, రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘనస్వాగతం
# పలికిన బీఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 8.హైదరాబాద్ క్యాంప్ కార్యాలయం నుంచి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి వెళుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్సీ క్యామ మల్లేష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజావర్ధన్ రెడ్డి, పడమటి మమత రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి ముద్దసాని కిరణ్ రెడ్డి దేగల పాండు యాదవ్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఆకుల వెంకన్న కేశిరెడ్డి జనార్ధన్ రెడ్డి కొమురెల్లి బాలకృష్ణారెడ్డి నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం మోటే నరసింహ చేగూరి గోపాల్ పోలేపాక సత్యనారాయణ ఆకుల వెంకటేశం ఐటిపాముల సత్యనారాయణ మోటి నరసింహ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా బొల్లగాని సుబ్బు గౌడ్

పాలక వీడు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8:సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం కోమటి కుంట గ్రామానికి చెందిన బొల్లగాని సుబ్బు గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు,మాజీ జెడ్పీటీసీ మాలోత్ మోతిలాల్ నాయక్ నియామకం పత్రం అందజేశారు.ఈసందర్భంగా బొల్లగాని సుబ్బు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరిన అతికొద్ది కాలంలోనే గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు కి, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ కి,మాజీ జెడ్పీటీసీ మాలోత్ మోతిలాల్ నాయక్ కి,జిల్లా నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి కి, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు కి హృదయపూర్వక ధన్యవాదాలు



తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ కి సేవలందిస్తానని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నీమా నాయక్,ఉపేందర్,భూక్యా నాగరాజు,సందీప్,శ్రీనివాస్ ఆంజనేయులు,బుచ్చయ్య, నాగరాజు,రమేష్,బాల సైదులు,సైదా,నాని తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విజయభేరి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 జాతియ స్థాయిలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఐ ఎన్ టి ఎస్ ఓ పలితాలలో ప్రతిభ చూపి బహుమతులు గెలుపొందారని తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ నాలుగో తరగతికి చెందిన సిహెచ్ భవిత కు ఎస్ టి ఎస్ ఓ మొదటి బహుమతి ట్యాబు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్ రెండో బహుమతి 9వ తరగతికి చెందిన ఏ జాన్ పాల్ ఈ టి ఎస్ ఓ లో రెండవ బహుమతి గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ మూడో బహుమతి ఎంటీఎస్ ఓలో ఆరవ తరగతికి చెందిన ఎం లాస్య గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ నాలుగో బహుమతి ఏడవ తరగతికి చెందిన వై సంతోష్ కుమార్ ఎంటిఎస్ ఓ లో గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ మరియు ఐదవ తరగతికి చెందిన షేక్ అయాన్ ఎస్ టి ఎస్ ఓ లో గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ ఐదవ బహుమతి 8వ తరగతికి చెందిన బి గ్రీష్మ ఈ టి ఎస్ ఓ లో గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో మొత్తం 78 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచారని ఇందులో హై స్కూల్ విద్యార్థులు 33 మంది ప్రైమరీ విద్యార్థులు 45 మంది హైస్కూల్ విద్యార్థులు ఎంటీఎస్ఓలో 13 మంది ఎస్టిఎస్ ఓ లో 8 మంది జి టి ఎస్ ఓ లో 4 మంది ఈ టి ఎస్ ఓ లో 8 మంది ప్రైమరీ విద్యార్థులు ఎంటీఎస్ లో 19 మంది ఎస్ టి ఎస్ ఓ లో 5 మంది ఈవీఎస్ఓలో 5 మంది ఎంఈటిఎస్ ఓ లో 16 మంది కన్ సొలేషన్ బహుమతి గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజియం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్ నాగేశ్వరరావు హై స్కూల్ డీన్ విజయకృష్ణ హై స్కూల్ ఒలంపియాడ్ ఇన్చార్జి ఎన్ నరేష్ చారి ప్రైమరీ ఒలంపియాడ్ ఇన్చార్జ్ కే నళిని మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# బీజేపీ ఆలోచనలను తిప్పికొట్టాలి

### - కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్

చేర్యాల, ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగాన్ని సమూలంగా నిర్మూలించే బిజెపి ఆలోచనలను తిప్పి కొట్టాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట, పోసాన్పల్లి గ్రామాలలో మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకికవాద రాజ్య ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, నాయకులు చంద్రం, నరసింహులు, శ్రీనివాస్, శ్రీనాథ్ రెడ్డి, సనాది భాస్కర్, వెంకీ కనకయ్య,




రమేష్, బుడిగ బిక్షపతి, లింగం, మల్లేశం, రవి, ప్రభాకర్, ఎల్లయ్య, శ్రీనివాస్, కనకరాజు, శ్రీకాంత్, రేష్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ని పీర్ల కొట్టం బజార్ వెనుక నిర్వహిస్తున్న నవోదయ ప్రాథమికోన్నత ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ సైదా నాయక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.

నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఏ మాత్రం గాలి ,వెలుతురు రాని అగ్గిపెట్టెల్లా, పిట్టగూళ్ళు మాదిరిగా ఉన్న ఇరుకుల రేకుల షెడ్లలో బాల బాలికలకు ప్రాథమిక తరగతులను నిర్వహిస్తున్నారని, చిన్నపిల్లల శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడే ఆటలాడుకోవడానికి గ్రౌండ్ లేదనీ, సరైన టాయిలెట్స్ కూడా లేవని పేర్కొన్నారు. ఈ నవోదయ ప్రైవేట్ పాఠశాలకు వచ్చే విద్యా సంవత్సరం వరకు అనగా 2025-26 వరకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు ఉన్నప్పటికీ తక్షణమే సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి స్కూలు గుర్తింపు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి ని, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ని, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ని మరియు బాలల హక్కుల



కమిషన్ చైర్మన్ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదే నరసయ్య,వినియోగదారుల సంఘాల హుజూర్ నగర్ డివిజన్ సెక్రెటరీ పందిరి ఎల్లారెడ్డి, లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగోజ్ విష్ణువర్ధన్ బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించిన కొత్తగూడెం నియోజవర్గ అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బాబు క్యాంపు లో నివాసముంటున్న. నర్సింగోజు విష్ణువర్ధన్. ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు కురుమళ్ళ శంకర్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని ముందుకు తీసుకుపోవడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని. ఈ నియోజకవర్గంలో బీఎస్పీని ముందు నడిపించడంలో కురుమేల్ల శంకర్ నాయకత్వంలో పనిచేస్తానని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఒక తాటిపైకి తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని. ఈ నియోజకవర్గంలో బి ఎస్ పి పార్టీని బలోపేతం చేయడంలో ముందు ఉంటానని. బీఎస్పీ పార్టీ ఏ పిలుపునిచ్చినా గాని. సాయ శక్తుల పని చేస్తానని. ఈ సందర్భంగా వారు అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు. జాతీయ నాయకురాలు. మాయావతి. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్.కి జిల్లా అధ్యక్షులు. తడికల శివకుమార్. కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు కురుమళ్ళ శంకర్. కొత్త గూడెం నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్. జక్కుల పాల్గొన. ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో. జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.. ఈ నియోజకవర్గంలో బి బి ఎస్ పి పార్టీని బలోపేతం చేయడంలో ముందు ఉంటానని. బీఎస్పీ పార్టీ ఏ పిలుపునిచ్చినా గాని. సాయ శక్తుల పని చేస్తానని. ఈ సందర్భంగా వారు అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు. జాతీయ నాయకురాలు. మాయావతి. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్.కి జిల్లా అధ్యక్షులు. తడికల శివకుమార్. కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు కురుమళ్ళ శంకర్. కొత్త గూడెం నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్. జక్కుల పాల్గొన. ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో. జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక)మునగాల మండల పరిధిలో గల బారాకత్ గూడెం గ్రామ ఐకేపీ కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజా లాల్ నంద్ పవార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతు ఐకేపీ కేంద్రంలో ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర, రు 500 బోనస్ పొందవచ్చు అన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దన్నారు. దాణ్యంలో తేమ, తాలు లేకుండా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ కిశోర్ కుమార్, సొసైటి ఛైర్మెన్ కండిబండ సత్యనారాయణ, మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేత చిన్న వెంకటరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన : భార్గవ్ సైదులు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8నేరేడుచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్వీట్లు పంచుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను , పెంచికల్ దిన్నె గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , ముకుందపురం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## జన నేత స్ఫూర్తి -సేవా దీప్తి..



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8మోము పై చిరునవ్వు తో ఎంతటి సమస్యలనైన పరిష్కారించగల నేర్పరి, కాంగ్రెస్ పార్టీ కష్టాల కడలిలో ఉన్నప్పుడు మంత్రి వర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీని సాధించిన ధీశాలి, కార్యకర్తలే బలం ,బలగం అంటూ హృదయాన్ని పంచే మానవతా వాది నేరేడు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా నేరేడు చర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కాంగ్రెస్ యువనాయకులు సారెడ్డి బాల్ రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా తత్పరత గుణం కలిగి ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త త్యాగ గుణం ఉంటుందని అలాగే కొణతం చిన వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో హాయిగా ఉండాలని రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని , యువతకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగిని, సౌమ్య ఆస్పత్రి సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు..

## నిరుపేద కుటుంబంలో సన్న బియ్యంతో భోజనం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 08యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని నిరుపేద దళిత కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలసి భోజనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద ప్రజలకోసం అందజేసిన సన్న బియ్యంతో పేద ప్రజల ఇంట్లో ప్రతి పండుగ చేసుకుంటున్నారని మంగళవారం రోజు వారితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.



# బాధ్యతగా విధులు నిర్వహించండి

### - శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-మున్సిపల్ కార్మికులకు కాస్మోటిక్ కిట్స్ అందజేత-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 8: మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కాస్మోటిక్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,డీఎస్పీ రాజశేఖర్ రాజు ,మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దాదాపు 14 సంవత్సరాల తరువాత ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ కార్మికులకు కాస్మోటిక్ కిట్ అందజేయాలి అనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో 60 ఏళ్ల వయసు దాటిన వారికి విరమణ ఇస్తూ వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని అనే నిర్ణయాన్ని కూడా ఎమ్మెల్యే సూచించారని అన్నారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.. నాకు సాధ్యమైనంత వరకు మీ అందరి సమస్యలు తీర్చేందుకు నేను కృషి చేస్తానని అన్నారు. అలాగే మీరు కూడా తమ విధుల నిర్వహణలో బాధ్యతగా ఉంటూ మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రతకు స్వచ్ఛదనానికి కృషి చేయాలని అన్నారు. తమ పనులను బాధ్యతగా నిర్వర్తిస్తే నేను మీ వెంటే ఉంటూ మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు... తమకి అందాల్సిన కాస్మోటిక్స్ కానీ, పెండింగ్ లో ఉన్న జీతాలు, ఇతర బిల్లులు అన్ని రిలీజ్ చేయించి మీకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల్లో గానీ సిబ్బందిలో గానీ పనులు చేయకుండా బాధ్యతా రహితంగా ఉంటే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని రద్దీగా ఉంటే ప్రధాన ప్రాంతాలు బస్టాండ్, మార్కెట్, డాక్టర్స్ కాలని ఇతర ప్రదేశాలలో పరిశుభ్రంగా లేకపోయినా అక్కడి సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కార్మికులకు కాస్మోటిక్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రామ కళ్యాణం

### - భద్రాచలం నుంచి వచ్చిన తలంబ్రాలతో పెళ్లి... -రామ కళ్యాణంతో మొదలైన ఆలయ వార్షికోత్సవం... - ఆరు రోజులపాటు రాంపూర్ లో సందడి





నంగునూరు, ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి తర్వాత వచ్చే ఏకాదశి రోజు నుంచి ఆరు రోజులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ వార్షికోత్సవాలను నిర్వహిస్తారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడినుండి వచ్చిన తలంబ్రాలతో ఏకాదశి రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అయిన ఏకాదశి రోజు సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం ఉదయం విశ్వక్సేనుడి ఆరాధనతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవాచనం, రక్షాబంధనం కార్యక్రమాలు నిర్వహించారు. పుట్ట బంగారం తెచ్చి, అంకురారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం కార్యక్రమం అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేదోక్తంగా నిర్వహించారు. అంతకుముందు భద్రాచలం నుంచి తీసుకువచ్చిన తలంబ్రాలను, ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి ఆలయంలోని కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మహిళలు శ్రీ సీతారామ చంద్రులకు ఒడి బియ్యం సమర్పించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వార్లకు ఒడి బియ్యం పోసి మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణం అనంతరం నిత్య హవనం, బలిహరణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనగోని లక్ష్మి – ఎల్లా గౌడ్, మాజీ ఎంపిటిసి నితిన్ కుమార్, మాజీ సర్పంచ్ గోక బాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భిక్షపతి, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, రాజు, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 8:ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మమత ద్వారా అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి బిల్డింగ్ పురాతనమైందని, కొత్త భవనం మంజూరు చేయాలని, అలాగే ప్రస్తుతం ఉన్న ప్యూరిఫైయర్ తాగునీటి యంత్రం సరిగా పనిచేయడం లేదని, డెలివరీ చేసేందుకు టేబుల్లు, ఆటో క్లేవ్స్ తదితర పరికరాలు కావాలని డాక్టర్ మమత జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, జిల్లా కలెక్టర్ వాటిని మంజూరు చేసేందుకు అంగీకరించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా డెలివరీలతో పాటు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కు , సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను ,లైబ్రరీని పరిశీలించారు. కాగా మోడల్ స్కూల్ లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు విషయమై ఆమె మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి ఎలా చదువుతున్నారని? భోజనం బాగుందా? అన్ని సౌకర్యాలు సౌకర్యాలు బాగున్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని, అలాగే నాణ్యమైన భోజనం ఇవ్వాలని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

# బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్ కు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

### కొడారి వెంకటేష్కంజ్యూమర్ ఆక్టివిస్ట్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 08 బిఐఎస్ భారత ప్రభుత్వానికి చెందిన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే సంస్థ అని, దాని పై అవగాహన పెంచుకోవాలని కంజ్యూమర్ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో “బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్” కు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1947 లో అప్పటి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బిఐఎస్ ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. బిఐఎస్ యాక్ట్ – 2016 , సెక్షన్ 17 ప్రకారం 679 వస్తువులపై బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని భారత ప్రభుత్వం చట్టం చేసిందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం– 2019 ప్రకారం వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు , బిఐఎస్ కేర్ యాఫ్ ద్వారా వస్తువుల నాణ్యత తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. నాణ్యత పై అనుమానం కలిగితే అదే యాప్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం కూడా పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గత నెల మార్చి 27 న శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని “అమేజాన్ వేర్ హౌస్” పై బిఐఎస్ అధికారులు దాడి చేసి,బిఐఎస్ అనుమతులు లేకుండా వినియోగదారులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న సుమారు 50 లక్షల రూపాయల విలువగల వస్తువులను బిఐఎస్ సీజ్ చేశారని ఆయన అన్నారు. ప్రతి వినియోగదారుడు బిఐఎస్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అశోక్ ను పరామార్శించిన టీజయూ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 08యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుక్క అశోక్ ద్వితీయ కుమారుడు సుక్క సాయి ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ ప్రమాదాన్ని గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం అశోక్ ఇంటికి వెళ్లి వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మె బాటలో గ్రామపంచాయతీ సిబ్బంది



గుండాల, తెలంగాణ పత్రిక :మండల%శీ%లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఈనెల 19 నుండి సమ్మెకు వెల్లన్నట్లు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ పి.దేవేందర్ రావుకు అందజేశారు. గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న సిబ్బందికి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ సిబ్బంది కూడా రెండో పిఆర్సి అందజేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి, గ్రామపంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని సీనియార్టీ ప్రకారం జీతాలు అందజేయాలి,ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలి పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో శేఖర్,రాములు,నరసింహ చారి బాలయ్య, గిరిబాబు, ఉపేందర్,ఎల్లయ్య, మల్లయ్య వెంకటేష్,కొంగరి యాదయ్య,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



కొండపాక, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక):కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన రోడ్డ మల్లేశం ఇటీవలే అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే అతనిది నిరుపేద కుటుంబం కావడంతో రోడ్డ మల్లేశంతో కలిసి చదువుకున్న తోటి స్నేహితులు అతని కుటుంబానికి కొంత ఆర్థిక చేయూతనందించారు. మంగళవారం రోడ్డ మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి, అతని కూతురు తన్విశ్రీ పేరు పైన పోస్టాఫీసులో 12000రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మిత్రులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని కోరుతున్నామన్నారు.

## ప్రజావాణికి స్పందన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక):బీసీ, కుల సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ప్రజా భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని సోమవారం ప్రజావాణిలో చేసిన డిమాండ్ కు జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు కలెక్టర్ మంగళవారం బీసీ సంక్షేమ ఇంచార్జి అధికారిగా ఉన్న డిఆర్ఓ, ఇతర బీసీ సంక్షేమ అధికారులతో కలిసి బీసీ సంఘాల నాయకులని ఆహ్వానించి చర్చించారు. ఈనెల 11న జరపాల్సిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఏర్పాట్లప చర్చించడం ఆహ్వానించ దగ్గ పరిణామమని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఈ నెల 11న ఉదయం తొమ్మిది గంటల నుంచి పది గంటల వరకు పాత బస్టాండ్ సమీపంలోని మహాత్మా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం అక్కడి నుండి విపంచి కళా నిలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం వరకు విపంచి కళా నిలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, బీసీ సంక్షేమ శాఖ పరిపాలనాధికారి, బీ సీ సంఘాల తరపు న పోచబోయిన శ్రీహరి యాదవ్, కంకటి నవీన్ గౌడ్, లక్కరసు ప్రభాకర్ వర్మ, మామిండ్ల ఐలయ్య యాదవ్, ఆకుల ప్రశాంత్, బోయ రాములు, కోత్వాల్ యాద నరేందర్, తరిగొప్పుల రామచందర్, ఆర్పీ బ్రాజు, బొల్లు రాము యాదవ్, బిజ్జ రాజన్న గంగపుత్ర, కొత్తపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.గత దశాబ్దకాలం ఏ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలతోని కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులుపెట్టాడో అధికారం పోగానే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ లో చేరాడని విమర్శించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సామాన్య ప్రజానీకంపై, కాంగ్రెస్ కార్యకర్తలపై దాష్టికానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ ముసుగులో మన కాంగ్రెస్ కార్యకర్తల రాజ్యాధికారాన్ని ఛేజిక్కించుకుంటున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ముసుగు లో మళ్లీ పెత్తనం చేస్తున్నాడన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం కార్యకర్తల శ్రమ ఫలితమే అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ చెమటోడ్చి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చారని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.కాగా సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ లో చేర్చుకోవడాన్ని జీవన్ రెడ్డి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నాడు. ఈ విషయంలో ఇటీవల ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. పార్టీలో దశాబ్దాల తరబడి పని చేస్తున్న వారిని కాదని, నిన్న గాక మొన్న వేరే పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆయన మండిపడ్డారు. ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ మారిన వారితోనే ప్రచారం చేయించుకోవాలని, వారే నియోజకవర్గ బరువు బాధ్యతలు మోయాలని ఎద్దేవా చేశారు.తాను ఎవ్వరికీ తలొగ్గను అని, తనపై ఎలాంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. తాను పార్టీ కోసం ఎంతో త్యాగం చేశానని, ఎంతో కష్టపడ్డాను అని.సొంత కష్టంపై ఇంతదాకా వచ్చిన వాడిని అన్నారు. అలాంటి తాను ఎన్నటికీ ఇంకొకరికి భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఏది తప్పో ఒప్పో బహిరంగంగా చెప్పే హక్కు తనకు ఉందని, తన భావాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ ఎప్పటికీ ఉంటుందని, తన గొంతు నొక్కేయాలని చూడటం ఎవ్వరితరం కాదన్నారు.ఎన్నో దశాబ్దాలుగా నియోజక వర్గాన్ని



కాపాడుతుంటే వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూడటం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పలుమార్లు బహిరంగంగానే రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో అన్నదానం



ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామానికి చెందిన సుమారు 100 మంది భక్తులు హనుమాన్ దీక్షలను స్వీకరించారు. దీక్షల ముగింపు సందర్భంగా చివరి మంగళవారం హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానవసేవయే మాధవ సేవగా భావించి భగవంతుని ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దీక్షాపరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐటియు దీక్ష శిబిరాన్ని దగ్గరుండి నడుపుతున్న బి.ఆర్.ఎస్ నాయకులు

**- జిల్లా చేనేత సెల్ కన్వీనర్ ప్రకాష్, బిజెపి ఓబీసీ మోర్చా నేత గౌడ వాసుల ఆరోపణ**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక) సిఐటియు కార్మిక సంఘం నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకులు దగ్గరుండి నడిపించడం విడ్డూరంగా ఉందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గౌడ వాసు మండిపడ్డారు. సిరిసిల్లలో మంగళవారం విలేకరులతో గౌడ వాసు, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ సుంచు ప్రకాష్, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఊరకొండ రాజు, సిరిసిల్ల పట్టణ చేనేత సెల్ అధ్యక్షుడు తవటం రాజలింగం గజ్జెల్లి అశోక్, వేముల సురేష్, కోడం శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సిపిఎం నాయకులు విమర్శించడాన్ని ఖండించారు. పదేళ్ల కాలంలో స్థానిక ఎమ్మెల్యే ఏ ఒక్కరోజు కార్మికులతో, చిన్న కుటీర పరిశ్రమ యజమానులతో సమావేశం ఏర్పాటు చేయడం కానీ కూలీ విషయం చర్చించారని ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన పది మంది పెద్ద యజమానుల ప్రయోజనాల గురించి, వారి ఆర్థిక ఎదుగుదల గురించే ఆలోచించారు తప్ప కార్మికులు చిన్న కుటీర పరిశ్రమ యజమానుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించాక సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ కుప్పకూలిందని అన్నారు. గత పది ఏళ్ల కాలంలో వస్త్ర పరిశ్రమకు శాశ్వత జీవోలు తీసుకురాలేదని కార్మికులకు శాశ్వత ఉపాధి పరిష్కారం చూపెట్టలేదని విమర్శించారు. ఇక్కడి కార్మిక సంఘం నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్ ని విమర్శించడాన్ని తప్పుపడుతూ కార్మికుల క్షేమం కోరే వారే అయితే ఏ ఒక్క రోజైనా ఎంపీ ని కలిసి వినతి పత్రం ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలవుతున్న సిరిసిల్లలో ఒక్క మీటరు వస్త్రం తయారు కాలేదని అన్నారు. సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం స్కూలు పిల్లలకు ప్రస్తుతం ఇస్తున్న ఆర్ వి ఎం వస్త్రం ఇక్కడే తయారవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ ఏడాదికాలంగా




కార్మికులకు పని లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పది రోజులుగా మహిళా స్వశక్తి సంఘాలకు చీరలకు సంబంధించి నూలు డిపో నుంచి యజమానులు తీసుకొచ్చి పనులు మొదలు పెట్టారని ఈ సమయంలో సమ్మె ప్రకటించడం బాధాకరమన్నారు. అందరికీ నూలు సరఫరా అయ్యాక పరిస్థితిని చూసి జోలి శాఖ అధికారులు యజమానులను కూలి విషయము అడిగితే బాగుండేదని సూచించారు. సిరిసిల్ల సెస్ పాత కరెంటు బిల్లులు చెల్లించాలని కనెక్షన్స్ కట్ చేశారని పెద్ద యజమానుల కారా నాలు దాదాపు బంద్ ఉన్నాయన్నారు. ఆ యజమానుల కోసమే ముందస్తుగా సమ్మెకు పోయినట్టు ఉందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చేనేత జోలి శాఖ అధికారులు ప్రభుత్వం ఇస్తున్న ఆర్డర్లకు సంబంధించి కార్మిక సంఘాలు, అనుబంధ రంగాలలో పనిచేస్తున్న ముఖ్య నాయకులను పిలిపించి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, తెలుసుకుని పవర్లూమ్ కార్మికులు వారి కుటుంబాలకు మేలు చేసేలా అనుకూల

## పవర్లూమ్ కార్మికుల 24 గంటలు నిరాహార దీక్షకు, మండల సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు..



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పత్రిక ముఖంగా పవర్ లూమ్ కార్మికులను సందర్శించి మద్దతు ఇవ్వడం జరిగింది. డిమాండ్స్.. ప్రభుత్వ చీరలకు పవర్లూమ్, వార్పిన్, వై పని కార్మికులకు కూలి ధర పెంచి నిర్ణయించాలి., పాలిస్టర్ వస్త్రానికి కార్మికులకు ఒప్పందం ప్రకారం కూలి చెల్లించాలి, 2023 సంవత్సరం, 10,% యారన్ సబ్సిడీ నీ వెంటనే కార్మికులకు అందించాలి, వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి, తదితర డిమాండ్లపై మండల సిపిఎం పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు కార్మికులు దూస జనార్ధన్, శ్రీపతి దేవయ్య, బిల్లా వెంకట నరసయ్య, బిల్లా కమలాకర్, మ్యన రమేష్, దూస రామా%శీ%జం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై, ప్రమాదకరంగా మారిన భారీ గుంత...

**- ఇసుక లారీల రవాణాతో రెడ్డిపల్లి లో రోడ్డు ధ్వంసం...**

**- పలుమార్లు అదుపుతప్పి పలువురికి యాక్సిడెంట్లు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 8. వీణవంక మండలం రెడ్డిపల్లి బస్టాండ్ వద్ద, పోతిరెడ్డిపల్లి - జమ్మికుంట కు వెళ్లే, మూలమలుపు వద్ద ఇసుక లారీల రాకపోకలతో, కరీంనగర్-జమ్మికుంట పట్టణంలో కలిపే ప్రధాన రహదారిపై, రోడ్డు ధ్వంసమై, భారీ గుంత ఏర్పడి, పలు ప్రమాదాలకు నెలవుగా మారింది. కొండపాక ఇసుక క్వారీ నుండి వేల సంఖ్యలో లారీలు, పరిమితికి మించిన ఇసుక బరువుతో అధికారుల కనుసన్నలలో ఇసుక లారీల రవాణా జరగడంతో, మూలమలుపు వద్ద, పెద్ద ఇసుక లారీలు సరిగా వెళ్లలేకపోవడంతో, రోడ్డు అధిక బరువు గల వాహనాల వల్ల పూర్తిగా ధ్వంసమై, ప్రధాన రహదారిపై భారీగా గుంత ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీలకు రూట్ మ్యాపులు ఇవ్వడం, అధిక వ్యయంతో ఇసుకను తరలించడం, భారీ లారీలను వినియోగించడం వల్ల రోడ్డు మూలమలుపు పూర్తిగా ధ్వంసం అయి వాహనదారులకు ప్రాణ సంకటంగా మారిందని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సంబంధిత శాఖ అధికారులు వెంటనే మేల్కొని, ప్రధాన రహదారిపై భారీ గుంత ను పూడ్చి, ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరేందుకు సహకరించాలని, వాహనదారులు, ప్రయాణికులు,



మేధావులు, సామాజికవేత్తలు , గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రయాణికులకు కనీస వసతులు తో బస్ షెల్టర్ కల్పించండి



**- మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక, మరియు వెంకట్రావుపల్లి ప్రధాన స్టేజీల వద్ద బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అలాగే మౌలిక కనీస వసతులు కల్పించాలని మండల సిపిఎం పార్టీ పక్షాన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి అలాగే జిల్లా అధికారులకు మరియు,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ప్రతిరోజు మహిళా ప్రయాణికులు, స్టేజిల వద్ద బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండలకు తట్టుకోలేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రతిపాదికన ఈ రెండు స్టేజీల వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన సీపీఐ నేతలు...







**- అడ్డుకున్న పోలీసులు**


**- అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినా వంటగ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గం.**

**- పేదలపై భారం మోపితే మోడీకి మూడినట్లే.**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంటగ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని పేదలపై భారం మోపే దేశ ప్రధాని మోడీకి మూడినట్లేనని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించిన సిపిఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.కొద్దిసేపు పోలీసులకు, సీపీఐ నేతలకు తోపులాట జరగగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు తలకు గాయమై రక్తస్రావం అయ్యింది.కొంతమంది కిందపడగా వారికి దెబ్బలు తగిలాయి. ఆందోళన చేస్తున్నంత సేపు వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, అర్ధరాత్రి వంటగ్యాస్ 50 రూపాయలు పెంచి పేదలపై భారం మోపి , పెట్రోల్,డీజిల్ పై రెండు రూపాయలు పెంచి వీటిని ఆయా కంపెనీలే భరించాలని కేంద్ర మంత్రి ప్రకటించడం దుర్మార్గమని, ఏదో ఒక రోజు మళ్లీ పెట్రోల్,డీజిల్ ధరలు పెంచదనే గ్యారంటీ లేదని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రధానిగా పదకొండు సంవత్సరాలు గడిచిపోయిందని పదకొండు సంవత్సరాలలో పేద,మధ్యతరగతి,సామాన్య ప్రజలపై పెను భారం మోపడానికి అనేకసార్లు పెట్రోలు,డీజీలు,వంటగ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదల జీవన ప్రమాణాలను దెబ్బతీసే విధంగా మోడీ పాలన కొనసాగుతుందని, పెట్టుబడిదారులకు, బహుళజాతి సంస్థలకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని అలాంటి విధానాలకు మోడీ స్వస్తి పలకాలని,తక్షణమే వంటగ్యాస్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించక తప్పదని వెంకటస్వామి హెచ్చరించారు. వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ నాయకులు శాంతియుతంగా కమాన్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించడానికి అక్కడకు చేరుకున్న సీపీఐ నాయకులపై,కార్యకర్తలపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి, దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, ముఖం కనబడకుండా మాస్కులు వేసుకొని ఆర్ఎస్ఎస్,బిజెపి కి తొత్తులుగా కొంతమంది వ్యవహరిస్తూ నాయకులపై,కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించడాన్ని సీపీఐ ఖండిస్తుందని,పేద ప్రజలకు అండగా సీపీఐ నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని, పోలీసులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని వ్యవహరించాలని వెంకటస్వామి అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,సాయవేణి రాయమల్లు,బ్రామండ్ల పెల్లి యుగంధర్,న్యాలపట్ల రాజు,బోనగిరి మహేందర్, మచ్చ రమేష్,నాయకులు కొట్టే అంజలి,చెంచల మురళి,తంగెళ్ళ సంపత్,చారి,రాజు,కూన రవి,నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వాల్ రైటింగ్ రాసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్



మెట్టుపల్లి ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక ) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు..ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా ఎమ్మెల్యే సంజయ్ గోడపై వాల్ రైటింగ్ రాశారు..పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పార్టీ అభిమానులు,నాయకులు విజయవంతం చేయాలని కోరారు..

# రక్తదానం ప్రాణదానం తో సమానం...

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 మేడిపల్లి మండలం లోని కట్లేకుంట గ్రామానికి చెందిన మిట్టపల్లి సత్తమ్మ వయస్సు 58 సంవత్సరాలు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ కు బి నెగెటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలపగా సేవా భారతి సభ్యుడు తెలుపగా బి నెగిటివ్ సంబంధించిన చెట్టిపెల్లి ఓం ప్రకాష్ కోరుట్ల ఇస్కాన్ గుట్ట కు చెందిన వ్యక్తి ఆపదలో ఆదుకొని రక్తదానం చేశారు రక్తదానం చేసిన ఓం ప్రకాష్ ఆంజనేయస్వామి దీక్ష లో ఉండి రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడినందుకు సత్తమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..



# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు..

మెట్టుపల్లి., ఏప్రిల్, 08. ( తెలంగాణ పత్రిక. )మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్లో ఇబ్రహీంపట్నం బిజెపి మాజీ మండల జనరల్ సెక్రెటరీ యరగొర్ల బాల చిన్నయ్య బిజెపి పార్టీకి రాజీనామా చేసి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .యరగొర్ల బాల చిన్నయ్య తో పాటు పరువురిని జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి అలాగే పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు మరియు ఇటీవల రేషన్ సన్న బియ్యం ఇవ్వడం చాలామంది ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు ,మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి



అంజిరెడ్డి ,పట్టణ యూత్ అధ్యక్షులు జట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ సేవాదళ్లా అధ్యక్షులు నాయిని సురేష్ , శంకర్ , కొమ్ముల రాజేశ్వర్రెడ్డి ,వెల్మల శ్రీనివాసరావు ,శేఖర్ గౌడ్ ,నల్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి బోనాలు, యాటలు సమర్పిస్తున్న భక్తులు...





### - పోచమ్మ తల్లికి బోనాలతో, మేక పిల్లలతో మొక్కులు చెల్లించుకుంటున్న హిజ్రాలు

వేములవాడ,ఏప్రిల్,8, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం లో మంగళవారం భక్తులతో మరియు హిజ్రాలతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు, హిజ్రాలు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి నెత్తిన బోనాలతో మరియు మేకలతో కోళ్ళతో డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.



# సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి పాలిసెట్ ఉచిత శిక్షణా శిబిరం...

### - పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక)పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడానికి 40 రోజులపాటు ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కార్యక్రమం ఈనెల 10 నుంచి సిరిసిల్ల పోపా ప్రారంభించనుంది.సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ శిబిరం సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 10 నుంచి నిర్వహించనున్నట్టు సిరిసిల్ల పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి వెల్లడించారు. 2024 25 విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థులు ఎవరైనా సిరిసిల్ల పోపా నిర్వహించే 30 రోజుల పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ శిబిరం 2025 కు హాజరై మంచి ఫలితాలు



పొందాలని ఆకాంక్షించారు. గూగుల్ షీట్ ద్వారా విద్యార్థులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణా శిబిరం కార్యస్థలమైన సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తేదీ సాయంత్రం ప్రారంభమై, ప్రతిరోజు 4 గంటల నుండి- 6.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# చంద్రంపేట్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

సిరిసిల్ల, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట పాఠశాలలో మంగళ వారం రోజున ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థుల రకరకాల వంటకాలను చేసుకొని వచ్చారు..విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన వస్త్ర ధారణ వేషధారణలో పాల్గొన్నారు.. ఈ వస్త్ర ధారణ చూపరులను అలరించింది..పదోన్నతిపై వెళ్ళిన ఉపాధ్యాయురాలికి సన్మానం చంద్రంపేట్ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘంగా పనిచేసిన సావుల దేవేంద్ర ఉపాధ్యాయ పదోన్నతుల్లో బాగంగా రాచర్ల గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతిపై వెళ్లగా ఈ రోజు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు పద్మజ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం శ్రీమతి,పల్లవి,లావణ్య, మహేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన యాదవ మహాసభ, బీసీ సంఘం నాయకులు..





సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక) సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అఖిలభారత యాదవ మహాసభ, బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన ఆకుల జయంత్, అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆడెపు మహేందర్ ను కొత్త బస్టాండ్ లోని అఖిలభారత యాదవ మహాసభ కార్యాలయంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీర వేణి మల్లేష్ యాదవ్ యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు జగ్గాన్ని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు స్వర్గం ప్రసాద్, మాజీ కౌన్సిలర్ నంది శంకర్, వీర వేణి శ్రీనివాస్ యాదవ్, బోనాల రమేష్ యాదవ్, బీ పేట కుమార్ యాదవ్, బండారి లక్ష్మణ్, సిరిసిల్ల బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు తడక కమలాకర్, దుర్గేష్, నల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

### - సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం కారు, బైక్ ఢీ
### - ఇద్దరు యువకులకు గాయాలు

సిరిసిల్ల, ఏప్రిల్ 08,( తెలంగాణ పత్రిక)అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని,అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు



# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్...

ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల లోని ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. ఈవిఎం ల భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేశామన్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత తహసిల్దార్ రామ్మోహన్ ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.



# ఏసీబీకి వలలో జమ్మికుంట ఐకెపి సీసీ సురేష్

### - పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన అవినీతి తిమింగలం..

హుజురాబాద్/ జమ్మికుంట ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏసీబీ డి.ఎస్.పి రమణమూర్తి ఆధ్వర్యంలో ఐకెపిలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ 10000 పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఐకెపి కార్యాలయం కు కూడా అవినీతి మకిలి పట్టింది. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలం లోని ఐకేపీ కార్యాలయంలో పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్వప్న వి ఓ ఏ గా విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జీతం డబ్బులు చెక్కు ఇవ్వాలని అడగగా, 20000 రూపాయలు లంచం ఇస్తే నే నీకు చెక్కు ఇస్తాను, అని అన్నారు అని స్వప్న తెలిపారు. కాగా నాలుగు వేల రూపాయలు ఇచ్చాను,అని వివరించారు. అయినా కూడా 15000 రూపాయలు ఇస్తేనే చెక్ పాస్ చేస్తా అని, లేకపోతే ఇవ్వడం కుదరదు అని సురేష్ అనగానే, నాకు వేరే మార్గం లేక మంగళవారం నాడు 10000 రూపాయలు ఇస్తాను అని చెప్పగా,సురేష్ సరే అన్నారు అని తెలిపారు.వేరే గత్యంతరం లేక ఎసిబి వాళ్లను సంప్రదించడం జరిగింది అని స్వప్న అన్నారు. కాగా కొన్ని గవర్నమెంట్ కార్యాలయలు అక్రమాలకు అడ్డాగా మారాయి. చిన్నస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు పనికో ధర



నిర్ణయించి డబ్బులు దండుకోవడం నిత్యకృత్యంగా మారింది. కానీ ఇ అవినీతి చేప సురేష్ లంచం డిమాండ్ చేయడం తోనే స్వప్న ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, ఇ సురేష్ అవినీతి బండారం బయటపడింది. స్వప్న నుంచి 10 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం నాడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా ఇ అవినీతి తిమింగలం సురేష్ దొరికిపోయారు.

# యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం





### - ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్.
### - కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలు.

హుజురాబాద్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆద్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ..యూత్ కాంగ్రెస్ కార్యాలయం ఏర్పరచిన బుడిగె శ్రీకాంత్ ను మరియు మండల కమిటీని అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఒక కుడి భుజం లాంటిదని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకం అని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా,యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ, జిల్లా కమిటీ బాధ్యులు మరియు నియోజకవర్గ కమిటీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే..

ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక)జగిత్యాల రూరల్గ్రామీణ మండలం అంతర్గాం గ్రామంలో సెర్ప్ ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ ఇంట్లో సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డ్ హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

మెట్టుపల్లి, ఏప్రిల్., 08, ( తెలంగాణ పత్రిక )మెట్టుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు ఆవరణలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ రైతులకు, హమాలీ, చాటా కార్మికులకు ఎండా కాలం దృష్ట్యా ఓ.ఆర్.ఏస్ ప్యాకెట్లు పంచడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యాడ్లు పనిచేసే కార్మికులకు ఎండలో నీ రసించి పోకుండా ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్క కార్మికులు ఎండాకాలం దృశ్య వాడాలని తెలిపారు. కార్యక్రమములో కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షకులు హరికృష్ణ,, హమాలీ అధ్యక్షులు రాజయ్య, చాటా అధ్యక్షులు ఆయిలవ్వ మరియు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గ్రామ గ్రామాన ప్రచారం

**- గాంధీ మార్గంలో ఊరురా పాదయాత్ర.**
**- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.**

హుజురాబాద్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)శ్రీరాములపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టి వాడవాడలా తిరుగుతూజై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డు లో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. శ్రీరాములపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రచారం ప్రారంభించడం జరిగిందన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం.ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని .చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం.గాంధీ మార్గంలో ఊరురా పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేస్తున్నాం.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు.కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని




తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు.మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాందేయ మార్గంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్. పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం వీటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు ,500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మేకల సురేష్,మండల అధ్యక్షులు పెద్ది కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, ఓదెలు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు, సంతోష్ ,పద్మయ, రామస్వామి, రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ అనంతరం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్

ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక)ధర్మపురి మండలంఈ సందర్భంగా గంగాపూర్ గ్రామంలోనీ సామాన్య కుటుంబానికి చెందిన రెంటెం మల్లయ్య నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్నీ మండల నాయకులతో కలిసి తిని మల్లయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని, ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు.పేద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పోషణ పక్వాడ గర్భవతుల ప్రాముఖ్యత..

గొల్లపల్లి ఎప్రిల్ 08(తెలంగాణ పత్రిక) గొల్లపెల్లి మండల%శీ% ఇబ్రహీంనగర్ సెక్టార్ లోని బొంకూరు ఇబ్రహీం నగర్ రాపల్లి వెంగలాపూర్ తిరుమలపూర్ ఇస్రాజ్ పల్లి రాఘవపట్నం నందిపల్లి శంకర్రావుపేట అంగన్వాడి కేంద్రాలలో 1000 రోజుల ప్రాముఖ్యతను గర్భవతులకు బాలింతలకు ఏడు నుంచి రెండు సంవత్సరాల పిల్లల తల్లులకు తెలియజేశారు గర్భవతి దశ నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డ ఎదుగుదల గురించి, గర్భవతుల ఎత్తులను బరువులను



చూడడం జరిగింది మరియు పిల్లల బరువులను ఎత్తులను ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో చూపించుకోవాలని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడి టీచర్లు రాజేశ్వరమ్మ, లక్ష్మి, రమాదేవి ,రాధ, వీ,రమాదేవి ,సుశీల, సరోజన, హేమలత,రజిత ,సత్యమ్మ ,వనిత, విజయ గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది

# ఎస్ఎఫ్ఐ ఐదో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8: మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 27 వరకు ఖమ్మం కేంద్రంగా జరుగనున్న రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాశ్, టౌన్ అధ్యక్షులు ఇసాక్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి 27 వరకు ఖమ్మం కేంద్రంగా ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజుమెంట్ బకాయిలను విడుదల చేసే దిశగా భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించబోతున్నామని తెలియజేయడం జరిగింది ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ప్రతినిధులు 1000 మంది దాకా రానున్నారని కావున ఈ మహాసభలకు అందరూ సహకరించి



జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీజ నాయకులు రాకేష్ చరణ్ అంజి, రాకేష్ వినయ్, రఘు, దుర్గ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని స్కానింగ్ కేంద్రాలను, ఫెర్టిలిటీ కేంద్రాల తనిఖీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8: కరీంనగర్ పట్టణంలోని స్కానింగ్ కేంద్రాలను, ఫెర్టిలిటీ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీం తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలోమంగళవారం తనఖీ చేయడం జరిగింది. అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, అందులో పని చేస్తున్న డాక్టర్స్ క్వాలిఫికేషన్ వెరిఫికేషన్, గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం %-% 1994 రూల్స్ 1996 అమలవుతున్న తీరు, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపే బోర్డులు ప్రదర్శిస్తున్నారా లేదా స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తున్న తీరు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ



ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించడాన్ని పరిశీలించడం జరిగింది ఈ స్కానింగ్ కేంద్రల, ఫెర్టిలిటీ కేంద్రాల యొక్క తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పి.సి.పి.ఎన్.డి.టి ప్రోగ్రామ్ అధికారి డా.సన జవేరియా , ఏఎస్ఐ విజయమణి, రాజగోపాల్ డెమో, రమేశ్ డీఈవో, సూపర్ వైజర్ సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి





వెల్గటూర్ ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున వెల్గటూర్ మండలకేంద్రంలో రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం వెల్గటూర్ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు సుమారు ఇరవై నాలుగు లక్షల గల కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మెరుగు నరేష్, శ్రీకాంత్ రావు, కుసా లక్ష్మణ్, పంజాల తిరుపతి, రాకేష్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తుల ద్విచక్ర వాహనం బైక్ ర్యాలీ కరపత్రాల ఆవిష్కరణ

మెట్టుపల్లి , ఏప్రిల్, 08, ( తెలంగాణ పత్రిక )విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో 09.04.2025 బుధవారము సాయంత్రం నాలుగు గంటలకు మెట్టుపల్లి కాశి బాగ్ హనుమాన్ మందిరం నుండి అయ్యప్ప స్వామి మందిరం వరకు వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ ఉంటుంది. కావున హనుమాన్ దీక్ష సాములు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని మనవి. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, మెట్టుపల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, పట్టణ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, ముక్క నరేష్, గుండు ప్రభాకర్, ఉత్తేజ్ తెలిపారు.





# జిల్లా మానవ హక్కుల కమిటీ వైస్ చైర్మన్ గా పెండ్యాల శశిధర్ రెడ్డి

కరీంనగర్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగల శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చైర్మన్ తలకొక్కుల సదానందం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ గా పెండ్యాల శశిధర్ రెడ్డిని నియమిస్తూ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ సంస్థ విధి విధానాలను గౌరవిస్తూ అన్యాయాలను ఎదుర్కొంటూ సంస్థ మనుగడకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంచ రాంగోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బట్టు సాగర్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షా కారణంగా నష్టపోయిన జొన్న పంట ను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే...



### - నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి వారికి నష్టపరిహారం చెల్లించాలి - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తెలంగాణ-పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 08:-బోథ్,నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గ్రామంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతు వెంకటరమణ జొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే సంబంధిత అధికారి ని పిలిచి వారితో మాట్లాడి నష్టపోయిన రైతులను తగిన న్యాయం చేయాలని నష్టపోయిన పంటల డాటాను తనకు అందించాలని సూచించారు.



# ఢిల్లీ నుండి వచ్చిన దూత మన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్

### - తెలంగాణ రాష్ట్రాన్ని రాహుల్ గాంధీ పాదాలదగ్గర పెట్టారు
### - డమ్మీ సి.ఎం రేవంత్ రెడ్డిబిఒరిజినల్ సి.ఎం మీనాక్షి నటరాజన్ అలా ఉంది తెలంగాణ పరిస్థితి
### -మీడియా సమావేశంలో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- ఎందరో త్యాగధనుల ఫలితం మన ఈ తెలంగాణ రాష్ట్రం అలాంటిది ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలని కాంగ్రెస్ పార్టీ నయవంచక పాలన చేస్తోంది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆమె ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని బట్టి రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్పారు. కానీ ఆమె మాట తప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకంగా సచివాలయానికి రావడం వెనక రాహుల్ గాంధీ ఆదేశాలు ఉన్నాయని తేలిపోయిందన్నారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ లోనే తన నివాసంలో ఉంటే మీనాక్షి నటరాజన్ మాత్రం ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి రివ్యూ చేయడాన్ని బట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇక ఒట్టి కోరలు లేని పాము అని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తమ విధానమంటున్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని కార్యక్రమాలను నిర్వహిస్తూ, పాదయాత్రలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. రాజ్యాంగ పరిరక్షణ విధానం ఓ నినాదంగానే మిగిలిపోయిందని. అది ఆచరణలో శూన్యమని మీనాక్షి నటరాజ్ నిరూపించారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జులుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, గులామం నబీ ఆజాద్, వీరప్ప మొయిలీ, వయలార్ రవి వంటి నేతలు ఏనాడు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదు కానీ ఇప్పుడు మీనాక్షి నటరాజన్ దాన్ని నిజం చేస్తున్నారని తెలంగాణ ప్రజలకి తెలుస్తోందని తెలిపారు. గతంలో ప్రధానిగా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న రాజీవ్ గాంధీ అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న అంజయ్యను ఎయిరుపోర్టులో అవమానించారు. తండ్రి రాజీవ్ గాంధీ బాటలోనే కుమారుడు రాహుల్ గాంధీ నడుస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సర్కారును రాహుల్ గాంధీ రిమోట్ కంట్రోల్ ద్వారా నడిపించాలనుకుంటున్నారు. డీఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారు.



ఇపుడు డమ్మీ సీఎంగా మిగిలిపోయిన రేవంత్ రెడ్డి త్వరలోనే మాజీ సీఎంగా మారతాడు అని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుందని జోష్యం చెప్పారు. తెలంగాణ సకల జనులు కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చులకన చేస్తోందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మార్పు వస్తుందన్నారు. ఇదేనా మార్పు, రిమోట్ కంట్రోల్ పాలనేనా మార్పు అని ఏద్దేవ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, పద్మాకర్, సత్యం చంద్రకాంత్ , ముత్యం రెడ్డి, జమాల్, విలాస్, విజయ్,తిరుమల చారి , ముత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా షీటీం మరియు భరోసా సిబ్బంది ద్వారా విద్యార్థులకి అవగాహన

### - ఎలాంటి చిన్నపాటి ఇబ్బంది అనిపించినా.. అనుమానాస్పదంగ ఎవరూ కనిపించినా 100 కి కాల్ చేయాలి
### - విద్యార్థులు చెప్పిన ఏదైనా అంశాన్ని టీచర్స్ తప్పకుండా నమ్మి వింటే తప్ప ఎలాంటి ఇబ్బందులు ఉండవు
### -షీటీం ఎస్సై పెర్సిస్బిభరోసా టీంబి పోలీసులు

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం జామ్ లో ఉన్న టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలికల పాఠశాలలో షీటీం వారితో కలసి మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు మానవ అక్రమ రవాణా గురించి, ఈవ్ టీజింగ్, పోక్సో వంటి నేరాలపై అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ పెర్సిస్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఫోన్లు ఎక్కువగా వాడకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో



ఉంటామని అన్నారు. పాఠశాలలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు.పఔవిద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. మీ విద్యాసంస్థ పరిసరాల్లో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. భద్రతాపరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు నమ్మవద్దని, మీ విద్యాసంస్థ లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో



పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్, జిల్లా షి టీమ్ ఇంచార్జ్ మహిళా ఎస్ఐ పెర్సిస్ మరియు షి టీమ్ సిబ్బంది రాధిక , రజిత, భరోసా సిబ్బంది సుకన్య, ఉమా భారతి. మరియు పాఠశాల 393 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నంబాల గ్రామంలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 దండేపల్లి దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో పోచమ్మ వీధిలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు ముందే ఎండాకాలం నీరు అందక ప్రజలు ఇబ్బంది పడతారని వీధి ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఇలాంటివి మళ్లీ పునారవతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,,

## మాజీ ఎమ్మెల్యే ఓదన్న ఆరోగ్యం బాగుపడాలని ప్రత్యేక పూజలు



మందమర్రి టౌన్ ఏప్రిల్ 0 8 (తెలంగాణ పత్రిక)మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రాంతంలో బస్టాండ్ ఏరియా లోని అభయ ఆంజనేయ స్వామి గుడి లో ఎమ్మెల్యే మాజీ విప్ నల్లాల ఓదెలు ఆరోగ్యం మెరుగుపడాలని కోరుతూ మంగళవారం రోజున స్థానిక అభయాంజనేయ స్వామి మారుతి నగర్ మందమర్రి బస్టాండ్. ఆలయంలో కాంగ్రెస్ నాయకుడు ఏటూరి సత్యనారాయణ మాజీ మా మాజీ విప్ మాజీ ఎమ్మెల్యే ఓదన్న ఆరోగ్యంగా మహామృత్యుంజయుడు గా తిరిగి రావాలని. అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.భక్తులకు. ఓదన్న అభిమానులు తీర్థప్రసాదాలను స్వీకరించి మాజీ ఎమ్మెల్యే కోలుకోవాలని వేడుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొద్దిరోజుల నుంచి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ ఉన్నాడు. అరోగ్యం తొందరగా బాగా పాడాలని అభిమానులు కార్యకర్తలు భగవంతుని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరి సత్యనారాయణ తో పాటు ఓదన్న అభిమానులు. ఆ ఏరియా ప్రజలు పెద్దలు అందరూ పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ది చేకూరుతుంది

### - రేషన్ సన్నబియ్యపు ఆహారాన్ని తింటూ సంతోషంగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్
### - గ్రామస్థులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు చేసుకోండి
### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం



తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్,



అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 12న పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- ఆదిలాబాద్ సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మొదటిసారిగా ఈనెల 12న నిర్వహిస్తున్నామని పూర్వ విద్యార్థుల సంఘ ప్రధాన కార్యదర్శి బూర ఉమాశంకర్ తెలిపారు. ఈ సమ్మేళణానికి 1980 సంవత్సరం నుండి ఆదిలాబాద్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ఐస్క్రీం షాపు ఓనర్ కు 2 రోజుల జైలు శిక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8 సమయం దాటిన తరువాత కూడా షాపు తెరిచిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి నూర్జహాన్ మంగళవారం తీర్పు చెప్పారని నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని దేవీ రోడ్లో ఐస్ క్రీం షాప్ యజమాని ఈ నెల 6న రాత్రి వేళ సమయం దాటిన తరువాత కూడా షాపు తెరిచి ఉంచారు. అతన్ని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టినట్లు వివరించారు.

# కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా...



## - తరుగు లేకుండా ధ్యానం కొనుగోలు చేయాలని డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8.కోటగిరి మండల కేంద్రంలోని రైతులు వివిధ గ్రామాల రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా ధ్యానం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... గత ఖరీఫ్ సీజన్ లో క్వింటకు కిలో తరుగు తీయగా రబీ సీజన్ లో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 40 కిలోల బస్తాకు 41 కిలో 500 నుండి 650 గ్రాముల వరకు అధిక కాటా పెట్టడం ద్వారా క్వింటాకు రెండున్నర కిలోల తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎంఆర్ఓ సమక్షంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏముల నవీన్, మామిడి శ్రీనివాస్, కర్నె గజేందర్, పాకాల సాయిలు, ఏడ్దేడి పోశెట్టి,మామిడి సాయిప్రసాద్, కాశీరామ్, తెల్ల శ్యామ్ సుందర్,ఏలుట్ల గజేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





ఎల్లారెడ్డి, ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు తిర్మన్ పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు ఏఎంసి చైర్మెన్ సంగ్యానాయక్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి,అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు.రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం క్లస్టర్ లక్ష్మన్,మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,సహకార సంఘం వైస్ చైర్మన్ సంఘవ్వ,సీఈఓ విగ్నేష్ గౌడ్,ఏఈఓ కవిత,డైరెక్టర్లు బాల్ రెడ్డి,భాభాయ్య,నర్సారెడ్డి,నారాయణ,వెంకట్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రాజిరెడ్డి,రాజయ్య,అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# నగర పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి...

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8 నిజామాబాద్ నాందేవాడ, హమాల్ వాడి 35,36 డివిజన్లో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషన్ కి పలు సూచనలు చేయడం జరిగింది. నగరంలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని ఇందూర్ కార్పొరేషన్ ను పారిశుధ్యంలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే విదంగా మున్సిపల్ అధికారులు అండ్ సిబ్బంది బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. నగరంలో వీధి ద్విపాలు కోరత పెద్దమొత్తంలో ఉందని వీలైనంత త్వరగా నగరంలో వీధి ద్విపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నాందేవాడ, హమాల్ వాడి 35,36 డివిజన్లో ఉన్న



పట్టణపకృతి వనాలు ఆధ్వణమైన స్థితిలో ఉన్నాయని వాటిని సుందరికరణ చేసి పార్క్ నిర్మాణం చేసి నగర వాసులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని సూచించారు. నగర వాసులకు మౌలిక సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్, డిప్యూటీ ఈ ఈ సుదర్శన్ రెడ్డి, షాజీద్ అలీ, ఎ ఈ పావని, తాజా మాజీ కార్పొరేటర్స్ ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు చేర్చాలి
## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధర్పల్లి మండలం హొన్నాజీపేట్, ధర్పల్లి, సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారు, రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్తున్నాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలీపర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున జాప్యానికి తావు లేకుండా కొనుగోళ్లను వేగంగా చేపట్టాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అవసరమైతే హామీలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం రవాణాకు



సరిపడా లారీలను సమకూరుస్తామని తెలిపారు. 17శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని హితవు పలికారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యాన్ని వెంటవెంటనే అన్ లోడ్ చేసుకుంటున్నారా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ట్రక్ షీట్లు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలకు అందించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.



కాగా, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, వీటిలో 250 వరకు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణ కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మానాల పుట్టిన రోజు వేడుకలు...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి (స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ యూనియన్ లిమిటెడ్ చైర్మన్) పుట్టినరోజు సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంభుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, మల్లిక, అపర్ణ, బీసీ సెల్ అధ్యక్షులు రాజ నరేంద్ర గౌడ్, మాజీ కార్పొరేటర్ కేశ మహేష్ వాళ్లతో కలిసి తో కలిసి జిల్లా కాంగ్రెస్ భవన్ లో కేక్ కట్ చేశారు. అనంతరం రామర్తి గోపి, వరదబట్టు వేణు రాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నిబద్ధతతో పనిచేసే అధిష్టానం దృష్టిలో సమర్థవంతమైన నాయకుడిగా పేరు సంపాదించాడని అన్నారు. అంతేకాకుండా ఇటు కార్యకర్తల పట్ల ఎల్లవేళలా బాధ్యతతో వ్యవహరిస్తూ కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చిన వారి వెన్నంటే ఉంటూ ఎల్లవేళలా వారిని ప్రోత్సహిస్తూ జిల్లాలో పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని పార్టీని ముందుండి పంచాడని అన్నారు. భవిష్యత్తులో మానాల మోహన్ రెడ్డి మరింత ఉన్నత స్థానంలో ఉండాలని దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం వరద బట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ గడుగు రోహిత్, నగర మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం



సమక్షంలో రెడ్ క్రాస్ సొసైటీలో మానాల మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల చేత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గడుగు రోహిత్ ప్రీతం, వేణు రాజ్ మాట్లాడుతూ మానాల అడవుల్లో మారుమూల ప్రాంతంలో పుట్టి నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర సొసైటీ యూనియన్ చైర్మన్ వరకు సాగిన మోహన్ రెడ్డి ప్రయాణం మాలాంటి యువ నాయకులందరికీ ఆదర్శమని అన్నారు. మారుమూల పల్లెలో పుట్టి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదగడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదని ఎంతో కృషి పట్టుదల ప్రజలకు సేవ చేయాలనే జిజ్ఞాస ఉంటే తప్ప ఈ స్థాయికి రారని అన్నారు. నూతనంగా రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకునే యువ నాయకులకు మానాల మోహన్ రెడ్డి ప్రస్థానం ఒక పుస్తకం



వంటిదని, అధిష్టానం ఎలాంటి పని అప్పచెప్పిన యువకుడిలా ముందుండి పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వర్తించి మంచి పేరు సంపాదించి మాలాంటి యువ నాయకులకు ఎల్లవేళలా స్ఫూర్తిదాయకంగా మానాల మోహన్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. మానాల మోహన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని భవిష్యత్తులో ఆయన తప్పకుండా చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తారని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు సాయి కిరణ్, హరీష్, పోచమ్మ గల్లి శివ, మాధవ్, కౌశిక్, నరందీప్, సిల్క్ శివ, 50 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ అవిన్, శోభన్, కిషోర్, భీమ్గల్ శేఖర్, నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధులు బహిష్కరణ...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు డిమాండ్నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8 హైదరాబాద్ లోనినాంపల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ న్యాయవాది మొహమ్మద్ ముత్తభ అలి పై దాడిని నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాది మహమ్మద్ ముత్తబా అలి పై దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందుకు నిరసనగా తమ విధులను బహిష్కరించినట్లు పేర్కొన్నారు. న్యాయవాది ముత్తబ్బ అలిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. న్యాయవాదుల ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టం తేవడానికి సహకరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావ్, ఉపాధ్యక్షులు పెండం రాజు, సంయుక్త కార్యదర్శి




దొంన్పాల్ సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, న్యాయవాదులు అయ్యూబ్ విఘ్నేష్, పడేగేల వెంకటేశ్వర్, బిట్లా రవి, శ్రీధర్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులకు ఉరిశిక్ష..

తెలంగాణ పత్రిక బ్యూరో,ఏప్రిల్ 8: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18మంది మృతి, 130మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఎన్ఐఏ ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# యువత ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్.. బ్యాన్ చేసినా భయపడని భూతం..!



**తెలంగాణ పత్రిక బ్యూరో ఏప్రిల్ 08**

అభిమానుల ప్రాణాలు తీస్తున్న స్టార్లు,విచ్చల విడిగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం మనుషుల ఉసురు తీసు కుంటుంది. ఈ సైతాన్‌ని అందంగా తయారు చేసి తమ అభిమాన తారలే వాళ్ల అభిమానుల ప్రాణా లపై ఉసిగొల్పుతున్నారు. ఒక మనిషికి ముఖ్యంగా తమను అభిమానించే వాళ్ల ప్రాణాలను తీసేంత రాక్షసత్వం ఎక్కడి నుంచి వస్తుంది? అంత రాక్షసత్వానికి పాల్పడిన చాలా నార్మ ల్‌గా ఎందుకు నవ్వుతున్న మొహంతో కనిపిస్తున్నారు? ఇన్ఫ్లుయెన్సర్ అంటే మరణాన్ని ఇన్ఫ్లుయెన్స్ చేయడమా? నిజంగానే వాళ్లకు బెట్టింగ్ యాప్స్‌పై అవగాహనా లేకుండానే ఒప్పందాలు, ప్రమోషన్స్ చేశారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఏమో గాని,చనిపోయిన ప్రాణాలకు సమాధానమైతే ఇన్ఫ్లు యెన్సర్లు, మేధావులు, మానసిక వైద్య నిపుణులు ఎవ్వరు ఇవ్వలేరు.

**బ్యాన్ చేసినా భయపడని భూతం!**

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రభుత్వాలు చాలా కాలం క్రితమే బ్యాన్ చేశాయి. తెలుగు రాష్ట్రా ల్లోని ఐపీవో అడ్రెస్సుల్లో ఈ యాప్స్ యాక్సెస్ కాలేవు. కానీ ఏపీ, తెలంగాణాలో రోజు అనేక యాప్స్ ద్వారా కొన్ని లక్షల కోట్ల బెట్టింగ్ నడుస్తుంది. అయితే యాక్సెస్ కానివి కేవలం ప్రభుత్వ పర్మిషన్ ఉన్నా యాప్స్ మాత్రమే. వీటిలో లిమిటెడ్ గానే బెట్టింగ్ చేసే అవకాశ ముంటుంది.

వీటికే ప్రముఖ క్రికెటర్లు బ్రాండ్ అంబాసి డర్లుగా కొనసాగుతున్నారు. కానీ రాష్ట్రంలో నడుస్తున్నాయన్ని ఇల్లీగల్ యాప్స్ మాత్రమే. ఇవి యాప్ రూపంలో ప్లేస్టోర్‌లో కనిపించిన వెబ్ సైట్‌కి రీ డైరెక్ట్ అవుతుంటాయి. బాధ్యత ఎవరిదో ఎవరికీ తెలుసు, జియో మేనియా తర్వాత స్మార్ట్ ఫోన్ల వాడకం మితి మీరిపోయింది,ప్రతి ఇంట్లో 3-5 స్మార్ట్ ఫోన్లు ఫుల్ నెట్ బ్యాలె న్స్‌తో పిల్లలకి ఇస్తున్నారు పేరెంట్స్‌దే నేరమని కొందరు విజ్ఞాన ప్రదర్శనలు చేస్తుంటారు. స్మార్ట్ ఫోన్లు,జియో మేనియా క్రియేట్ చేసింది పేరెంట్స్ కాదు వారికి మార్కెట్‌ని వ్యవస్థ పోకడలను రెస్ట్రిక్ట్ చేసేంత కెపాసిటీ లేదు.

## బీజేపీ, కాంగ్రెస్‌లకు ఫ్రుడెంట్ ట్రస్ట్ రూ.880 కోట్ల విరాళాలు..

### ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్.. కింగ్ మేకర్ - ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్.. ఎవరిది..?

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 08:**

2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో అత్యధిక విరాళాలు ఏరాజకీయ పార్టీకి వచ్చాయో తెలుసా? ఆర్థిక సంవత్సరంలో కమల దళానికి ఏకంగా రూ. 2,243 కోట్లకుపైగా డొనేషన్లు అందాయి. రెండో స్థానంలో నిలిచిన కాంగ్రెస్‌కు రూ. 281.48 కోట్ల విరాళాలు వచ్చాయి. బీజేపీ ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నందున దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీల నుంచి పెద్ద మొత్తంలోనే విరాళాలను సేకరించగలిగింది. బీజేపీకి మొత్తం రూ. 2,243 కోట్ల డొనేషన్లు రాగా,వీటిలో రూ. 2,064.58 కోట్లు కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచే సమకూరడం గమనార్హం. కాంగ్రెస్‌కు మొత్తం రూ. 281.48కోట్ల విరాళాలు రాగా, వాటిలోరూ. 190.3263 కోట్లు కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచే వచ్చాయి. అంటే ఈ రెండు పార్టీలకు కార్పొరేట్ కంపెనీలే ప్రధాన ఆర్థిక వనరులుగా ఉన్నాయి. 2022-23లో కాంగ్రెస్‌కు రూ. 79.924 కోట్ల విరాళాలు రాగా, 2023-24లో రూ. 281.48 కోట్ల డొనేషన్లు వచ్చాయి. అంటే హస్తం పార్టీ విరాళాలు 252.18 శాతం మేర పెరిగాయి.

**ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్.. కింగ్ మేకర్**

ప్రాచీన భారత రాజకీయాలను మనం పరిశీలిస్తే చాణక్యుడు కింగ్ మేకర్(ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్)చంద్రగుప్త మౌర్యుడు కింగ్. ఇప్పుడు ఎలక్టోరల్ ట్రస్టులు కింగ్ మేకర్ తరహా పాత్రను పోషిస్తున్నాయని రాజకీయ పండితులు అంటున్నారు. ఈ విభాగంలో మన దేశంలోనే నంబర్1స్థానంలో ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ ఉంది. 2023-24లో ఈ ట్రస్ట్ బీజేపీ,కాంగ్రెస్‌లకు కలిపిరూ. 880 కోట్ల విరాళాలు ఇచ్చింది. దీన్నిబట్టి ఈ ట్రస్టులో ఎంత పెద్ద కంపెనీలు ఉన్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ట్రస్ట్ బీజేపీకి రూ. 723.675 కోట్లు,కాంగ్రెస్




కు రూ. 156.4025 కోట్లు విరాళంగా ఇచ్చింది. కాంగ్రెస్ మొత్తం విరాళాల్లో సగం ఈ ట్రస్టు నుంచి అందినవే.

**ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్.. ఎవరిది ?**

ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ పాతదే. ఇది చాలా దశాబ్దాలుగా ఉనికిలో ఉంది. ఈ ట్రస్టు పాత పేరు.సత్య ఎలక్టోరల్ ట్రస్ట్. ఇందులోని మెజారిటీ కంపెనీలు భారతీ ఎయిర్ టెల్ గ్రూపువే. ప్రతీసారి ఎన్నికల సమయంలో ఈ ట్రస్టు నుంచి భారత్‌లోని అన్ని ప్రధాన జాతీయ పార్టీలకు విరాళాలు అందుతుంటాయి. అధికారంలో ఉన్న పార్టీకి అత్యధిక విరాళాలను అందించడం అనేది సర్వసాధారణం. 2023-2024లోనూ అదే జరిగింది.

పైన మీరు లెక్కలు చూడొచ్చు. ఫ్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌లో భారతీ ఎయిర్ టెల్, ప్రముఖ గేమింగ్ కంపెనీ ఫ్యూచర్ గేమింగ్ అండ్ హెూటల్ సర్వీసెస్, హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇన్‌ఫ్రా, ఫిలిప్స్ కార్బన్ బ్లాక్, ఇండియా సిమెంట్స్, ఎల్అండ్‌టీ, ఎంఆర్‌ఎఫ్, ఎమ్మార్, వాల్ మార్ట్, ఎంఫసిస్, టైమ్స్ మీడియా, కిశోర్ బియానీకి చెందిన ఫ్యూచర్ రీటైల్‌లు ఉన్నాయి.

# షుగర్.. టెర్రర్!




ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో.. మధుమేహం ముందు వరుసలో ఉన్నది. వయసు, లింగభేదం లేకుండా ఈ వ్యాధి అందర్నీ ఇబ్బంది పెడుతున్నది. అయితే.. గర్భిణుల్లో షుగర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నదని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెస్టేషనల్ డయాబెటిస్.. తల్లితోపాటు బిడ్డకూ హాని కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే.. ఆరోగ్యవంతమైన, పండంటి బిడ్డలకు జన్మనివ్వొచ్చని చెబుతున్నారు.

సాధారణ మహి ళలతో పోలిస్తే.. గర్భిణుల్లో ఇన్సులిన్‌కు ప్రతికూల హార్మోన్లు (కార్టి సోల్),మాయకు సంబంధించిన హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయట. ఫలితంగా ఇన్సులిన్ సామర్థ్యం తగ్గి.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయట.

దీనిని నిర్లక్ష్యం చేస్తే.. తల్లికి ఇబ్బంది కలగడంతోపాటు పిండం ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ముదిరితే.. పిండం అవయవాల తయారీ మందగిస్తుందనీ, పుట్టిన తర్వాత గుండె, ఊపిరితిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందనీ చెబుతున్నారు.

దీనినుంచి బయటపడాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారం విషయంలో నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రక్తంలో గ్లూకోజ్ మోతాదును పరీక్షించుకుంటూ.. వైద్యుల సలహామేరకు మందులు వాడాలని అంటున్నారు.

# పిల్లల్లో చదవడం పై ఆసక్తి పెంచడం ఎలా?



చదవడం అనేది మన జీవితం లోని ముఖ్యమైన భాగం. చాలా మంది పిల్లలు చదవడం పై ఆసక్తి కోల్పోతున్నారు. ఇది వారి అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. చదవడం లో ఆసక్తి పెంచడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. పిల్లలు చదవడానికి సరైన పుస్తకాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. వారికి ఆసక్తి కలిగించే కథలు, కామిక్ బుక్స్, లేదా సరదా మరియు సులభంగా చదవగలిగే పుస్తకాలను ఇవ్వడం వల్ల వారు చదవడానికి ఆసక్తి పెరుగుతుంది. పిల్లలు వారి ఆసక్తికి అనుగుణంగా పుస్తకాలు ఎంచుకోడం వల్ల చదవడం మరింత సుఖంగా మారుతుంది. పిల్లలతో కలిసి చదవడం. పిల్లలు తమ తల్లిదండ్రుల లేదా పెద్దలతో కలిసి పుస్తకాలు చదివే సామర్థ్యాన్ని పెంచుతారు. వారు పుస్తకంలో ఉన్న కథల గురించి మాట్లాడడం, ప్రశ్నలు అడగడం, భావాలను పంచుకోవడం ద్వారా చదవడానికి ఆసక్తి పెరుగుతుంది. చదవడానికి ఒక ప్రత్యేక సమయం ఏర్పాటు చేయడం. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించడం. పిల్లలు ఇ-బుక్స్, ఆడియో బుక్స్ లేదా వీడియోలు ద్వారా కథలు వినడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇది వారిచదవడంపై ఆసక్తిని పెంచే ఒక మార్గం. పిల్లలకు ప్రతిభా వంతమైన విజయం కోసం ప్రోత్సాహం ఇవ్వడం చాలా ముఖ్యం చదవడం ద్వారా వారు మంచి నైపుణ్యాలను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

ప్రతి రోజు ఒక స్థిరమైన సమయాన్ని నిర్ణయించు కుని ఆ సమయంలో పిల్లలు పుస్తకాలు చదవాలి. ఈ అలవాటు వారిలో చదవడానికిసంబంధించిన ఆసక్తిని పెంచుతుంది. చదవడం ద్వారావారు మంచి నైపుణ్యాలను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు. ఈ విధంగా, పిల్లల్లో చదవడంపై ఆసక్తి పెంచవచ్చు.

## కోడిగుడ్డు ధర 21 వేలు!

### వేలంలో పోటీ పడి మరీ కొనుగోలు



లండన్, : సాధారణంగా ఓ కోడిగుడ్డు ధర రూ. 6-7 ఉంటుంది. అయితే,యూకేలో మాత్రం ఓ కోడిగుడ్డు ఏకంగా రూ. 21 వేలకు అమ్ముడుపోయింది. పైగా దీనిని కొనేందుకు ఔత్సాహికులు పోటీ పడ్డారు. అండాకారంలో ఉండే సాధారణ కోడిగుడ్లకు భిన్నంగా గుండ్రంగా ఉండటమే ఈ కోడిగుడ్డు ప్రత్యేకత. ఏమాత్రం తేడా లేకుండా, పూర్తి గుండ్రంగా ఉండే కోడిగుడ్లు చాలా అరుదుగా కనిపిస్తాయని, వంద కోట్ల గుడ్లలో ఒకటి ఇలా ఉంటుందని చెప్తున్నారు. బెర్క్‌షైర్‌కు చెందిన ఎడ్ పౌనెల్ అనే వ్యక్తి మొదట దీన్ని ఒక పబ్‌లో సుమారు రూ. 16 వేలకు కొన్నారు. అయితే, అరుదైన ఈ గుడ్డును దాతృత్వ వేలం కోసం వినియోగించాలని నిర్ణయించి ఇవెంటస్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు. ఈ ఫౌండేషన్ నిర్వహించిన వేలంలోనే అసాధారణ రీతిలో రూ. 21 వేలకు ఈ కోడిగుడ్డు అమ్ముడుపోయింది.

# తగ్గుతున్న ప్రాతినిధ్యం



భారతీయకార్పొరేట్ కంపెనీల్లో మహిళా డైరెక్టర్ల ప్రాతినిధ్యం తగ్గుతున్నదట. నిఫ్టీలో లిస్ట్ అయిన టాప్-100 కంపెనీల్లోని ఐదు శాతం సంస్థల్లో ఇప్పటికీ మహిళా ఇండిపెండెంట్ డైరెక్టర్లు లేరట. కార్పొరేట్ గవర్నెన్స్ సర్వే సంస్థ.. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం.. ఈ విషయాన్ని బయట పెట్టింది. గత మూడేళ్లుగా ఈ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నదనీ, అదే సమయంలో ఇండిపెండెంట్ డైరెక్టర్ల సంఖ్య పెరుగుతున్నదని వెల్లడించింది. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' సర్వే ప్రకారం.. భారతీయ కార్పొరేట్ సంస్థల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య.. 2021లో 57 ఉండగా.. 2022లో 56కు, 2023లో 54కు,2024లో 53కు పడిపోయింది. అయితే,మొత్తం డైరెక్టర్ల శాతంలో మహిళా డైరెక్టర్ల సగటు మాత్రం అలాగే (20 శాతం) ఉంది.

మహిళా స్వతంత్ర డైరెక్టర్లు మాత్రం.. 2021లో 101 మంది ఉండగా.. 2022లో 133, 2023లో 139, 2024లో 147కు పెరిగారు. కార్పొరేట్ కార్యాల యాల్లో సమర్థులైన మహిళలను గుర్తించడం, వారికి వృత్తిపరమైన పురోగతిని కల్పించినప్పుడే ఆయా సంస్థల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని ఈ సర్వే చెబుతున్నది. అదే సమయంలో చైర్‌పర్సన్/ఎండీలుగా ఎదగడానికి, వివిధ బోర్డుల కమిటీలలో చేరి, వాటికి అధ్యక్షత వహించడంపైనా మహిళా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని సూచిస్తున్నది.

## కొత్త ఏడాదికి కమలానికి కొత్త అధ్యక్షుడు..?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కం ఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించను న్నట్లు తెలుస్తోంది. అయితే అ ంతర్గత చర్చల్లో రోజుకో సీని యర్ నేత పేరుతెరపైకి వస్తు న్నా..ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలు న్నట్లు ప్ర చారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మా త్రం అనూహ్యంగా కొత్త నేత కూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్నాయి. పాత, కొత్త నేతల పంచాయతీలతో రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిందట. తాము అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరమని భావిస్తున్న పార్టీ పెద్దలు.. ఆ దిశగా కొత్త అధ్యక్షుడికి బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నారంట. అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే ఢిల్లీ పెద్దలు పట్టం కట్టబోతున్నారంట.. పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతో పాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశంఎక్కువగా ఉందంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యే లు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్టానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి.

## మోక్షజ్ఞ డెబ్యూ మూవీకి డైరెక్టర్ ఛేంజ్



నందమూరి బాలకృష్ణ వారసుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న నందమూరి మోక్షజ్ఞ తేజ డెబ్యూ సినిమా గురించి ఇటీవల పలు రూమర్లు సంచలనం రేపుతున్నాయి. ప్రారంభంలో, మోక్షజ్ఞ తేజ మొదటి సినిమా కోసం ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారని వార్తలు వచ్చాయి. కానీ,తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్టు ఇప్పుడు వాయిదా పడింది. ఆపిన ప్రాజెక్టుతో సంబంధం ఉన్న పుకార్లు నిజం కాదని, దీని పట్ల క్లారిటీ ఇచ్చారు ప్రొడక్షన్ హౌస్. అలాగే, కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ లోని కొంతమంది వర్గాల్లో నాగ్ అశ్విన్, "కల్కి" సినిమా ప్యాట్‌లో ఉన్నాడు. అందువల్ల, మోక్షజ్ఞ తేజ మొదటి చిత్రానికి ఆయన దర్శకత్వం వహిస్తారని కూడా ప్రచారం జరిగింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

### సామాజిక సంఘీభావ నిధి సేకరణ

# కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధపడాలి



సదాశివపేట, ఏప్రిల్ 8, ( తెలంగాణ పత్రిక) సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సమాజంలో అంటరానితనము కుల వివక్షత సామాజిక పీడన పెద్ద ఎత్తున కార్మికుల పైన కూడా ప్రభావం ఉందని కార్మికులను ఐక్యం ఖాళీయకుండా కులము మతము పనిచేస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా నిలబడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వీ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సదాశివపేట పట్టణంలో సామాజిక సంఘీభావనది వసూలు చేయడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు పనిచేసే ప్రాంతంలో కూడా వివక్షకు గురి అవుతున్నారు అని అన్నారు. పెట్టుబడిదారుల సంక్షేమం లాభాల కోసమే కార్మికుల మధ్య కులం మతం ప్రాంతం అనే విభేదాలు సృష్టించి పెట్టుబడుదారులు లాభపడుతున్నారు అన్నారు. సమాజంలో స్వాతంత్రం వచ్చి అనేక సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా వివక్ష అనేక రూపాల్లో కనిపిస్తుంది అన్నారు ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మన భారతదేశంలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. సిఐటియు సంఘం కార్మికుల సంక్షేమం హక్కుల కోసం పోరాడుతుంది సామాజిక అంశాల పట్ల కూడా శక్తి మేరకు కృషి చేస్తుంది అన్నారు ఈ నెల ఆరవ తేదీ నుండి 14వ తేదీ వరకు సామాజిక వారోత్సవాల కార్యక్రమం సిఐటియు నిర్వహిస్తుంది అన్నారు. సామాజిక అంశాల పట్ల పోరాడే సామాజిక సంఘాలకు సిఐటియు తన కర్తవ్యం గా కార్మికుల దగ్గర నుండి విరాళాలు సేకరించి సామాజిక సంఘాలకు అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసింహులు రాజు కృష్ణమూర్తి సుధాకర్ అక్షరం గౌడ్ వెంకటేష్ హాజీ భూషణం శేషం తదితరులు పాల్గొన్నారు

# హత్య చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

### డిఎస్పి రామ్మోహన్ రెడ్డి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 8)జహీరాబాద్ నియోజకవర్గం మొగడంపల్లి మండల్ ధనశ్రీ గ్రామంలో హత్య చేసిన ఇద్దరు నిందితులను అనతి కాలంలోనే పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు మంగళవారం నాడు చిరాకుపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొగుడంపల్లి మండలము ధనసిరి గ్రామానికి చెందిన అబ్బాస్ అలీని అదే గ్రామానికి చెందిన మహతాబ్ బిస్తీ ఖలీల్ షా ఇద్దరు కలిసి ఫామ్ హౌస్ లో క్రూరంగా కత్తులతో పొడిచి చంపారని ఆయన తెలిపారు. హత్య చేసిన అనంతరం వారు పారిపోతూ మార్గమధ్యలో అదే గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తిని ఎయిర్ పిస్టల్ కత్తులతో బెదిరించి షహీన్ మోటార్ సైకిల్ ను లాక్కొని పరారయ్యారన్నారు ఈనెల 6న హత్య జరగగా 8 తారీఖున నిందితులను పుకాట్ నగర్ జహీరాబాద్ ప్రాంతంలో తమ సిబ్బంది వల పని పట్టుకున్నారని తెలిపారు. నేరస్తులను విచారించి రిమాండ్ కు తరలించామన్నారు నేరస్తుని తల్లికి అనవసరంగా ఫోన్ చేసి విసిగిస్తుండడంతో ఆమె తన కుమారుడైన మహతాబ్ కు చెప్పడంతో



ఆయన పలుమార్లు మందలించినప్పటికీ వీరు మారకపోవడంతో ఈ హత్య చేసినట్లు డిఎస్పీ తెలిపారు నిందితుల నుండి రెండు ద్విచక్ర వాహనాలు ఎయిర్ గన్ కత్తులు సెల్ఫోన్ స్వాధీనపరచుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.నిందితులను పట్టుకునేందుకు జహీరాబాద్ పట్టణ వలయా అధికారి ఎస్ శివలింగం చిరాక్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ నర్సింలు సిబ్బంది ఆనంద్ లతోపాటు మునిపల్లి చెందిన ఒక హెూంగార్డు కూడా కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు కాలంలోనే ఈ కేసును చేదించి నిందితులను పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన సిబ్బందిని ఆయన అభినందించారు

# మహిళల రక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించిన పోలీసులు




వర్గల్, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక):వర్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం మహిళా రక్షణ అంశాలపై పోలీసులు అవగాహనా కల్పించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ వంటి పలు అంశాలపై పోలీసులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా, అందుబాటులో ఉంటామని మహిళల భద్రత తమ ముఖ్య బాధ్యత అని పోలీసులు తెలిపారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను, మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలపాలని సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, ప్రిన్సిపల్ వెంకటేశం గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగం మనకు కనబడకుండానే

# మన హక్కులను రక్షిస్తున్న మహా గ్రంథం

### మాజీ మంత్రి జహీరాబాద్ నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 8)ఏఐసీసీ పిసిసి ఆదేశాల మేరకు మొగుడంపల్లి మండలంలోని సజ్జరావు తండాలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనాలక్ష్మి మరియు మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శ%శీ%గా నిలిచిన గొప్ప రాజ్యాంగం అని దానిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అది మనందరి బాధ్యత అని వ్యాఖ్యానించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ.గుండా రెడ్డి మాజీ



ఆత్మ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ మాజీ సర్పంచులు అర్షద్ పటేల్ మల్లికార్జున్ చందర్ నాయక్ గోపాల్ నాయక్ గారు శంకర్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తతిధురులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ పేద వర్గాలకు ఒక వరం లాంటిది


### - రూ.13465 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం - ప్రతి పేదోడు కన్న కలలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం - డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ సంక్షేమ పథకం కాదని, పేద వర్గాలకు ఒక వరం లాంటిదని సిద్దిపేట డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ లోని మాజీ వార్డు సభ్యులు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ గృహంలో రేషన్ సన్న బియ్యంతో వండిన అన్నంతో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాలు తినే సన్న బియ్యం పేద వర్గాలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుండగా, దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రూ. 13465 కోట్ల భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ నెలాఖరులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డుల పంపిణీ జరగబోతుండగా, మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి, ఆశీర్వదించాలని చెప్పారు. దేశంలోనే తొలి ప్రయత్నంలోనే సీఎం రేవంత్ రెడ్డి వివిధ పథకాలను ప్రారంభించి సక్సెస్ అవుతుండడం ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. దొడ్డు బియ్యం పంపిణీ



దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణల నేపథ్యంలో గొప్ప పథకాన్ని చేపట్టగా, అధికారం చేపట్టిన కేవలం 16 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి పేద వర్గాల దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఇప్పుడు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రజలను మభ్యపెట్టి మోసగించడం తమకు ఎన్నడూ వర్తించదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదోడు కన్న కలలను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుంటుకు మల్లేశం, ఆంజనేయులు, సమీర్, మొనగారి రాజు, రాములు గౌడ్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, ఉడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 12న డాక్టర్ సుద్దాల అశోక్ తేజ "శ్రీ శూద్ర గంగ కావ్య గానం"




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక): జాతీయ సీని గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ "శ్రీ శూద్ర గంగ కావ్య గానం" ఈ నెల 12న నిర్వహించనున్నట్లు తెలంగాణా ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు రంగాచారి, సీనియర్ జర్నలిస్టు విష్ణు ప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి లోక కవి, తెలంగాణా రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ, తెలంగాణా సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిద్ధారెడ్డి, సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ మంజులరాజనర్సు, కవులు అన్నవరపు దేవేందర్, తైదల అంజయ్య, రచయిత్రి సువర్ణాదేవీ, గొర్ల పెంపకందార్ల రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్, పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్కరసు ప్రభాకర్ వర్మ, టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోపాలస్వామితో పాటు పలువురు కవులు, కళాకారులు హాజరవుతారని పేర్కొన్నారు. డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ప్రజా, సీని గేయ రచయిత అన్నారు. సాహిత్య రంగంలో ఆయనది ప్రత్యేక స్థానం అన్నారు. సీనిమాల్లో ఆయన రాసిన పాటలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ప్రజా కవిగానూ అదే స్థాయిలో పేరున్న కవి అన్నారు. తండ్రి సుద్దాల హనుమంతు వారసత్వంతో ప్రజా కవిత్వం రాస్తున్నారని చెప్పారు. అదే కోవలో శ్రీ శూద్ర గంగ కావ్య రచన చేశారని చెప్పారు. కావ్య గానం వినడం వల్ల ఎన్నో విషయాలు, పురాణాలు, నిగూఢంగా దాగున్న అంశాలు తెలుసుకోవచ్చన్నారు. సిద్దిపేటలోని బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఉన్న విపంచి కళా నిలయంలో ఈ నెల 12న సాయంత్రం ఐదు గంటలకు శ్రీ శూద్ర గంగ కావ్య గాన సభ జరుగుతుందన్నారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు ఈ సభకు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పేదల సంతోషమే కాంగ్రెస్ లక్ష్యం....

### -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక):ప్రతి పేదవాడు సన్న బియ్యంతో వండిన అన్నం తినాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియాన్ని అందిస్తోందని, ప్రజల సంతోషమే కాంగ్రెస్ పార్టీ సంతోషమని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. నంగునూరు మండలం నాగరాజు పల్లిలో మంగళవారం ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాళా తీశారని అన్నారు. ఆర్థిక భారమైనప్పటికీ పేదలకు కడుపునిండా తిండి అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తప్పెట శంకర్, ఎనగందుల యాదగిరి, కరెడ్ల వెంకట్ రెడ్డి, ఎం.డి.ఇమ్రాన్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, తిప్పని



రమేశ్, కర్ణకంటి రవీంద్రా చారి, చేర్యాల బాలయ్య, బోడిగె శ్రీనివాస్ గౌడ్, జాప తిరుపతి, బస్వరాజు రాములు, ఘనపూర్ రమేశ్, బంగారు నర్సింలు, పంగ రాజ శేఖర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, రంగు అశోక్, గొట్టం రంగారెడ్డి, ఆరెపల్లి సురేశ్, పాలెపు నర్సింలు, రజినీకాంత్, రాంరెడ్డి, సత్తిరెడ్డి బట్ట పరశురాములు, జాప యాదగిరి, పరశు రాములు, ముక్కెర లింగం, భాస్కర్, రాజు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ..పేదవాడి కళ్లలో ఆనందం...కాంగ్రెస్ పార్టీ లక్ష్యం....

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక):రాజ్యాంగ రక్షణ, పేదవాడి కళ్లలో ఆనందమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్, రాంపూర్ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పాదయాత్రలో దేవులపల్లి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. రాంపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ లాంటి మహనీయుల ప్రతిష్టను దెబ్బతీయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పైనా, ఆయన రచించిన రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తప్పెట శంకర్, ఎనగందుల యాదగిరి, ఎం.డి.ఇమ్రాన్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల రమేశ్,



బాగు శ్రీకాంత్ యాదవ్, తిప్పని రమేశ్, కర్ణకంటి రవీంద్రా చారి, చేర్యాల బాలయ్య, బోడిగె శ్రీనివాస్ గౌడ్, జాప తిరుపతి, బస్వరాజు రాములు, ఘనపూర్ రమేశ్, బంగారు నర్సింలు, పంగ రాజ శేఖర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, రంగు అశోక్, గొట్టం రంగా రెడ్డి, ఆరెపల్లి సురేశ్, పాలెపు నర్సిములు, రజినీకాంత్, బట్ట పర్శరాములు, జాప యాదగిరి, పర్శరాములు, ముక్కెర లింగం, భాస్కర్, రాజు, రాజయ్య, సత్తి రెడ్డి, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కారు ద్విచక్రవాహనాన్ని

# ఢీ కొట్టగా యువకుడు అక్కడిక్కడే మృతి

నార్సింగి ఏప్రిల్ 08 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం లో 44 వ జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు.స్థానిక ఏఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణనికి చెందిన తూర్పాట శివ (30) తండ్రి తూర్పాట దుర్గయ్య కు ఇద్దరు కొడుకులు, ప్రస్తుతం భార్య గర్భవతి. శివ తన ద్విచక్ర వాహనం (టీవీఎస్ ఎక్సెల్) పై గ్యాస్ స్టవ్, మిక్సీలు రిపేర్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం 6:15 ప్రాంతంలో తన స్వంత పని నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ బండి పై చెగుంట మండలం మక్కరాజు పేట్ కు బయలుదేరాడు. మార్గ మధ్యంలో నార్సింగి శివారుకు చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు మారుతి బలినో కారును డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ శివ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. బలంగా ఢీ కొట్టడం వల్ల శివ వాహనం పై నుంచి ఎగిరి రోడ్డు పక్కకి పడి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయి అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం తెలుసు కున్న స్థానిక ఏఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు.




# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి...

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ ...

నంగునూరు ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక):

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకుని పేదలపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీని అన్ని కుటుంబాలకు వర్తింప చేయడం లేదని అన్నారు. సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిర్వహించే



పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ప్రజలంతా సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై ఇ.రాజ్ కుమార్ ...



పినపాక, ఏప్రిల్ 8.(తెలంగాణ పత్రిక) బీటీపీఎస్ వద్ద మంగళవారం సాయంత్రం ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనాన్ని వాహన పత్రాలను, అనుమానిత వాహనదారులను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా ఎండ తీవ్రత పెరగడం వల్ల వాహనదారులు దూరప్రాంతాలకు ప్రయాణించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్ల నిషిక ను ఆశీర్వదించిన డా.కావేటి దంపతులు



కల్లూరు ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలో పుల్లయ్య బంజర్ రూట్లోగల గుండ్ల సతీష్ ఇందు కుమార్తె అషిక అన్నప్రాసన వేడుకకు హాజరైనహ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ చైర్పర్సన్ డాక్టర్ కావేటి రాధాకృష్ణమూర్తి నాగమల్లేశ్వరి దంపతులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్ల వెంకన్న పద్మావతి ఇంటి శుభకార్యానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆషిక నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## కొన్నూరులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న,శివ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సహచరునికి ఆఖరి నివాళి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 తెలంగాణ పత్రిక: రేవల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, సీనియర్ నాయకులు రఘురామారావు అంతిమ యాత్రలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో రఘురామారావు పాడెమోసి తన అభిమానాన్ని చాటుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రఘురామారావు లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు, పార్టీకి ముఖ్యంగా నాకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితములో ఎప్పుడూ ప్రజల సమస్యలకోసం తపించేవారని ఏనాడు తన సొంత పనులకోసం రాజకీయాన్ని వాడుకోలేదని అన్నారు. రఘురామారావు ఆత్మకు ఆ భగవంతుడు శాంతి కలిగించాలని అదేవిధంగా కుటుంబసభ్యులు మనోధైర్యం కోల్పోకుండా నిబ్బరంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నాగంజనార్ధన్ రెడ్డి, నాగంతిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రఘురామారావుకి నివాళులు అర్పించారు.



## జంపాల పిచ్చయ్య మరణం

# నాయి బ్రాహ్మణ సమాజానికి తీరని లోటు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 08 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక)బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందినజంపాల పిచ్చయ్య సంతాప సభకు ఉల్లెందుల. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, తొలుత వారి చిత్రపటానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి మంగపతిరావు పూలమాల సమర్పించారు. వారి కుటుంబ సభ్యులు జంపాల యాకయ్య, సోమయ్య, జగన్ లను ఓదార్చి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ జంపాల విశ్వ మాట్లాడుతూ జంపాల. పిచ్చయ్య కులవృత్తి చేసుకుంటూనే తన ముగ్గురు కుమారులను ప్రయోజకులుగా తీర్చిదిద్దరమే కాకుండా, ఈ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందటం అభినందనీయమని, ఇప్పటికీ వారిద్దరి కుమారులు వివిధ ప్రజా సంఘాలతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ జంపాల పిచ్చయ్య కుమారుడు. జంపాల.యాకయ్య జన విజ్ఞాన వేదికలో పర్యావరణ విభాగంలో పని చేస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు తానంచర్ల మాజీ సర్పంచ్ కొండూరు వెంకన్న, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, పిఏసిఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఎల్ఐసి



నాయకులు మొద్దు వెంకన్న, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, ఉల్లెందుల కనకయ్య, సత్యం ,ఉపేందర్, సారంగం ,మల్లయ్య, తోట. కృష్ణ ,గడ్డల శ్రీనివాస్, శ్రీను ,వెంకటాద్రి,ఎర్నాగి. రామ్మూర్తి,జన విజ్ఞాన వేదిక నాయకులు ఆర్ వి ప్రసాద్ రావు ,బండి నరేందర్ రెడ్డి, ఐ నాల.నవీన్, జంపాల చక్రధర్,శ్రీనివాస్ , అడ్వకేట్ జువ్వన్న మల్లేశం తదితరులు పాల్గొనగా. వారి మనవరాలు సంఘవి మాట్లాడిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ సంతాప సభ కార్యక్రమాన్ని లింగంపల్లి దయానంద్ సమన్వయ పరిచారు.

## కొత్తగూడెంలో రాపిడో ,ఓలా, ఉబర్, సేవలో నిలిపివేయాలి:ఆటో వర్కర్స్ యూనియన్. ((ఏఐటీయూసీ )రాష్ట్ర అధ్యక్షులు, కంచర్ల జమలయ్య.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ. ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు. కంచర్ల జములయ్య ఆధ్వర్యంలో. ఆటో డ్రైవర్లు ఎదుర్కొన్న సమస్యలపై. కొత్తగూడెం పట్టణంలో. రాపిడో, ఓలా, ఉబర్, సేవలు నిలిపివేయాలని. ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికే రాష్ట్రంలో, ఫ్రీ బస్సు వల్ల, ఆటో డ్రైవర్లు నష్టపోయారు, అదే కాకుండా, ఇలాంటి రాపి డో, వ్యవస్థను నిర్మూలించాలని. లేని పక్షంలో ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డున, పడే అవకాశం ఉన్నాయని. యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పునరావతం కాకుండా చూడాలని. లేని పక్షంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని. వారు హెచ్చరించారు,




# గర్భిణులకు పోషకాహారాన్ని అందించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 తెలంగాణ పత్రిక: పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీ లు తమ ఆరోగ్యం పై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పరచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు సైతం తమ ఇంట్లో గర్భిణులకు పోషకాహారాన్ని అందించి, ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టాలని, అలా ఇవ్వాలంటే తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.

నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి

పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న



స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

కొత్తకోట మండల కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రంలో వచ్చే రైతులకి అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చినప్పటి నుంచి ఎప్పటికప్పుడు తేమ శాతం రిజిస్టర్లలో రాయాలన్నారు. ధాన్యంలో తాలు తొలగించేందుకు ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు, సహకార శాఖ సిబ్బంది నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అమరచింత ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంతో పసికందు మృతి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 తెలంగాణ పత్రిక: ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ లేక సిబ్బంది నిర్లక్ష్యంతో పసిక్కందు మృతి చెందిన సంఘటన అమరచింత ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే అమరచింత మండలం చంద్రగట్టు గ్రామానికి చెందిన మహిళ పురిటీ నొప్పులతో ప్రసవ కొరకు సోమవారం మధ్యరాత్రి అమరచింత ప్రభుత్వ ఆసుపత్రికి డ్యూటీ డాక్టర్లు లేకపోవడంతో సిబ్బంది నిర్లక్ష్యంతో సాధారణ డెలివరీ చేసేందుకు ప్రయత్నించిన సిబ్బంది ప్రసవ సమయంలో బిడ్డ ఎంత ప్రయత్నించినా బిడ్డ తల బయటికి రాకపోవడంతో అమరచింత ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది సగం కాన్పుతో చేసేది లేక ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సగం కాన్పుతో వచ్చిన బాలింతను కాపాడు ప్రయత్నంలో విఫలమైన సిబ్బంది డాక్టర్లు ఆత్మకూరు ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు ఆత్మకూరు ప్రైవేట్ ఆస్పత్రిలో పరిస్థితి విషమించడంతో తల్లిని కాపాడే ప్రయత్నంలో పసిక్కందు తల కోసి పసికందున బయటకు తీశారని బంధువులు ఆరోపించారు.

## విద్యుత్ వైరు తెగి 50వేల రూపాయల వరి కట్టలు ధ్వంసం



తెలంగాణ పత్రిక:నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో చంద్రాయన్ పల్లి గ్రామంలో డీసీఎం లో వరిగడ్డి కరెంటు తీగలకు తగలడంతో కరెంటు తీగ తెగి మంటలు ఎగిసి పడటంతో డీసీఎంలో ఉన్న వరిగడ్డి అంటుకుంది. వరిగడ్డి తో పాటు డీసీఎం కూడా తగలబడటంతో ఊరికి కిలోమీటర్ దూరంలో డీసీఎం డ్రైవర్ నడుపుకుంటూ ఊరు బయటకి కిలోమీటర్ దూరంలో డీసీఎం ఆపి జెసిబి సహాయం తీసుకుని పూర్తిగా మండుతున్న వరిగడ్డి కట్టలను కిందకి తీసి డీసీఎంను పూర్తిగా తగలబడకుండా జెసి పి సహాయంతో కాపాడారు. చంద్రాయన్ పల్లికి చెందిన చిలికేశ్వరం వెంకటయ్య సన్నాఫ్ లక్ష్మయ్య 50 వేల రూపాయలకు మల్లెపల్లి నుంచి వరిగడ్డి కట్టలను కొనుగోలు చేసుకుని తిరిగి వచ్చిన సమయంలో ఊర్లో ఉన్న కరెంటు విద్యుత్ వైర్ల కిందకి ఉండడంతో డీసీఎం లో ఉన్న వరిగడ్డి కట్టలు విద్యుత్తు తీగల తగలడంతో ఈ ప్రమాదానికి చోటు చేసుకుంది అక్కడే ఉన్న గ్రామ ప్రజలు తొందరగా అలర్ట్ అయి డీజిఎంని ఊరికి కొంచెం దూరంలో తీసుకెళ్లి పూర్తిగా కాకుండా జెసిబి సహాయంతో కాపాడారు. ఎలాంటి పాలన నష్టం జరగలేదు. రైతు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో మూగజీవులకు గడ్డి లేక పొలాలలో నీరు అందక బోర్లు ఎండిపోయి ఉండడంతో మూగజీవులైన ఆవులకు అప్పుచేసి 50 వేల రూపాయలతో వరిగడ్డి నీ కొనుగోలు చేయడం జరిగింది దురదృష్టం కారణంగా చంద్రాయన్ పల్లి గ్రామంలో విద్యుత్ వైర్లు కిందకి ఉండడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుంది విద్యుత్ వైర్లు కిందకి ఉండకుండా ఉండడం ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు అంటూ మనోవేదనానికి రైతు గురయ్యారు.

# బిజెపి ఆర్ఆర్ఎస్ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సి.హన్మంతు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి




వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 తెలంగాణ పత్రిక: ఆర్ఎస్ఎస్, బిజెపి కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ, ఈనెల 8న అఖిలభారత నిరసన దినంగా పాటించాలని మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బోయిన్ పల్లి గణేష్ అధ్యక్షత వహించగా సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హన్మంతు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ అనేక సమస్యల మీద పోరాడుతూ ఉంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం మత ఉన్మాద, విద్వేషాలనే ప్రచారం చేస్తుందన్నారు. కార్మిక వర్గం తమ జీవిత భద్రత కోసం, జీతం కోసం, హక్కుల కోసం పోరాడుతుంటే, రైతాంగం గిట్టుబాటు ధర కోసం,మ్సప్ ఎంఎస్పి చట్టం కోసం,నూతన వ్యవసాయ చట్టాన్ని రద్దు పరచాలని, తదితర డిమాండ్లతో పోరాడుతున్నది. దేశంలోని 20 కోట్ల మంది యువత ఉద్యోగాలు లేక, జీవితం గడవక లక్షలాది రూపాయలు వెచ్చించి చదువులు చదివినప్పటికినీ, ఉద్యోగాలు రాక నడిరోడ్డుపై తిరుగుతున్నారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన విద్యను ప్రభుత్వాలు కార్పొరేట్లకు అప్పనంగా అప్పగిస్తున్నారు. కేంద్రం నిరుపేద వర్గానికి విద్యను అందకుండా చేస్తున్నది. యూనివర్సిటీలను ప్రైవేటీకరిస్తున్నది. సామాజిక వివక్షత అణిచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరి అయిన గౌరవప్రదమైన స్థానం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్నారు. యువత సురక్షితమైన ఉపాధి కోసం విద్యార్థులు సార్వత్రిక, ఉచిత, లౌకిక, శాస్త్రీయ విద్య కోసం, మహిళలు భద్రత, సమానత్వం, సరైన ప్రతిష్ట కోసం, ఆందోళన నిర్వహిస్తున్నారు. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత, జీవనోపాధి కోసం, రాష్ట్రాలు సమాఖ్య వాదం కోసం, చిన్న మధ్యతరహా వ్యాపారులు వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారు. కానీ ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ – బిజెపి, వి హెచ్ పి బజరంగ్ దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగజేబు సమాధినీ చూయించి అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయి. బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్టే హిందువులు ఔరంగాజేబు సమాధి వద్ద కరసేవ చేస్తామని పలకడం ఎంతటి విద్వేషపూరితమో అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగుజేబు సమాధి పేరుతో ఒకచోట, మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల, హెూలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండాను అమలు చేస్తున్నది. ఇది ఆర్ఎస్ఎస్, బిజెపి యొక్క ఈ హేయమైన మరియు ప్రమాదకరమైన మత రాజకీయాలు మత రాజకీయాలుగా భావిస్తున్నాం అన్నారు. ఈ సంస్థలు ప్రజల ముఖ్యంగా శ్రమించే ప్రజల కనీస తక్షణ సమస్యలను కూడా పరిష్కారం చేయగల సమర్థతలేదు. అందువల్లనే మోడీ పాలన పూర్తిగా మత ధ్రువీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజలపై ముఖ్యంగా కార్మిక వర్గం మరియు రైతులపై క్రమంగా దాడి చేస్తున్నది. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి వారానికి 70 గంటలు పని చేయాలని, ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం వారంలో 90 గంటలకు మించిన పని చేయవచ్చని ప్రతిపాదిస్తున్నారు. ఇది విడివిడి వ్యక్తుల అభిప్రాయాలు కాదు, కార్మిక కోడ్ల సారాంశం యొక్క తార్కిక ముగింపు అన్నారు. ఇది వ్యాపార సౌలభ్య దృక్పథంలో భాగమని మనం అర్థం చేసుకుని కార్మికుల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో కూడా మోడీ పాలనలో అన్ని ప్రయత్నాలు భారత వ్యవసాయాన్ని కారుపోరేటికరణ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగా తాజా రుజువే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన చట్టం బిల్లు. ఈ బిల్లు 2020 నాటి మూడు వ్యవసాయ చట్టాల కార్బన్ కాపీ అని అర్థం చేసుకోవాల్సిందిగా కోరారు. కొత్త విద్యా విధానం 2021 సారాంశం మతతత్వం, ప్రైవేటీకరణ మరియు కేంద్రీకరణ. ఈ విధానం సామాజిక న్యాయానికి కూడా వ్యతిరేకమైనది. మెజారిటీ ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ విధానం లేదు. మొత్తం విద్యా విధానం హిందుత్వ రాష్ట్రాన్ని నిర్మించడమే ఏకైక లక్ష్యంతో రూపొందించబడిందని వక్తలు వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు పి.అరుణ్ కుమార్, ప్రసాద్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి వారి గురూజీ ఎమ్మెస్ గోల్వాల్కర్ మన దేశ రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణ సంబంధించిన అన్ని చర్యలను లోతుగా పాతిపెట్టి ఒకే దేశం ఒకే రాష్ట్రం, ఒకే శాసనసభ, ఒకే కార్యనిర్వాక సంస్థ అని ప్రకటించారని, ప్రాంతీయ, మత, భాషా పరమైన లేదా ఇతర రకాల అస్తిత్వాలు మన సమగ్ర సామరస్యాన్ని దెబ్బతీస్తాయి కనుక వాటికి అవకాశం ఇవ్వకుండా ఏకీకృత ప్రభుత్వ విధానాన్ని స్థాపించడానికి రాజ్యాంగాన్ని పునః పరిశీలించి తిరిగి రూపొందించాలని ఫాసిస్టు ధోరణిలో ఆనాడే స్పష్టం చేశారు. కనుక బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్నటువంటి ఈ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, అన్ని రకాల ప్రజలు వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డివిజన్ నాయకులు కె.రాజన్న, సి.రాజు మాట్లాడిన అనంతరం కార్యక్రమం ముగిసింది. ఈ నిరసన కార్యక్రమంలో కురుమన్న, వెంకటయ్య, మసలమాని, వెన్నెల, చింతల అన్న, భక్తి, జిలాని, వినోద్, ఎన్.శ్రీనివాసులు, వెంకటేష్ ,రమేష్ , ఆనంద్ నరేష్, రాజు, రామచంద్ర, జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి





**- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన కలెక్టర్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇప్పించారు. ఈ పరీక్ష రాసి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ఒలంపియాడ్ లో మెరిట్ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ 400 మంది ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణను ఇప్పించిందని తెలిపారు. వీరిలో 80 మంది మెరిట్ సాధించగా 16 మందికి మెడల్స్ వచ్చాయని తెలిపారు. మెరిట్ సాధించిన 80 మంది విద్యార్థులకు ఈనెల 24 నుండి మరో దఫా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతృప్తినిస్తోందని అన్నారు. అవకాశం, వేదిక ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతోమంది పిల్లలు విజయం సాధిస్తారని నిరూపితమైందని అన్నారు. ఈ వేసవిలో చేపట్టబోయే మరిన్ని శిక్షణ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఎప్పుడూ చేయూతనిస్తామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరిన్ని శిక్షణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి అవకాశాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. ఒలంపియాడ్లో మెరిట్ సాధించిన 80 మందికి ఈనెల 23 నుండి వచ్చే నెల 11 వరకు మరో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల ద్విచక్ర వాహనం బైక్ ర్యాలీ కరపత్రాల ఆవిష్కరణ





మెట్టుపల్లి , ఏప్రిల్, 08, ( తెలంగాణ పత్రిక )విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో 09.04.2025 బుధవారము సాయంత్రం నాలుగు గంటలకు మెట్టుపల్లి కాశీ బాగ్ హనుమాన్ మందిరం నుండి అయ్యప్ప స్వామి మందిరం వరకు వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ ఉంటుంది. కావున హనుమాన్ దీక్ష సాములు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని మనవి. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, మెట్టుపల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, పట్టణ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, ముక్కు నరేష్, గుండు ప్రభాకర్, ఉత్తేజ్ తెలిపారు.

## అన్నదానం మహాదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





వేములవాడ, ఏప్రిల్, 8, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1446 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న ఆలయం,భీమేశ్వర ఆలయాలవద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదానంతో పాటు మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . నేటి అన్నదాతలుగా పంబి విష్ణుప్రసాద్, లత, దంపతులు.జువ్వాడి స్నేహలత, వెంకటేశ్వరరావు, దంపతులు. ప్రతాప స్వప్న ,సంపత్, దంపతులు. నగుబోతు రవీందర్, జ్యోతి దంపతులు. గణాచారి మఠం శైలజ, సాంబశివు, దంపతులు. దేవరాజు, ఉమ, బాలచందర్, రాజు దంపతులు. రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు,ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు. శిరీష సాయిచంద్ర దంపతులు. శర్వాణి రవిచంద్ర దంపతులు. హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనీ దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని లేదా ట్రస్టు ఫోన్. నం.92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- 3 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో 240 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**- ముస్తాబాద్ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ముస్తాబాద్, ఏప్రిల్08,(తెలంగాణ పత్రిక)యాసంగి (రబీ) పంట కొనుగోలు లో భాగంగా మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండలంలోని గూడెం, నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు.యాసంగి సీజన్ లో సిరిసిల్ల జిల్లా పరిధిలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాలకు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 42, మెప్మా ద్వారా 6, డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు , వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, డీఆర్డీఓ శేషాద్రి, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత, తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ బీరయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కుల వివక్ష ఇంకా ఉందనడానికి ఈ సంఘటనే సాక్ష్యం

**- మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి అడ్డుపడుతున్న మూరు[illegible]..**
**- విగ్రహ స్థలం పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడిన నాయకులు**

జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో మహ నీయుడు భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఎస్సీ మాదిగ వర్గం వారు గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో గద్దె నిర్మించారు. కాగా బీసీ వర్గానికి చెందిన కొందరు కుల వివక్ష చూపుతూ, దురహంకారంతో విగ్రహం పెట్టనివ్వమని అడ్డు పడ్డారు. ఈ విషయమై గ్రామస్థులు దళిత నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పలుమార్లు పోలీస్ స్టేషన్లో, ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ విగ్రహ ఏర్పాటుకు అడ్డు పడుతూనే ఉన్నారు. మంగళవారం బీర్పూర్ ఎస్సై కుమారస్వామి, స్థానిక ఎంపీడీఓ, ఎంఆర్వోల సమక్షంలో గ్రామ పంచాయితీ ఆవరణలో సమావేశం నిర్వహించి ఇరు వర్గాలకు అవగాహన కల్పించి సమస్య తీర్చేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టులు హాజరై విగ్రహ ఏర్పాటు స్థలం పరిశీలించి, గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం దళితులకే కాదు, బీసీ వర్గానికి ఏం చేశాడో అందరూ తెలుసుకోవాలని, అంబేద్కర్ అందరి వాడు, ప్రపంచ మేధావి, భారతరత్న గా పేరు గాంచిన ఆయన గొప్ప తనం తెలియక అవగాహన లోపంతో ఇలా మూర ంగా అడ్డు పడుతున్నారని, గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాలా మేము అండగా ఉంటామని తెలిపారు. అధికారులు ఎంత చెప్పినా బీసీ వర్గంలోని కొందరు వినకపోవడంతో పై అధికారుల సూచనల మేరకు తాము నిర్ణయం తీసుకుంటామని తిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుమాల గంగారాం, బెజ్జంకి సతీష్, సంగెపు ముత్తు, బోనగిరి కిషన్, పోడేటి సునీల్, జర్నలిస్టులు గోడిసెల రమేష్, మల్యాల సతీష్ కుమార్, గ్రామ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ గోడపత్రిక ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 27 న జరగనున్న ఛలో వరంగల్ భారాస రజతోత్సవ సభ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికను నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గుండాడపు రాజు గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ నాయకులు గొర్రె కిషోర్ చెవుల మల్లేశం గోగు లింగం యాదవ్ బరిగల అభిలాష్ వహీద్ నర్సింగారావు నాగపురి నగేష్ బండ రమేష్ ఆనందం దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- ప్రతి మండలంలో 2 షాపుల చొప్పున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం**
**- మహిళా సంఘాల ద్వారా ఎరువుల %డ% విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



సిరిసిల్ల, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రికమహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మహిళా సంఘాల ద్వారా ఎరువుల %డ% విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్ , ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు.మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు , విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్ ల ఏర్పాటు చేస్తే ఎరువుల కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ - పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జల్ బేగం, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ మండలాల ఏ.పీ.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం...

## కొత్త ధాం రాజు పల్లిలో సిసి రోడ్ నిర్మాణం..



మల్లాపూర్ ఏప్రిల్ 08 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చొరవతో నూతన సిసి రోడ్లు నిర్మాణం జరిగిందని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి మహేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 4 లక్షలతో కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలోని కాటిపెల్లి వినోద్ ఇంటి వెనకాల నుండి రెడ్డి సంఘం బిల్డింగ్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్ల పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నాణ్యతతో కూడిన సిసి రోడ్డును ప్రజలకు అందజేయనున్నారు. నియోజకవర్గ అభివృద్ధియే ఏజెండాగా పనిచేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజయ్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, నవీన్, బద్దం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, రాకేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- ఉన్నత అధికారులతో హైదారాబాద్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం**

**- హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**

**- జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం.**

**- 15న తుది ప్రణాళిక తయారీకి వేములవాడ రానున్న ఉన్నతాధికారులు**

సిరిసిల్ల, ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక)రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారము హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు.వారు మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించినారు. ఇట్టి పనులు చేపట్టుటకు %=ఒదీ% శాఖ మరియు దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు.ఈ నెల 15 తేదిన కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, %=ఒదీ% అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయములో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు.ఈ నెల 20 తేది లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21వ తేదీన టెండరు ప్రక్రియ చేపట్టుటకు %=ఒదీ% శాఖ అధికారులను ఆదేశింనట్లు పేర్కొన్నారు.రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.జూన్ 10 లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు మరియు వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మటం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణము మొదలనునవి నిర్వహించుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు





దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,. టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

## జిల్లా మానవ హక్కుల కమిటీ వైస్ చైర్మన్ గా పెండ్యాల శశిధర్ రెడ్డి...

కరీంనగర్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) : జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగల శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చైర్మన్ తలకొక్కుల సదానందం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ గా పెండ్యాల శశిధర్ రెడ్డిని నియమిస్తూ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ సంస్థ విధి విధానాలను గౌరవిస్తూ అన్యాయాలను ఎదుర్కొంటూ సంస్థ మనుగడకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంచ రాంగోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బట్టు సాగర్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ జర్నలిజం అంటే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా వార్తల సేకరణ,వార్త రాసే విధానం, వార్త లక్షణాలు,వార్తనిర్మాణం, లీడ్ ఎడిటింగ్, వార్త కథనాలు, వార్త అనువాదం, ఇంటర్వ్యూలు చేసే విధానం మరియు జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లు, పుస్తకాలు, బ్లాగులు, సోషల్ నెట్‌వర్కింగ్ మరియు సోషల్ మీడియా సైట్‌లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి, ఉన్నత చదువులు,ఉద్యోగ,ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలని అన్నారు ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం దీపిక, భార్గవి ఆధ్వర్యంలో ప్రారంభించినందుకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ పాక



ధర్మపురి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, కే. వి బిక్షమయ్య,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్,సుచరణ్, వి.శ్రీనివాస్ మహేష్,కృష్ణ ప్రసాద్, శైలజ, జగన్నాదం తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండూరికి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**- గంభీరావుపేట ముదిరాజ్ సంఘం**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ 50 వ వార్షికోత్సవ కార్యక్రమానికి నాప్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుకు ఆహ్వాన పత్రికను ముదిరాజ్ కుల బాంధవులు అందజేశారు ఆహ్వాన పత్రిక అందుకున్న రవీందర్ రావు తప్పకుండా హాజరు అవుతానని తెలిపారు అనంతరం ముదిరాజ్ కుల బాంధవులు మాట్లాడుతూ ఈనెల 9వ తారీకు నుండి 11వ తారీకు వరకు జరుగు పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవ 50 వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని అమ్మవారి కృపకు పాత్రులై ఆశీర్వాదాలు తీసుకోనీ ఇట్టి



మహోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల నర్సింలు తోపాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ముదిరాజ్ కుల బాంధవులు పిట్ల బాబు ఈరబోయిన శివయ్య నాగారపు దేవేందర్ వీరబోయిన సంజీవ్ బిఆర్ఎస్ నాయకులు బండ రమేష్ తదితరులు ఉన్నారు

## "శ్రీ విప్లవ్"బర్త్ డే..బడిబాటకు సామాగ్రి...

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 8: మండలంలోని పార్వతమ్మ గూడెం యుపిఎస్ టీచర్ సాయి ప్రసన్న,శ్రీనివాస్ దంపతుల చిన్న కుమారుడు శ్రీ విప్లవ బర్త్ డే మంగళవారం సంబంధిత పాఠశాలలో విద్యార్థుల మధ్య ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు మిఠాయిలతో పాటు,భోజన వితరణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సాయి ప్రసన్న శ్రీనివాస్ దంపతులను,సాయి ప్రసన్న అమ్మానాన్నలు యాకాంతం గౌడ్ శోభ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకుని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సాయి ప్రసన్న మాట్లాడుతూ..త్వరలో జరగనున్న బడిబాట కార్యక్రమానికి అవసరమైన సామాగ్రి తో పాటు బాలబాలికలకు నోట్ బుక్స్,పెన్నులు అందజేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో



హెచ్ ఎం హెచ్చు నరేంద్ర కుమార్,టీచర్స్ శశికళ నుస్రత్ జహాన్ హనీంద్ర మురళి సుసేన పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపియాడ్ లో 4 వ స్థానం నిలిచిన ఎల్బాక విద్యార్థి పులిపాక జోసెఫ్..

**- అభినందించిన విద్యాధికారిణి శోభారాణి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 8.వీణవంక మండలం ఎల్బాక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి పులిపాక జోసెఫ్ జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఒలింపియాడ్ లో నాలుగవ స్థానంలో నిలిచాడు. సైన్స్ ఒలంపియాడ్ లో నాలుగో స్థానం నిలిచిన పులిపాక జోసెఫ్ ను, మండల విద్యాధికారిని శోభారాణి, ఎల్బాక పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## అంబేద్కర్ భవన,చిలుక వాగు సైడ్ వాల్ నిర్మాణ నిధులకై కేంద్ర మంత్రికి,ఎమ్మెల్యేకి వినతి

కొడిమ్యాల, ఏప్రిల్ 08. (తెలంగాణ పత్రిక) :కొడిమ్యాల మండల కేంద్రంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇరువురిని శాలువాలతో సత్కరించి కొడిమ్యాల అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి, చిలుక వాగు సైడ్ వాల్ నిర్మాణానికి, పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసిన స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు కొత్తూరి స్వామి, పర్ల పెల్లి ప్రభుదాస్, ఈ కార్యక్రమంలో దోమకొండ నరసయ్య, పర్లపెల్లి ఆనందం, పెంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## ఆదర్శ పాఠశాలలో క్రీడ సామాగ్రి చోరీ

**- ఎస్ఐ వంశీ కృష్ణ**

గంగాధర ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి లోని ఆదర్శ పాఠశాలలో ఈ నెల 5 న సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా వాటిని నిన్న పర్యవేక్షించే క్రమంలో నిన్నటి/ మొన్నటి దృశ్యాలు కనిపించడం లేదు అని కెమెరా ఉన్న ప్రదేశం చూస్తే కెమెరా కూడా అదృశ్యం అయిందని మరియు క్రీడ రూమ్ ను



పరిశీలించగా క్రీడలకు సంబంధించిన బ్యాట్లు, వికెట్లు, మరియు గడియారాలు చోరీ అయ్యాయి అని గుర్తించి, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ గంగాధర లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వంశీ కృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం తను మాట్లాడుతూ వీటి మొత్తం విలువ సుమారు 15000/- వరకు ఉండొచ్చు అని తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.

## పిఇటిల సంఘం జిల్లా....

**- ప్రధాన కార్యదర్శిగా ఐలయ్య..**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 8:వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు మంగళవారం జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో హోరాహోరీగా జరిగాయి. ఎలక్షన్ లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నెల్లికుదురు జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య ఘన విజయం సాధించారు. రాష్ట్ర రిశీలకులు జి.సురేష్ హాజరై ఎన్నికల ప్రక్రియ కొనసాగించి జిల్లా అధ్యక్షులుగా కె.శంకర్,ప్ర.కా.గా ఐలయ్య, కోశాధికారిగా జి.సునీల్



గెలుపొందినట్లు ప్రకటించారు.30 మంది పిఈటిలు ఎలక్షన్ లో పాల్గొన్నారు.కాగా స్థానిక పిఇటి,జిల్లా నూతన ప్ర.కార్యదర్శి ఐలయ్య ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. నెల్లికుదురును రాష్ట్రంలోనే క్రీడా హబ్ గా మార్చారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ..పీఈటీల సమస్యల కోసం అందరి సహకారంతో పోరాడుతానని,తన విజయానికి సహకరించిన వారికి, రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

**- నూతన సభ్యులకు సభ్యత్వాల స్వీకరణ**

హుజురాబాద్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పనిచేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు యోహాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా టిడబ్ల్యుజే ఎఫ్ పనిచేస్తుందని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ స్థానిక అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు వినతి పత్రాలు అందజేస్తూ వర్కింగ్ జర్నలిస్టులు



ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ జర్నలిస్టులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల కోసం పనిచేస్తుందని అన్నారు. అనంతరం టి డబ్ల్యూ జే ఎఫ్ నూతన జర్నలిస్టు సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం

మల్లాపూర్:ఏప్రిల్ 08 2025 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముత్యంపేటలో మంగళవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్వాడి పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,తల్లులు తీసుకునే ఆహారంపై వివరించారు. పోషక విలువలు గల సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పిల్లలు, పుట్టిన పిల్లలు కూడా ఎలాంటి అనారోగ్య సమస్యలకు లోనవకొండ ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి,శ్రీలత,కృష్ణవేణి, ఆశ వనితతో పాటు గర్భిణీలు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.



# కొత్త ధాం రాజు పల్లిలో సిసి రోడ్ నిర్మాణం..



మల్లాపూర్ ఏప్రిల్ 08 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చొరవతో నూతన సిసి రోడ్లు నిర్మాణం జరిగిందని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి మహేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 4 లక్షలతో కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలోని కాటిపెల్లి వినోద్ ఇంటి వెనకాల నుండి రెడ్డి సంఘం బిల్డింగ్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్ల పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నాణ్యతతో కూడిన సిసి రోడ్డును ప్రజలకు అందజేయనున్నారు. నియోజకవర్గ అభివృద్ధియే ఏజెండాగా పనిచేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజయ్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, నవీన్, బద్దం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, రాకేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు ప్రారంభం

**-కార్యక్రమాలను ప్రారంభించిన సిడిపిఓ ఎం. వీరలక్ష్మి**

కొడిమ్యాల ఏప్రిల్ 08. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండలము లోని నమలికొండ గ్రామంలో పోషణపక్షం కార్యక్రమాలను ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భస్థ శిశువు నుండి పిల్లలు పుట్టిన రెండు సంవత్సరముల వరకు 1000 రోజులు అంటారు. ఈ 1000 రోజులలో పిల్లల అభివృద్ధి పెరుగుదలను గూర్చి 80 పిల్లలలో జరిగే అభివృద్ధిలను తెలియజేయడం జరిగింది. పిల్లలు, గర్భిణీల బరువులు తీయడం జరిగింది. పెరుగుదల అనేది పిల్లలలో ఎలా జరుగుతుంది, పోషణ స్థితి పిల్లలలో ఎలా ఉంది అనేది తెలియజేయడం జరిగింది. అలాగే గర్భిణీల ఇంటికి వెళ్లి గృహ సందర్శన చేసి వారికి తగు సలహాలు సూచనలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు సుమలత, కల్పన, అరుంధతి, వసంత, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు, గర్భిణీలు పాల్గొన్నారు.



# నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 8. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన అవరకొండ సారమ్మ మంగళవారం తెల్లవారుజామున బాత్రూమ్ కి వెళ్లి వచ్చి చల్ల గాలి వీస్తున్నందున తన ఇంటి ముందు గల బల్లపై పడుకొని నిద్ర పోగా, కొద్ది సేపటికి లేచి చూసుకునే సరికి తన మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు అందాజ 2.5 తులాలు గల దానిని తను నిద్రలో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కత్తిరించుకొని పోయినాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించనైనదని, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.



# కొత్తపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో హార్వెస్టర్ యజమానుల సమావేశం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్ పమేల సత్పతి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో హార్వెస్టర్ యజమానులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. వచ్చే పది రోజుల్లో మండలంలో వరి పంట కోతకు వచ్చే నేపథ్యంలో, రైతులు



మద్దతు ధర పొందేందుకు హార్వెస్టర్ ఆపరేటర్లు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%బూౌ%) ప్రకారం హార్వెస్టర్‌ను 18%-%19 ఆర్ పి ఎమ్ లో నడిపితే తాలు, చెత్త బయటకు వెళ్లి నాణ్యమైన ధాన్యం వస్తుందని, పంట కోత సమయంలో బ్లోయర్ (%టుఖఅ%) ను యాక్టివ్ మోడ్‌లో ఉంచాలని, గేరు స్నాట్స్ %ూ%2 నుండి %దీ%1 వరకూ, పంట పచ్చిగా ఉన్న సమయంలో కోత కోయరాదని,ఈ మార్గదర్శకాలు పాటిస్తే ధాన్యంలో తాలు, చెత్త తక్కువగా ఉండి రైతులకు ఎక్కువ మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తపల్లి మండలం తహసీల్దారు రాజేష్ , మండల వ్యవసాయ అధికారి మామిడి కృష్ణ, ఏఈఓలు రాము, రాజేంద్రప్రసాద్, తిరుపతి మరియు హార్వెస్టర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత..





**- గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధిద్దాం..**
**- అంబేద్కర్ ఆశయాలను బ్రతికిద్దాం..**
**- వీణవంక మండల ఇంచార్జ్ కల్వల రామచంద్రం...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 8.వీణవంక మండలం లో ఏఐసిసి ఆదేశాల మేరకు , గ్రామ గ్రామాన జై బాపు , జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, లస్మక్కపల్లి, రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, శ్రీరాముల పేట లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జరగగా,ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ కల్వల రామచంద్రం, గోపు మల్లారెడ్డి లు హాజరయ్యారు. గ్రామ గ్రామాన ప్రతిజ్ఞ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..దేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీజీ కలల స్వరాజ్యాన్ని , బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను నిజం చేసేందుకు, కాంగ్రెస్ చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను గ్రామ గ్రామాన ప్రజలను మేల్కొల్పుతోందని, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని,రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ,మాట్లాడన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణకై, కులమతాల అతీతంగా మన హక్కులను, భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గాంధీజీని,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలందరం కాపాడుకోవాలని అన్నారు. గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్, సతీష్, రషీద్, ఇల్లంతకుంట దేవస్థాన ధర్మకర్త మధుకర్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య యాదవ్,యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు సతీష్ యాదవ్, ప్రశాంత్ పటేల్, పైడి కుమార్,జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టే రాజయ్య,రవి,శ్రీపాల్ రెడ్డి,ఓరేం శ్రీనివాస్, సతీష్, లక్ష్మణ్, కాంగ్రెస్ మహిళల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరల్డ్‌లో లార్జెస్ట్ పార్టీ బిజెపి...

**- నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి...**
**- సబ్ కా సాత్ , సబ్ కా విశ్వాస్ సిద్ధాంతమే బిజెపిని నడిపిస్తుంది..**
**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగి, వరల్డ్ లార్జెస్ట్ పార్టీ గా బిజెపి నేడు అవతరించిందని , నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవ అభయాన్ ప్రోగ్రాం లను పురస్కరించుకొని మంగళవారం రోజున మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో బిజెపి క్రియాశీలక సభ్యులతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు . నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయని , కొందరికి మాత్రమే ఇవ్వటం , మిగిలినవారికి నిరాకరించడం అనే విధంగా పాలన నడిచిందన్నారు. 2014 తర్వాత ఈ పద్ధతి మారిందని , బుజ్జగింపు విధానాల మీద కాకుండా అందరి సంతృప్తి లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన దిగ్విజయంగా మూడో టర్మ్ కొనసాగుతుందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ (అందరితో కలిసి... అందరి అభివృద్ధి కోసం ) సిద్ధాంతంగా బిజెపి ప్రభుత్వాన్ని నడిపిస్తుందని తెలిపారు. పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం బిజెపి సర్కారు



పనిచేస్తుందన్నారు. చిట్ట చివరి పేదవారికి పథకాలను చేరువ చేయడం పైనే ప్రభుత్వం దృష్టి పెట్టి, ప్రతి స్థాయిలో సబ్కా సాత్ , సబ్కా వికాస్ విధానాన్ని అమలు చేసి, దేశంలో దాదాపు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రజలందరికీ బిజెపిపై దృఢమైన విశ్వాసం నమ్మకం ఉందన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు, భాగస్వామ్య ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారీ, బిజెపి మానకొండూరు మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, రాపాక ప్రవీణ్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, నాయకులు మియాపురం లక్షణాచారి, పూదరి రమణ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, గాడిచర్ల భూమయ్య, మార్కొండ రమేష్ పటేల్, మార్కు సుమతి పాల్గొన్నారు.


# కొత్తపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో హార్వెస్టర్ యజమానుల సమావేశం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్ పమేల సత్పతి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో హార్వెస్టర్ యజమానులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. వచ్చే పది రోజుల్లో మండలంలో వరి పంట కోతకు వచ్చే నేపథ్యంలో, రైతులు మద్దతు ధర పొందేందుకు హార్వెస్టర్ ఆపరేటర్లు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%బూౌ%) ప్రకారం హార్వెస్టర్‌ను 18%-%19 ఆర్ పి ఎమ్ లో నడిపితే తాలు, చెత్త బయటకు వెళ్లి నాణ్యమైన ధాన్యం వస్తుందని, పంట కోత సమయంలో బ్లోయర్ (%టుఖఅ%) ను యాక్టివ్ మోడ్‌లో ఉంచాలని, గేరు స్నాట్స్ %ూ%2 నుండి %దీ%1 వరకూ, పంట పచ్చిగా ఉన్న సమయంలో కోత కోయరాదని,ఈ మార్గదర్శకాలు పాటిస్తే ధాన్యంలో తాలు, చెత్త తక్కువగా ఉండి రైతులకు ఎక్కువ




మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తపల్లి మండలం తహసీల్దారు రాజేష్ , మండల వ్యవసాయ అధికారి మామిడి కృష్ణ, ఏఈఓలు రాము, రాజేంద్రప్రసాద్, తిరుపతి మరియు హార్వెస్టర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ వాల్ రైటింగ్ ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్మన్

చలో వరంగల్ వాల్ రైటింగ్ %ూ%జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :చలో వరంగల్ వాల్ రైటింగ్ ను జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల అర్బన్ మండలం తిప్పనపేట గ్రామంలో ప్రారంభించిన జిల్లా




తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా అక్కడున్న స్థానిక ప్రజలు వరంగల్ సభకు రావడానికి చాలా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్మన్

## సిసి రోడ్డు పనులు ప్రారంభం




భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8 భీమారం మండలం కేంద్రంలో సి సి రోడ్డు పనులను మండల బిజెపి నాయకులు ప్రారంభించారు, భీమరం అమరవీరుల స్థూపం నుండి పెట్రోల్ బంక్ వరకు,బస్టాండ్ నుండి హనుమాన్ వాడ వరకు,పోచమ్మ గుడి నుండి హై స్కూల్ వరకు, బండి సంజయ్ కుమార్ యబై లక్షల ఈ జి ఎస్ నిధులని కేటాయించారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, జలపతి రెడ్డి,పల్లి భీమయ్య,పల్లి నర్సయ్య,మహేష్,పల్లి వంశీ, రంజిత్,భూవేష్,హర్షవర్ధన్,రవితేజ,ప్రశాంత్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర..

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఏఐసిసి పిసిసి అధ్యక్షులు అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో లక్షిపూర్ తండా, పొన్నాల పల్లె,ఖుర్దులింగంపల్లి,జగదాంబ తండ,దమ్మన్నపెట, నాగం పేట, గ్రామాలలో గాంధీ మహాత్మునికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి లు పాల్గొన్నారు,ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి బిఆర్ఎస్ పార్టీలు కుమ్మకై రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు,పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు, భూక్య విఠల్, యండి అజాం, ఎడబోయిన ప్రభాకర్, కొత్తపెల్లి బాల్ రెడ్డి, సోషల్ మీడియా శంకర్,మాజీ యంపిటిసి పర్శరాములు, ఎస్సీ అదికార ప్రతినిధి కుడెల్లి ప్రవీణ్ కుమార్, బీసి మండల యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్,మాజీ సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అనుభంధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



కొడిమ్యాల, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచర్ల ప్రకాష్ (50) సోమవారం మృతి చెందిన విషయం తెలవగానే మంగళవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతుని కుటుంబీకులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుడు ప్రకాష్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి వెంట భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఆర్బీఎస్ అధ్యక్షులు అంకం రాజేశం, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, నాయకులు బైరి వెంకటి, కాయిత రాజు, మొగిలి రాకేష్, రామంచ లక్ష్మణ్, బుర్ర సంతోష్ గౌడ్, విక్రమ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయం.. మరిన్ని నిధులతో నియోజకవర్గ అభివృద్ధి

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండ**
**- పరస్పర సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- కొడిమ్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే సత్యంతో కలిసి ప్రారంభించిన కేంద్ర మంత్రి సంజయ్**




కొడిమ్యాల, ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక) :కొడిమ్యాల మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వివేకానంద సేవా సమితి సభ్యులు శివాజీ విగ్రహానికి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం శాలువాలతో సత్కరించారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి ప్రారంభించారు. దీంతో పాటు కొడిమ్యాల మండల పరిధిలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో రోడ్లు, అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యంతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. రూ. 3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని, కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తామని, ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని ఎన్నికల అప్పుడే రాజకీయము మాట్లాడతామని, ఎన్నికల తర్వాత ప్రజా సంక్షేమానికి పాటుపడతామని, ఐదు సంవత్సరాలు పార్టీలకతీతంగా అభివృద్ధిపైనే దృష్టి సారిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీపడడం లేదని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత, తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, పంచాయతీరాజ్ అధికారులు చంద్ర శేఖర్, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, సింగల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ ఎంపిటిసి కుంట కృష్ణవేణి, బిజెపి మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు అభిషేకాలు




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో అత్యంత వైభవంగా ఆంజనేయ స్వామి అభిషేకానికి భారీగా తరలివచ్చిన భక్తులు గ్రామస్తులు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ లోని హనుమాన్ దేవాలయంలో అత్యంత వైభవంగా హనుమాన్ భక్తులు హనుమంతునికి అభిషేకాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి హోమ కార్యక్రమాలు చేశారు తొమ్మిది మంది హనుమాన్ భక్తులతో మొదలైన కార్యక్రమం దినదినంగా అభివృద్ధి చెందుతూ గ్రామంలో 141 మంది హనుమాన్ భక్తులు మాలధారణ చేశారు. 30 ఏళ్లుగా హనుమాన్ కు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తుడు ఏనుగుల కనకయ్య, తెలిపారు. అనంతరం గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .దాదాపు 1500 మంది అన్నప్రదాయాన్ని స్వీకరించినట్లు ఏనుగుల కనకయ్య, తెలిపారు.ఈ కార్యక్రమం లో ముదిగంటి సురేందర్ రెడ్డి ,హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశం, ఉపాధ్యక్షులు ప్రశాంత్, క్యాషియర్ మహేష్, కమిటీ సభ్యులు ఐలయ్య, భూమయ్య,హనుమాన్ భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## కవిత యాక్షన్ మైమరిపిస్తోందా..? - ప్రజలు,బీసీలు మాత్రం ఆసక్తి చూపడం లేదు

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8: రాష్ట్రంలో ఎప్పుడైనా ఏదైనా అంశం చర్చకు వస్తే చాలు... అధికార పార్టీ దానిపై సానుకూలంగా స్పందించినట్లు ప్రకటించి, వెంటనే ఆపై యాక్షన్‌లోకి దిగుతోందనిపించేలా ప్రదర్శనలు ప్రారంభిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ విమర్శించారు. ప్రత్యేకించి కల్వకుంట్ల కవిత తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.అసెంబ్లీలో మహాత్మాగాంధీ విగ్రహం పెడతారన్న వార్తల నేపథ్యంలో దీక్షలు చేసి, చివరికి అది కవిత వల్లే సాధ్యమైందని ప్రచారం చేసుకున్నారు. అదే తరహాలో కేంద్రంలో మహిళా సాధికారత బిల్లుపై కేంద్రం సానుకూలంగా స్పందించగానే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్షలు నిర్వహించారు. అనంతరం ఆ బిల్లు వచ్చినదే తన ప్రయత్నాల ఫలితమని చెబుతున్నారని అజీమ్ ఎద్దేవా చేశారు.ఇలాంటి ప్రతి అంశం వెనుక పథకం ఉందని ఆరోపించారు .అంబేద్కర్ విగ్రహం అంశం అయినా సరే, బీసీ ఓటర్లకు పువ్వులు పెట్టేందుకు కార్యకర్తలను వినియోగిస్తూ, కవితను నమ్మాలని ఒత్తిడి తెస్తున్నారు. కానీ, ఇప్పుడు ప్రజలు అంత సులభంగా నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు జాగృతి సంస్థ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడ్డ బీసీ నేతలు కూడా ఇప్పుడు కవిత వెనక నిలబడేందుకు వెనుకంజ వేస్తున్నారని, ఒక్క ఇద్దరు మినహా ఎవరూ కనిపించకపోవడం గమనించదగ్గ విషయమన్నారు. ఇది కేవలం రాజకీయ నాటకమే అని ఆరోపించారు.

# గాలి దుమారం ఆగమాగం..

**- గాలికి లేచిపోయిన ఇంటి పైకప్పు..**
**- వడగళ్లకు రాలిన వడ్లు.. పరిశీలించిన ఏవో.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 8: గాలి దుమారం వడగళ్ల వాన రైతులను సాధారణ ప్రజలను ఆగమాగం చేసింది.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో సోమవారం రాత్రి పలు గ్రామాల్లో కురిసిన వడగళ్లతో వరి పంట దెబ్బతింది.చేతికి అందవచ్చిన వరి వెన్నుల వడ్లు రాలిపోయాయి. పలు గ్రామాల్లో చెట్లు,విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి.ఇంటి రేకులపైకప్పు అమాంతం లేచిపోయి వేరే ఇంటి ముందర పడిపోయింది.మండలంలోని రాజుల కొత్తపల్లిలో కురిసిన వడగళ్ళకు వరి చేనులోని వరి కంకులవడ్లు నేలమట్టమయ్యాయి. నరసింహుల గూడెం లో దోంపెల్లి సుగుణమ్మ వితంతు మహిళకు చెందిన ఇంటి రేకుల పైకప్పు గాలి దుమారానికి లేచి పోయి వేరే వారి ఇంటి ముందు పడిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.రేకుల పైకప్పుతో పాటు ఫ్యాన్లు సైతం కప్పుతోనే లేచిపోయాయి. సంబంధిత మహిళ హైదరాబాద్ లో కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకుతోంది.ఇంటి పైకప్పు లేచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతోంది.కాగా ఏవో యాస్మిన్ వివిధ గ్రామాలలో వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఏఈఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై అవగాహన..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 8:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని పాతతండాలో ఎంపీడీవో హరి ప్రసాద్,హౌసింగ్ ఏఈ లాల్ సాహెబ్ మంగళవారం లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను సందర్శించి లబ్ధిదారులకు,తాపీ మేస్త్రీలకు పలు సూచనలిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## “రియాన్”పుట్టినరోజు స్టూడెంట్స్ కు విందు..



(తెలంగాణ పత్రిక),ఇనుగుర్తి ఏప్రిల్ 8: స్థానిక ఐఓబి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె.రమేష్ కుమారుడు రియాన్ బర్తడే పురస్కరించుకొని మంగళవారం ఇనుగుర్తి ప్రైమరీ స్కూల్ బాల బాలికలకు మాంసాహార విందు ఇచ్చారు.ఈ సందర్భంగా బాల బాలికలు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చిరంజీవి రియాన్ కు పుట్టినరోజు శుభాభినందన, శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం వీరన్న,వెంకటేశ్వరాచారి,రేవతి,సారంగపాణి, వైదూర్యం,యాకన్న పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 8 / తెలంగాణ పత్రికశంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇంద్ర రెడ్డి కాలనీలో ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిటికెల సుగుణమ్మ, చిటికెల మహేష్ మరియు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వారి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్లు లబ్ధిదారులకు అందజేశారు.సంఘటన సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలకు ప్రత్యేకంగా నిధులు అందించడం జరుగుతుందని, ముఖ్యమంత్రి సహాయం వారిని మరింత ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా, శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ, మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఈ చర్యలు ఎంతో కీలకమని చెప్పారు.ఈ సందర్భంగా నర్సింహా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గదిలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా ఆదుకుంటున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికందరికీ సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నర్సింహా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి ఛైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు. వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున విజయవంతం చేయాలి అని అన్నారు.

# రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమం











**- పాల్గొన్న, బీజేపీ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఎం.ఈ రెడ్డి గార్డెన్స్ లో మాననీయ భారతరత్న "శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ శతజయంతి ఉత్సవాలు మరియు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, ఏవిఎన్ రెడ్డి, అంజి రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి,మనసురాబాద్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,తో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ మాననీయ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ గారు మన దేశానికి ఆదర్శంగా నిలిచారు,ఆయన రాజకీయం విలువలపై ఆధారపడినది, దేశం పట్ల ఉన్న ఆయన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో గణనీయమైన పురోగతి సాధించింది,ఇలాంటి మహనీయుల జయంతిని జరుపుకుంటున్నతరుణంలో,నూతన అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బాధ్యతలు స్వీకరిస్తున్నది ఒక శుభ సంకేతం, ఆయన నాయకత్వంలో రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలకు ఉత్తేజం కలుగుతుందని ఆశిస్తున్నాను.పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాను కష్టపడిన వారికి తగిన పదవులు వరిస్తున్నాయని అన్నారు, రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఎల్.బి నగర్ ,శేరిలింగంపల్లి నియోజవర్గాలలో విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు,సమస్య ఏదైనా కావచ్చు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై ఉండాలన్నారు,మీకు అండగా మేమున్నామని పోరాడి గెలుదామన్నారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు వసంత కుమార్ యాదవ్,మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్ ,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి,నరేందర్ రెడ్డి,మనుభూషణ్, సీనియర్ నాయకులు మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ మరియు శేరిలింగంపల్లి పరిధిలోని రాష్ట్ర నాయకులు,డివిజన్ నాయకులు,బీజేపీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# డబ్ల్యు జే ఐ ప్రతినిధులను సన్మానించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మేడిపల్లి శాఖ ప్రతినిధులను బిజెపి నాయకుడు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించారు. మంగళవారం సుదర్శన్ రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఉగాది పంచాంగాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కు శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్ రెడ్డి జర్నలిస్టుల కు తాను అండగా ఉంటానని, డబ్ల్యూ జే ఐ యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డబ్ల్యూ జే ఐ చేపట్టే కార్యక్రమాలపై అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్ ఏనుగు సుదర్శన్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకన్న సభ్యులు కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరం

**- భారత రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను కాపాడుకుందాం**
**- రామంతాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక ) రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకువరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కార్యక్రమ కో ఆర్డినేటర్ శోభారాణి ,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ ,రామంతాపూర్ ,చిల్కానగర్ ,ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ రామంతాపూర్ పూర్ చర్చి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అంగన్వాడీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గడ్డం రవి కుమార్ ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ పుష్ప 2 సినిమా అంతర్జాతీయంగా సక్సెస్ కావడం ఆనందంగా ఉందన్నారు.. మునుముందు ఇలాంటి సక్సెస్ లో ఎన్నో అందుకోవాలని కోరుకున్నారు. అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు సాయి, దేవేంద్ర చౌదరి, నవీన్, మనోహర్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు - జై భీం - జై సంవిధాన్ కార్యక్రమం ఘన విజయం





**- రాజ్యాంగం విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ వినూత్న కార్యక్రమం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపురం సాయి ప్రియ కాలనీలో తుంగతుర్తి రవి కార్యాలయంలో బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో "జై బాపు %-% జై భీం %-% జై సంవిధాన్"కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ,డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుని,భారత రాజ్యాంగ పరిరక్షణ పట్ల ప్రతి పౌరుడి యొక్క బాధ్యతను గుర్తుచేశారు. భారత దేశ నిర్మాణంలో వారి పాత్రను కొనియాడుతూ,సామాజిక న్యాయం, సమానత్వం,మానవహక్కులపై మాట్లాడారు.పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"భారత రాజ్యాంగం మన హక్కులను కాపాడే శక్తివంతమైన ఆయుధం అందరం దీన్ని గౌరవిస్తూ,ప్రజల్లో సామాజిక స్పృహ పెంచాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.ఈ కార్యక్రమం గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని, అంబేద్కర్ సామాజిక న్యాయ దృక్పథాన్ని రాజ్యాంగంలోని విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేషన్ 1 వ డివిజన్ ఇంచార్జి మజర్, 2వ డివిజన్ ఇంచార్జ్ (మహిళా అధ్యక్షురాలు)శ్రీలత భద్రు నాయక్,3వ డివిజన్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, 4వ డివిజన్ ఇంచార్జ్ యసారం నగేష్, 5వ డివిజన్ ఇంచార్జ్ ముదిగొండ రమేష్, 6వ డివిజన్ ఇంచార్జ్ వంగూరి పరమేష్, 7వ డివిజన్ ఇంచార్జి మోహన్, 9వ డివిజన్ ఇంచార్జ్ జంగా చారి, 10వ డివిజన్ ఇంచార్జ్ కవిడె కుమార్, 11 వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ రెడ్డి, 15 వ డివిజన్ ఏ బ్లాక్ ఇంచార్జ్ నాగరాజు,19వ డివిజన్ ఇంచార్జ్ సోమయ్య, 21 వ డివిజన్ ఇంచార్జ్ బండిరాళ్ల భాస్కర్, 23వ డివిజన్ ఇంచార్జ్ పవన్ గౌడ్ వెంకటేష్ గౌడ్, అంజమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో తనదైన ముద్ర వేసుకున్న మిత్రుడు పిట్టల నర్సింగ్ రావు, ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక ) ఈనాడు రిపోర్టర్ గా అనేక సంవత్సరాలు పనిచేసి తనదైన శైలిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టుగా దివంగత పిట్టల నర్సింగ్ రావు చిరస్థాయిగా నిలిచిపోతారు అని,అదే సమయంలో మిత్రుడిగా ఆయనతో గడిపిన గుర్తులను నెమరువేసుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి మంగళవారం అంకుషాపూర్ లో దివంగత ఈనాడు రిపోర్టర్ నర్సింగ్ రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం లాంటివి



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఏప్రిల్ 08,తెలంగాణ పత్రిక. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని లబ్ధిదారులకు 3,92,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరంల మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలలో ప్రజలు ఎంతో లబ్ది పొందుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సీనియర్ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్ ,శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి , బండి గోపాల్ యాదవ్ ,,ప్రవీణ్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, చందు ,జ్ఞానేశ్వర్ ,రాజేష్ గౌడ్,రాజు పాల్గొన్నారు.

# ఫార్మా సిటీ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి..

**-రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయాలి**
**-సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్**



యాచారం ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక):-ఫార్మా సిటీ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ఆన్లైన్ లో నమోదు చేయాలి అని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫార్మా సిటీ భూసేకరణ కార్యక్రమంలో భూ బాధిత రైతులకు బారి నష్టం వాటిల్లిందని భూములు ఇవ్వకుండానే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం,రైతులను భయబ్రాంతులకు గురిచేసే పోలీసుల పహారాలో కంచే ఏర్పాటు చేశారని మండిపడ్డారు.2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం నాలుగు వంతులు ఇవ్వాలని,భూములపై ఆధారపడిన వృత్తి కులాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.భూములు కోల్పోయిన వారికి 121గజాల ఇంటి స్థలం వేంటనే పంపిణీ చేయాలని,భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం,ఇవ్వాలని డిమాండ్ చేశారు.2200 ఏకరాల భూములలో ఏలాంటి పనులు చేయవద్దని హైకోర్టు ఆర్డర్ వున్న దానిని ధిక్కరించి ఆధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.పట్టా హక్కులు కలిగివున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించి,ఉపయోగపడే పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ భూములలో ఈ ప్రాంతంలో కాలుష్య కారక ఫార్మా కంపెనీలు స్థాపించడానికి కాకుండా నిరుద్యోగులకు యువతకు ఉపాధి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.రైతుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు

# ఉప్పల్ రామచంద్రస్వామి ఆలయంలో రెండవ రోజు హనుమంతు వాహనంపై దర్శనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక ) శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, ఉప్పల్ లో, శ్రీ సీతారామ కళ్యాణ రథోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు రామచంద్ర స్వామి వారు అత్యంత వైభవంగా హనుమత్ వాహనం పైఉప్పల్ పుర వీధుల్లో స్వామి వారు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగింది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి..






**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా, వాటిని సకాలంలో పూర్తి చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హులైన వారు ఎవరైనా తప్పిపోయే ఉంటే, అలాంటి వారిని గుర్తించి మంజూరీ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

# యువతి ఆత్మహత్య



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 08:- బోథ్,ఇచ్చోడమండల కేంద్రంలోని ముఖర బి గ్రామనికి చెందిన షేక్ రఫీక్ యొక్క కూతురు ఫిర్ దౌసి (16) సంవత్సరాలు తన తండ్రి గత కొంత కాలంగా మద్యానికి బానిసయి ఇంట్లో రోజు గొడవ పడుతున్నాడని మనస్తపనికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగ తన తల్లి జాబీనా బీ ఇచ్చిన ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తన్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు తెలిపారు. మరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న - ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-8 నిజామాబాద్ నగరంలోని సంజీవయ్య కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 37 డివిజన్ వివిధ కులాల పెద్దలందరు కలిసి గట్టుగా ఎటువంటి తార తమ్యం లేకుండా ఆధిపరాశక్తి శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం,పూజ, హెూమం, నైవేద్యం, అన్నదానం కార్యక్రమాలను భక్తులందరితో కలిసి ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు.శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో నిజామాబాద్ నగర ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముత్యాలు, కారిపేగుండజీ శ్రీనివాస్, మురళి, బొట్టు వెంకటేష్, బిజెపి మండల అధ్యక్షులు రాజు, సహదేవ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవాభావంతో మెలగాలి

**- ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక**



ఎల్లారెడ్డి, ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక):సమాజంలో ప్రతీ ఒక్కరు సేవ భావంతో మెలగాలని సదాశివనగర్ మండలం మర్కల్ సాంఘిక సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభరాణి అన్నారు.మండలంలోని మర్కల్ గ్రామంలో వారం రోజులుగా డిగ్రీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్యాంప్ నిర్వహించారు.మంగళవారం ముగింపు కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడారు.సేవ భావంతో మెలిగితే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారని అన్నారు.గ్రామాల ప్రజలకు క్యాంప్ ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు.పలు అంశాలను వివరించారు.అందరు సహకరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతుల ఖాతాలో నగదు జమ..

**- హర్షం వ్యక్తం చేసిన కోడిచర్ల రైతులు.**



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8. పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో మండల సమైక్య ఆధ్వర్యంలో గ్రామ సంఘం (ఐకేపీ) ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. గత నాలుగు రోజుల్లో ఐకెపి సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్మిన కోడిచర్ల రైతులకు 21 మంది ఖాతాలలో మొదటి విడతలో 24 లక్షల,10 వేల,944 రూపాయలు జమ కావడంతో కో డిచర్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాల్లో మొట్ట మొదటి పేమెంట్ మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్న దాన్యం కేంద్రాలకు నగదును జమ కావడంతో జిల్లా అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలో అభినందించడం జరిగిందని ఏపీఎం బసవంతరావు పాత్రికేయులతో తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించినచో ప్రభుత్వం తరఫున అందిస్తున్న బోనస్ రాదు అని దృశప్రచారాన్ని నమ్మవద్దని మహిళా సంఘాల ప్రతినిధులు రైతులకు కోరారు.

# రాజీవ్ యువ వికాసం పథకం వినియోగించుకోవలి

కామారెడ్డి, ఏప్రిల్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నిరుద్యోగి యువతి యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ది చేకూరుతుందని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన రాజీవ్ యువ వికాసం పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.6 వేల కోట్లు మంజూరు చేసిందన్నారు, ఈ ఏడాది రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు రాయితీ రుణాలు అందుతాయన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి నాయకత్వం లో నియోజకవర్గ యువత అభివృద్ధి చెందేందుకు విస్తృతంగా చర్యలు చేపడతామని అన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ నిరుద్యోగ యువతి యువకులు,సద్వినిగం చేసుకోవాలన్నారు ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉందని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు

# కుర్తి గ్రమం లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



తెలంగాణ పత్రిక జుక్కల్ : పిట్లం మండలం చిల్లర్గీ సొసైటీ పరిధిలోని కుర్తి గ్రమం లో యాసంగి వడ్ల కొనుగొలు కేంద్రాన్ని సొసైటీ నాయకులు, అధికారులు, కలిసి ప్రారంభించారు.అనంతరం అదికారులు మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి వడ్లు తడవకుండా చూసుకోవాలి. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన తేమశాంతం ప్రకారం వడ్లను ఎండబెట్టాలని అన్నారు. ఇ కార్యక్రమం లో సొసైటీ వైస్ చేర్మెన్ దకూరి వెంకటరెడ్డి, డైరెక్టర్ గంగారం, అధికారులు మురళీధర్ గౌడ్, సంతోష్ రెడ్డి,వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి, గ్రమ పెద్దలు,రైతులు సురేష్ రెడ్డి, సంతోష్, మహేందర్ రెడ్డి, పెద్ద సాయిలు, చిన్న సాయిలు, హన్మాండ్లు, లస్మయ్య, సుభాష్, మహేందర్, రాజయ్య,అంజయ్య మరియు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ సాధ్యం

రెబ్బెన తెలంగాణ పత్రిక మార్చి8 : రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. మంగళవారం రోజున రెబ్బెన మండలం,గంగాపూర్, తుంగెడ, పాస్ పల్లి గ్రామాల్లో మంగళవారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణక్క మాట్లాడుతూ.. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని చెప్పారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తుందని,రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.

# ఇచ్చోడ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం

### - ఇచ్చోడ మండలం లోని పట్వారిగూడ,మాదాపూర్, తలమద్రి వరకు పాదయాత్ర నిర్వహించారు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 08 :-కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ వర్యులు మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు నా ఇచ్చోడ మండలలోని తలమద్రి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ హింస సిద్ధాంతాలతో దేశాన్ని అధోగతి వైపు మళ్లిస్తూ రాజ్యాంగాన్ని అహింస వాదాన్ని అంబేద్కర్ ఇజన్ని పక్కన పెట్టి మతం కులం పేరుతో విభజించు పాలించు అన్న సిద్ధాంతంతో దేశాన్ని రావణ కాష్టన్గా మారుస్తూ భారతదేశాన్ని హింసవాదంగా మారుస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని దేశం అభివృద్ధి చెందాలంటే అహింస వాదంతో రాజ్యాంగన్ని అనుసరించి ముందుకు వెళ్లాలని సూచించారు.అందులో భాగంగానే ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రతి ఊరు ప్రతి వాడ బాపు అంబేద్కర్ రాజ్యాంగం ఫోటోలతో ముందుకు వెళ్లి దేశం సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళు న్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు గోపుల శివకుమార్, ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కోటేష్,బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్,




మార్కెట్ వైస్ చైర్మన్ చవాన్ శేషారావు,మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్, మార్కెట్ డైరెక్టర్ రాథోడ్ దుదిరాం, సీనియర్ కాంగ్రెస్ లీడర్ షేక్ షాదుల్లా, డాక్టర్ సంతోష్,షేక్ ఇమ్రాన్, మధుకర్, ప్రవీణ్, ఫారుక్, షఫీ అహ్మద్, రమేష్, మేస్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ-డీసీసీ

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశ మనుగడ సాధ్యమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. దిలావర్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షించుకుందామని రాజ్యాంగ పీఠిక ఫొటోలతో గ్రామంలో ప్రదర్శన చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వల్ల ప్రమాదంలో పడ్డ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన, రాజ్యాంగాన్ని రచించిన మహాత్ములపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పేద వర్గాల అభ్యున్నతికి చాలా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తక్కవ విద్యాసాగర్ రెడ్డి ,ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్ముల దేవేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ పాల్దె అనిల్ ,పాల్దే శ్రీనివాస్ ,కట్కం రాజారెడ్డి ,అరుగుల రమణ



,మనోహర్ రావు ,ఇప్ప నర్సారెడ్డి ,కోడె రాజేశ్వర్ ,నంద ముత్యం ,వసీం,యూసుఫ్,అంగూర్ మహేందర్ ,వాస్ నిమ్మ సాయన్న ,దాసరి శ్రీహరి ,బొల్లా దయాకర్ ,సప్పల రవి ,బరాజు ,సలీం ,తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం జాడ లేదు...

### - ఎమ్మెల్యే అనిల్ యాదవ్

బోథ్, ఏప్రిల్8,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనాల, బోథ్ మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రారంభించిన లక్ష రూపాయలే ఇస్తున్నారని,కాంగ్రెస్ ఇచ్చిన హామీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం విషయం మరిచారని అన్నారు. పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి హామీ ఇచ్చిన తులం బంగారం త్వరగా అందజేయాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ప్రారంభించిన సోనాల మండల కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 08 :-తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ వర్యులు మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు సోమవారం రోజు నా సోనాల మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అదేవిధంగా బహుజన్ సామ్రాట్ శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ హింస సిద్ధాంతాలతో దేశాన్ని అధోగతి వైపు మళ్లిస్తూ రాజ్యాంగాన్ని అహింస వాదాన్ని అంబేద్కర్ ఇజన్ని పక్కన పెట్టి మతం కులం పేరుతో విభజించు పాలించు అన్న సిద్ధాంతంతో దేశాన్ని రావణ కాష్టన్గా మారుస్తూ భారతదేశాన్ని హింసవాదంగా మారుస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని దేశం అభివృద్ధి చెందాలంటే అహింస వాదంతో రాజ్యాంగన్ని అనుసరించి ముందుకు వెళ్లాలని సూచించారు అందులో భాగంగానే సోనాల మండల కేంద్రంలో ప్రతి ఊరు ప్రతి వాడ బాపు అంబేద్కర్ రాజ్యాంగం ఫోటోలతో ముందుకు వెళ్లి దేశం సస్యశ్యామలంగా ఉ ండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, సోషల్




మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు, గాజుల పోతన్న,రామయ్ రాము, పోశెట్టి, అమృత్ రావ్, ఇశ్రు పటేల్, జాకెష్, నరేందర్, బలిరామ్, అంకుష్, సత్యనారాయణ, శ్రీనివాస్, బాలాజీ, బందు, సాగర్, మాధవ్ రావ్ పటేల్, అంకుస్, లక్ష్మణ్ , శ్రీధర్ ముండే, తులసిరం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు లబ్ధిదారుల ఇంట్లో సన్న బియ్యం రుచి చూశారు

మందమర్రి టౌన్ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ చేయగా అధికారులు లబ్ధిదారుల ఇంట్లో సన్న బియ్యం రుచి చూశారు. మంగళవారం మందమరి పట్టణంలోని ఫస్ట్ జూన్ లోని పొన్నగంటి సుగుణ లింగయ్య దంపతుల ఇంట్లోకి వెళ్లి రెవెన్యూ అధికారులు మధ్యాహ్నం సన్న బియ్యం తో వండిన భోజనం చేశారు ఇందులో మందమరి తహసిల్దార్ పి.సతీష్ కుమార్, డి.టి రవీందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్ గార్లు పాల్గొన్నారు. ఇందు విషయంపై మండల పోదామా తహసిల్దార మాట్లాడుతూ ప్రభుత్వం ధనికులు తినే సన్నబియ్యం పేద ప్రజలకు అందించాలని లక్ష్యం తో సరఫరా చేయుచున్నందున కార్డుదారులు సకలంలో చౌక ధరల దుకాణం వెళ్లి బియ్యం తీసుకొని మరియు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నచో



అధికారుల దృష్టికి తీసుకు రాగలరని లబ్ధిదారులకు తెలియజేయునది.

# గామ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### -బిజెపి నాయకులు దేవరనేని సంజీవరావు,గిర్నేటిజనార్ధన్

చెన్నూర్/ ఏప్రిల్ 8(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో మండలం క్రియాశీల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గిర్నాటి జనా ర్ధన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య,అక్కలరమేష్.డి.వి. దీక్షితులు దేవరనేని సంజీవరావు పాల్గొన్నారు.ఏప్రిల్ 10,11,12 తేదీలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గామ్ చలో కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో పర్యటించి సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో పది మందితో కమిటీ వేశారు ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పర్యటించి స్వచ్ఛత కార్యక్రమాలు చేసి రచ్చబండ కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి బీజేవైఎం మండల అధ్యక్షులు పెంచల రంజిత్, వంజరి వెంకటేష్, ధారవేణి రవికుమార్, కర్రె



రాజయ్య, దుర్గం మల్లేష్, రాజేష్ నాయక్, ఎనగందుల చిరంజీవి, మారిశెట్టి సదానందం, ఓడ్నాల రమేష్, రాచర్ల మహేందర్, దశరథం గౌడ్, బానోత్ శీను, మంద శ్రీనివాస్, సిద్ధం శ్రీనివాస్, దుర్గం శ్యామ్, మారుతి, దుర్గం రాజయ్య రామటంకి అశోక్, నీలం రాజ్ కుమార్, కందూరి రాజయ్య, కడియాల అశోక్ చిందంకుమార్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకంతో పేదలకు చేయూత

### - సన్న బియ్యం లబ్ధిదారులతో మధ్యాహ్న భోజనం చేసిన డీసీసీ

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామంలో సన్న బియ్యం గిరిజన (నాయక్ పోడ్) లబ్ధిదారులు రాజుల లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ లు సాద సుదర్శన్ ,కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,గాండ్ల విలాస్ ,కుంట పద్మాకర్, తదితరులు ఉన్నారు.

# వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నూర్/ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా వారి కుటుంబాలకు అండగా నిలబడాలనే వృత్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ తెలిపారు.గ్రామంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ వృత్తి శిక్షణ తరగతులు ఈనెల ముగిస్తుండటంతో శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు, యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషన్, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించుకున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని సింగరేణి సేవా



సమితిచే ఎన్నో కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన వాటిని విక్రయించడానికి హైదరాబాద్ శిల్పారామంలో, ప్రతి సంవత్సరం జరుగు నాంపల్లి ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లో స్టాల్స్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, మనీ, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ నెల్సన్, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ నరేష్, శిక్షకురాలు రజిత, అభ్యర్థులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న మహిళా పోలీసుల "నారి శక్తి" ప్రోగ్రాం

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- మహిళా దినోత్సవం సందర్భంగా 7 వ తారీకు రోజున జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ విన్నూత్న ఆలోచనలతో మొదలు పెట్టిన నారి శక్తి దిగ్విజయంగా కొనసాగుతోంది. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో గల మహిళా పోలీస్ అధికారుల చేత 100 డయల్ అటెండ్ చేయించడం, బ్లూ కోర్ట్ మరియు పెట్రో కార్ లను నిర్వహించడం జరుగుతుంది. ఈ నారి శక్తి ప్రోగ్రాం లో బాగంగా, మంగళవారం పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహించిన నిర్మల్ మహిళా పోలీసులు. మంగళవారం నిర్మల్ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన వారి వాహనాలను మహిళా సిబ్బంది తనిఖీ చేశారు. 100 డైల్ కాల్ వచ్చినప్పుడు బాధితులతో ఎలా ప్రవర్తించాలి, అవేర్నెస్ ప్రోగ్రాం లో ప్రజలకు



ఆన్లైన్ మోసాల గురించి వివరించడం, ఆఫెండర్ ల తనిఖీలు వంటివి చేయటం జరిగింది. ముఖ్యంగా చైన్ స్నాచింగ్ బారిన పడకుండా మహిళలకు వివరించటం జరిగిందని తెలిపారు.

# సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాలిసెట్ ఉచిత శిక్షణ

చెన్నూర్ /08 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక): మందమర్రి ఏరియా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో టీఎస్ పాలిసెట్ 2025 పరీక్షకు ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తు న్నామని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పురుషోత్తం తెలిపారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉచిత శిక్షణ తరగతులు ఏప్రిల్ 10 నుండి మే 10 వరకు సింగరేణి పాఠశాలల్లో నిర్వహించడంజరుగుతుందన్నారు.2025 లో పదవ తరగతి పూర్తి చేసిన సింగరేణి పాఠశాలతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువు కున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు అర్హులని ఆయన స్పష్టంచేశారు. పాలిసెట్ అర్హత పరీక్ష ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని ఆయన సూచించారు.పూర్తి వివరాలకు సమీపంలోని సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులను లు సంప్రదించమన్నారు

# సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాలిసెట్ ఉచిత శిక్షణ



చెన్నూర్ /08 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక): మందమర్రి ఏరియా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో టీఎస్ పాలిసెట్ 2025 పరీక్షకు ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తున్నామని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పురుషోత్తం తెలిపారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత శిక్షణ తరగతులు ఏప్రిల్ 10 నుండి మే 10 వరకు సింగరేణి పాఠశాలల్లో నర్వహించడంజరుగుతుందన్నారు. 2025 లో పదవ తరగతి పూర్తి చేసిన సింగరేణి పాఠశాలతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువు కున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు అర్హులని ఆయన స్పష్టంచేశారు. పాలిసెట్ అర్హత పరీక్ష ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు సమీపంలోని సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులను లు సంప్రదించమన్నారు లేదా ఈ ఫోన్ నెంబర్ 9849215692 కి కాల్ చేసి వివరాలు తెలుసుకోవాల్సిందిగా కోరారు.

# దేగాం గ్రామంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..

## - ప్రతీ పౌరుడుబిప్రతీ ఒక్కరూ బీజేపీ అవలంభిస్తున్న ధోరణిని అడ్డుకోవాలి

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- ఏఐసీసీ ఆదేశాల మేరకు మరియు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, మరియు నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ముధోల్ నియోజకవర్గం భైంసా మండలంలోని దేగాం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సాంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. 1947 స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం వ్రాయటానికి గౌరవ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని రాజ్యాంగ నిర్మాణం అధ్యక్షులుగా వారిని ఎన్నుకున్నారు. వారు ఎంతో కష్టపడి భారత రాజ్యాంగం వ్రాయడం జరిగింది. ఆ రాజ్యాంగం ప్రకారమే భారతదేశంలోని ప్రాపతి పౌరుడు ఈరోజు ఎంతో నిరాడంబరంగా జీవిస్తున్నారు. హక్కుల కోసం పోరాడుతున్నారు. మనకు ప్రత్యేక తెలంగాణ రావడానికి కారణం కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో రాసిన ఆర్టికల్ ప్రకారమే రిజర్వేషన్లు కల్పియాలని ప్రతి బీద బడుగు అవకాశం కల్పించాలని రిజర్వేషన్ విధానాన్ని రాజ్యాంగంలో రాయడం వల్ల ఈ రోజుల్లో కులమత బేధం లేకుండా ఎన్నిక అవుతున్నారు. మహిళలకు పురుషులకు అందరికీ ఓటు హక్కు కనిపించారు. ఇటువంటి రాజ్యాంగం రాసిన ఆ మహానుభావునికి అవమానపరిచేలా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్పు చేయటానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. దీనిని ప్రతిఘటించడం ప్రతి పౌరుని బాధ్యత అని గుర్తు చేసారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ చూపించిన బాటలోనే ఇప్పటి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోందిన్నారు. గత 16 నెలలలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టింది. ఇంకా రాబోయే రోజుల్లో మన మనసులో ఏదైతే కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పక అమలు జరుగుతవి. ప్రతిపక్ష పార్టీల వారి మాటలు నమ్మకండి అంబేద్కర్ గారు చూపించిన బాటలో నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భైంసా మండల జడ్పీటిసి సూర్యరెడ్డి, మాజీ భైంసా మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి గారు, సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, దేగాం గ్రామ మాజీ సర్పంచ్ మరియు



దేగాం గ్రామస్తులు, గ్రామ యువకులు, అన్ని కులాల ప్రజలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహిళా జర్నలిస్టులు హెల్త్ క్యాంపులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 8:ఈ రోజు నిజామాబాద్ జిల్లాలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం లో నిజామాబాదు జిల్లా మహిళా జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల ,కేశ వేణు నుడా చైర్మన్, నీతూకిరణ్ మాజీ మేయర్ హాజరైనారు. జిల్లా జడ్జి మేడం చెకప్ తో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాజడ్జి మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలోకి మహిళలు రావడం మగవారికి ధీటుగా మహిళా జర్నలిస్ట్ లు పనిచేయడం తో పాటు ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ నుండి ఇక మునుముందు కూడాఎన్నో కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అన్నారు.

నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడుతూ ....మహిళా జర్నలిస్టుగా ఉన్న బైస సంగీత అందరికి సుపరిచితురాలు ఆమె సీనియర్ కూడా వారి ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా ఉమెన్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ స్థాపించడం నిర్విఘ్నంగా మొదటి సంవత్సరం పూర్తిచేయడం ఎంతో ఆన%శీ%దదాయకం అందరు జర్నలిస్ట్ ల గురించి ఇటువంటి సామజిక దృక్పధంతో ఆలోచించి జర్నలిస్ట్ ల హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం సామాన్య విషయం కాదు అన్నారు. మాజీమేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ... ఈ రోజుల్లో వాళ్ళ గురించి వల్లే ఆలోచించడం తప్ప ఇతరుల గురించి ఆలోచించరు అలాంటిది తన తోటి జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా మెచ్చుకోదగిన విషయం అన్నారు. మంచి కార్యక్రమం అన్నారు. హెల్త్ చెకప్ చేయించుకున్నారు.

కట్ట నర్సింహా,న్యూరో సర్జన్,హరి కృష్ణ రెడ్డి కిడ్నీ స్పెషలిస్ట్,శ్రీకాంత్ కార్డియాలజిస్ట్,శ్రీనివాస్ యూరాలజీ,ఆదిత్య ఆర్థో సర్జిం,హితేష్ కుమార్ డయాబెటిస్,విశ్వనాథ్ జనరల్ , కృష్ణమూర్తి కంటి నిపుణుల స్పెషలిస్ట్ అధునాతన పరికరాలతో డాక్టర్స్ ఈ హెల్త్ క్యాంపు నిర్వహించారు.లో సేవలందించారు ఇందుకు అసోసియేషన్ సభ్యులు గౌరవ ముఖ్య




అతిధులను,డాక్టర్లను,సీనియర్ జర్నలిస్టులను శాలువాతో సత్కరించి మెమోంటోతో సన్మానించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉమెన్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బైస సంగీత ,కార్యదర్శులు అనిత,అశ్ర ,సభ్యులు ,రిటైర్డ్ ఎంప్లాయిస్, మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



## - 10 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణపనులు పరిశీలించిన ఎమ్మెల్యే
## - నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 08:- మామడ మండలం పరిమండల్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి స్ఫూర్తిని, ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు రంజిత్, నాయకులు బాపు రెడ్డి, మల్లేష్,గోవర్ధన్ రెడ్డి, రిత్విక్ తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు అనంతరం నిర్మల్-భైంసా రహదారి ఎన్. హెచ్ 61 రోడ్డు నుండి 10 కోట్లతో గుండంపల్లి వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.

# యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?...

రష్యాపై యూరప్ దేశాలు యుద్ధానికి తలపడే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రస్తుతం ఒక చిక్కు సమస్యగా కనిపిస్తోంది. రష్యా యూరప్‌ను ఆక్రమించుకునే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తోందంటూ యూరప్ దేశాలు పదే పదే చేస్తున్న ప్రచారం బొత్తిగా అర్థం లేనిది. గతంలో అమెరికా గోర్బచేవ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం నాటో తూర్పు దిశగా (రష్యా వైపుగా) విస్తరించేందుకు పూనుకోకూడదు. కాని, ఆ హామీని ఉల్లంఘించి రష్యాను రెచ్చగొట్టింది నాటో సభ్య దేశాలే. ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పూనుకుని రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మిన్స్క్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని భగం చేశాయి. ఆ ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే అసలు యుద్ధమే జరిగేది కాదు. రష్యాను ఎలాగైనా లొంగదీసుకుని అక్కడ ఉన్న సహజ వనరుల మీద తన పెత్తనాన్ని చెలాయించాలన్నదే నాటో దేశాల లక్ష్యం. బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న స్వల్ప కాలంలో పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు రష్యాను తమ పెత్తనం కిందకు తెచ్చుకోవచ్చునన్న కలలు కన్నారు. కాని ఆ కల ఎక్కువ కాలం నిలవలేదు. కాని వాళ్ళ ఆశలు మాత్రం అలానే ఉన్నాయి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సోవియట్ యూనియన్ యూరప్‌ను ఆక్రమించు కుంటుందంటూ సాగించిన తప్పుడు ప్రచారాన్నే మళ్ళీ ఇప్పుడు తలకెత్తుకున్నారు. అర్థం పర్థం లేని ఈ ఎత్తుగడ పైకి చూస్తే చిన్నపిల్లలాటలా కూడా అనిపిస్తోంది. అయితే ఇక్కడో ప్రశ్న తలెత్తుతుంది. ఒకపక్క అమెరికా ఎలాగైనా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న పట్టుదలతో ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంలోనే అంతర్లీనంగా రష్యా ఎటువంటి దురాక్రమణకూ పాల్పడలేదని అంగీకరించినట్టైంది. అయినప్పటికీ, యూరప్ ఇంకా 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ఎందుకు కొనసాగిస్తోంది? ఈ ప్రశ్న ముఖ్యంగా జర్మనీ విషయంలో బాగా వర్తిస్తుంది. రష్యాపై ఆంక్షలు విధించిన కారణంగా గణనీయంగా నష్టపోయిన దేశం జర్మనీయే. అంతవరకూ చౌకగా లభిస్తున్న రష్యన్ ముడిచమురు బదులు ఖరీదైన అమెరికన్ ముడిచమురును కొనవలసి వచ్చింది. దాని ఫలితంగా జర్మనీలో ఉత్పత్తి ఖర్చు బాగా పెరిగిపోయింది. దాంతో పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాలను వేరే దేశాలకు తరలించడం ప్రారంభించారు. ఆ విధంగా జర్మనీలో పరిశ్రమలు మూతబడడంతో బాటు, అక్కడి ప్రజల జీవన వ్యయం కూడా బాగా పెరిగిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం గనుక ముగిసిపోతే దాని వలన జర్మనీకి తక్కిన దేశాల కన్నా ఎక్కువగా ఊరట లభిస్తుంది. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. అయినప్పటికీ జర్మనీ ఇంకా రష్యా మీద యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?ఈ పరిణామాలను బట్టి సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం, పోటీ మళ్ళీ తీవ్రం అవుతున్నట్టు నిర్ధారణకు రాకూడదు. ఆ యా బడా పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాల మధ్య శత్రుత్వం నెలకొని వుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం పెరగడానికి దారి తీస్తుంది. కాని ఇక్కడ అటువంటి శత్రుత్వం లేదు. రష్యా ఎడల అనుసరించవలసిన వైఖరి విషయంలో వేరు వేరు దృక్పథాలు ఉన్నాయి. అంతే. లెనిన్ వివరించినట్టు, బడా పెట్టుబడిదారీ కూటములు వివిధ భౌగోళిక ప్రాంతాలపై ఆధిపత్యం కలిగివుండిన కాలంలో వాటి మధ్య శత్రుత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. కాని ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతోంది. అందుచేత సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం చడీ చప్పుడూ లేకుండా ఉంటుంది. పైగా ఇప్పుడు జర్మనీ గాని, తక్కిన యూరోపియన్ దేశాలు గాని రష్యాతో శాంతి సంధి కుదుర్చుకోవడం తప్ప ఘర్షణను కొనసాగించడం వలన ఎటువంటి ప్రయోజనాలూ పొందలేవు. పైగా, ఎంతకాలంపాటు ప్రస్తుత యుద్ధం కొనసాగినా, దాని ద్వారా రష్యాను ఓడించడం ఏ విధంగానూ సాధ్యం కాదు. అయితే ఇక్కడ ఒక వాదనను చేయవచ్చు. అమెరికా రక్షణ ఛత్రం నీడలో ఇంతవరకూ ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింది. ఇప్పుడు అమెరికా పక్కకు తప్పుకుంటానని అంటోంది. అట్టి పరిస్థితిలో ఆ యుద్ధాన్ని కొనసాగించడానికి యూరప్ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచడం అవసరమే కదా. అలా చేయకపోతే, రేపొద్దున ఎటువంటి సంధి కుదిరినా, అందులో యూరప్ దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం సాధ్యం కాదు. అలా రక్షణ వ్యయం పెంచాలంటే సంక్షేమ చర్యల మీద చేసే ఖర్చు తగ్గించి ఆ మేరకు రక్షణ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఆ ప్రజలకు సర్దిచెప్పి తమ చర్యను సమర్థించుకోడానికి 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారీ ద్రవ్య లోటును ఆమోదించదు. అటువంటి లోటు వలన ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయని, పెట్టుబడిదారీ స్వేచ్ఛకు భారీ ద్రవ్య లోటు ఆటంకం అని అది భావిస్తుంది. అయితే ఒక పొరుగు దేశం నుండి ప్రమాదం ముంచుకొస్తోందన్నప్పుడు ఇటువంటి అభ్యంతరానికి అంతగా బలం ఉండదు. పైగా యుద్ధ ప్రయత్నాలు కూడా ఆర్థిక కార్యకలాపాలను, ఉపాధిని పెంచుతాయి. అందుచేత ద్రవ్యలోటు పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి గల అభ్యంతరాన్ని పక్కకు పెట్టవచ్చు. తాజాగా జర్మనీ తన రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వ రుణ పరిమితిని పెంచుకోడానికి చట్టం చేసింది. యుద్ధ ప్రమాదం రష్యా నుండి పొంచి వుందని ప్రచారం చేయడం ద్వారా సంక్షేమ చర్యలకు కోతలు పడినందువలన ప్రజల్లో తలెత్తే వ్యతిరేకతను కూడా చల్లార్చవచ్చు. అయితే ఈ వాదన కొంతవరకూ సమంజసంగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా వివరించడానికి ఇది సరిపోదు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్వే ధోరణి యూరోపియన్ దేశాలలో ట్రంప్ అధికారంలోకి రావడానికి మునుపే తలెత్తింది. పచ్చి మితవాద, నయా ఫాసిస్టు రాజకీయ కూటములలో కన్నా, మధ్యేవాద ఉదార బూర్జువా కూటములే ఎక్కువగా ఈ రష్యన్ ప్రమాదం గురించి చాలా బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఉదాహరణకు జర్మనీ లోని పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డి జర్మనీని మరింత సైనికీకరణ చేయడానికి గాని, అణ్వాయుధాలను సమకూర్చుకోడానికి కాని వ్యతిరేకించదు. బలంగానే సమర్థిస్తుంది, కాని ఆ పార్టీ కన్నా ఎక్కువగా ఇప్పుడు అక్కడ అధికారంలో ఉన్న సోషల్ డెమొక్రాట్లు, ఫ్రీ డెమొక్రాట్లు, గ్రీన్స్ లేదా ఇటీవల విజయాలు సాధించిన క్రిస్టియన్ డెమొక్రాట్-క్రిస్టియన్ సోషల్ యూనియన్ కూటమి ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎక్కువగా రెచ్చిపోతున్నాయి. ఇటలీ లోని నయా ఫాసిస్టు మెలనీ కాని, హంగరీ లోని నయా ఫాసిస్టు ఓర్బన్ కాని ఈ విషయంలో అంతగా రెచ్చిపోవడం లేదు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి ,ఏప్రిల్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను వెలికి తీసిన చైతన్య యాత్ర

విశాలమైన సముద్రతీర ప్రాంతం, అపారమైన ప్రకృతి వనరులు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అన్నింటా అనువుగా ఉండే ప్రాంతం కాకినాడ జిల్లా. కాని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాల పాలన సాగుతోంది. మార్చి 7 నుంచి రెండు రోజుల పాటు సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో మొట్టమొదటిగా సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కాకినాడ జిల్లా నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటుగా రాష్ట్ర కేంద్రం నుంచి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ సహా 20 మంది, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు సైకిల్ యాత్రలో భాగంగా ఊరూరా తిరిగి సమస్యలను పరిశీలించారు. సుందరయ్య భవన్ నుంచి మొదలైన యాత్ర జగన్నాథపురం వంతెన మీదుగా తూరంగి డ్రైవర్స్ కాలనీకి చేరుకుంది. కాలనీవాసులు మంచినీటి సమస్యపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తమకు సరఫరా అయ్యే మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, నీటి సరఫరా అధ్వాన్నంగా ఉందని తెలిపారు. నెలకు రూ.1000 నుంచి రూ.1,200 మంచి నీటికే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. పగడాల పేట వద్ద మత్స్యకారులు యాత్ర బృందానికి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సముద్రంలో చమురు కార్యకలాపాల నేపథ్యంలో వేట తగ్గిపోయిందని, కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం రావట్లేదన్నారు. ఇతర మండలాల్లో మత్స్యకార కుటుంబాలకు ఇస్తున్న రీతిలో ఏడాదికి రూ.70 వేల నష్టపరిహారం ఇవ్వాలని, సర్వే చేసి మత్స్యకార కుటుంబాలను గుర్తించాలని కోరారు. కరప మండలం పగడాల పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామ పెద్దలు, సొసైటీ నాయకులు యాత్ర బృందానికి వినతిపత్రం అందించారు. మార్కెట్లో వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సుల కొనుగోలుకు రుణాలు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం యాత్ర గురజనాపల్లి సెంటర్ మీదుగా తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామానికి చేరుకుంది. ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం అందించారు. తమకు ఉపాధి దొరకడం లేదని ఉపాధి పనులు పెంచాలని మహిళా కూలీలు